ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
2-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 91, పేజీలు : 12 వెల : 6.50

కర్ణాటక ఓటర్లకు బిజెపి హామీల కుమ్మరింత
ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్‌ను హతమార్చాం: ఎర్డోగన్
5లో

# పూర్తి అదుపులో కోవిడ్

## • 'ఫ్యామిలీ డాక్టర్' పకడ్బందీగా అమలు • విద్యార్థులకు అదనంగా 2,100 ఎంబిబిఎస్ సీట్లు • ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత రానివ్వం • వైద్య ఆరోగ్య రంగంపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,మే1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కోవిడ్ పూర్తిస్థాయిలో అదుపులో ఉందని, వ్యాధి ప్రబల కుండా పకడ్దందిగా నియంత్రణ చర్యలను ఒక కార్యచరణతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచే 2100 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా విద్యార్ధులకు అందు బాటులోకి రానున్నాయని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖపై తన మజిలీ కార్యాలయంలో సోమవారం సిఎం జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కోవిడ్ వ్యాధిగ్రస్తులను రాష్ట్రంలో లేకుండా చేయాలనే నిర్ణయంతో పనిచేస్తుందన్నారు. ఎప్పటి కప్పుడు కోవిడ్ ప్రభావిత పరిస్థితులపై సమీక్షను నిర్వహిస్తూ పరిస్థితిని అదుపు చేస్తున్నామన్నారు. గత వారంరోజుల గణింకాలను పరిశీలిస్తే దేశ వ్యాప్తంగా నమోదైనకేసుల్లో రాష్ట్రం23వ స్థానంలో ఉందన్నారు. క్షేత్రస్థాయి నుంచి బోధానప్పత్రుల వరకు అన్ని ఆస్పత్రుల్లో కోవిడ్ పరీక్షలు, నియం త్రణ మందులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని విభాగాల్లో తగినంత సిబ్బంది ఉండాలన్నారు. సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేరనే మాట రాకూడదన్నారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిట్ చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు, మందులు కుడా సరిపడా ఉండాలన్నారు. వీటిపై ఆస్పత్రి యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు.

ప్రతి సమీక్షా సమావేశంలో సిబ్బంది ఎంత మంది ఉన్నారు, ఎన్ని ఖాళీలు ఉన్నాయన్న అంశంపై అధికారులు తనకు వివరాలు సమర్పించాలంటూ ఆదేశించారు. ఫ్యామిలి డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. గ్రామాల సందర్శనలో వైద్యులు ఎస్ఓపి కచ్చితంగా అమలు కావాలని సిఎం జగన్ ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్ర మంలో భాగంగా ఏప్రిల్ 6వ తేది నుంచి 28వ తేదివరకు 20,25,903 మందికి సేవలు వైద్యులు అందించారన్నారు. 10,032 గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు అందించారని తెలిపారు. దేశంలోనే వైద్యరంగంలో అత్యంత సంచలనాత్మ కంగా కుటుంబ వైద్యవ్యవస్థ (ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్)ను అమలులోకి తీసుకుని వచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతుందని సిఎం వైఎస్ జగన్ అన్నారు. వెల్లడించారు. నిర్దేశిత గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి 4గంటల వరకు ఫ్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటారన్నారు.

ఆయా కుటుంబాలకు సంబంధించిన ఆరోగ్య సమా చారం ఫ్యామిలీ డాక్టర్‌దగ్గర ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం కచ్చిమైన ప్రణాళికతో అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారన్నారు. క్రమం తప్ప కుండా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించా లన్నారు. కంటి వెలుగు ద్వారా పేజ్-1లో 60, 393 పాఠశాలల్లో 66,17,613 మంది విద్యార్ధులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం

≫2



# ఇద్దరూ కోరుకుంటే వెంటనే విడాకులు

## 6 నెలలు వేచి చూడాల్సిన అవసరం లేదన్న రాజ్యాంగ ధర్మాసనం

**న్యూఢిల్లీ, మే 1:** విడాకుల అంశంపై సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం సంచలన తీర్పు వెల్లడించింది. భార్యాభర్తలు కలిసి జీవించలేని పరిస్థితిలో వారికి వెంటనే విడాకులు ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. పరస్పర అంగీకారంతో దంపతులు విడిపోవాలనుకుంటే అందుకు 6 నెలలు ఆగా ల్సిన అవసరం లేదని పేర్కొంది. కొన్ని షరతు లతో ఈ ఆరు నెలల నిబంధనను సుప్రీంకోర్టు సడలించింది.

దంపతుల మధ్య వివాహబంధం కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమైతే..ఆ కారణం కింద వారికి విడాకులు మంజూరు చేయడం ఈ కోర్టుకు సాధ్యమే. అధికరణం 142 కింద విస్తృత అధికా రాలను ఉపయోగించుకొని సుప్రీంకోర్టు వారికి విడాకులు మంజూరు చేయొచ్చు. భార్యాభర్తలు పరస్పరం విడిపోవాలనుకుంటే.. అందుకోసం ఆరు నెలలు ఆగాల్సిన అవసరంలేదు. కొన్ని షరతులతో తప్పనిసరి నిరీక్షణ గడువును ఎత్తే యొచ్చు అని రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

కుటుంబ న్యాయస్థానాలకు రిఫర్ చేయకుండానే సుప్రీంకోర్టు నేరుగా విడాకులు మంజూరు చేసే అంశంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. 2016 జూన్ 29న ఈ పిటిషన్లను ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ

≫2

# మొదటి తారీఖునే వైయస్సార్ పెన్షన్

## డిప్యూటీ సిఎం ముత్యాల నాయుడు



**విజయవాడ, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో వైఎస్సాఆర్ పెన్షన్ కానుకలను ఎట్టి పరిస్థితుల్లో నెల మొదటి రోజున అందజేస్తామని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధిశాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలి పారు. పెన్షన్ కానుకల పంపిణీకి సెలవుదినాలతో పనిలేదన్నారు. మేడే బ్యాంకు సెలవు అయినప్పటికి నెల మొదటి రోజు నాటికి 90శాతం మందికి పెన్షనులు అందించామన్నారు. 63.33లక్షల మంది పెన్షనర్లుకు 1747.48 కోట్లు విడుదల చేసా మన్నారు. పంపిణీ కార్యక్రమం తెల్లవారు జామున ఆరంభమైందన్నారు. ఏపి వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో భాగంగా మధ్యాహ్నం 1.30 గంటలవరకు 67.25 శాతం పెన్షన్ల పంపిణీ జరిగింది. 42 లక్షల మందికి రూ.1174.80కోట్లు పంపిణీ చేశారు. తెల్లవారుజాము నుంచే వాలం టీర్లు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. మే కూడా పెన్షన్లు అందించారని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ఈ రోజు 60 లక్షల 80 వేల మందికి పెన్షన్ల పంపిణీ జరిగిందన్నారు. కొన్ని దూర ప్రాంతాల్లో స్వల్పంగా అందకపోవచ్చని, స్వల్ప మొత్తం అందకపోతే తప్పుడు ప్రచారం చేయకూడ దన్నారు. ఈ రాత్రి తొమ్మిది, పదిగంటలైన వాలం టీర్లు పెన్షన్లు ఇస్తానికి సైతం వాలంటీరు సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఒకకచ్చితమైన ప్రణాళి కతో పెన్షన్ పథకాన్ని అందిస్తుంది. నెలలో మొదటి రోజు వచ్చిందంటే ఆ రోజు తమకు గ్యారెంటీగా ఫించను అందుతుందన్న నమ్మకం పెన్షన్‌దారుల్లో ఉంద న్నారు. సిఎం జగన్ అవ్వతాతలతో పాటు దివ్యాం గులు, ఒంటరి మహిళలు, వితంతులు, దీర్ఘకాలిక అనారోగ్యవంతులకు పెన్షన్ సదుపా యాన్ని కల్పించారన్నారు. వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి లబ్దిదారులకు నెలకు రూ.3000ల పెన్షన్ అందిస్తా మన్నారు.



# ఏపిలో అంతా కుల రాజకీయాలే

## పోలవరం కట్టేది కెసిఆరే: తెలంగాణ మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 1 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, కాపు అంటూ కుల రాజకీయాలు చేయడమే తప్ప ప్రజలపట్ల, వారి సమస్యలపై సోయేలేదని, రానున్న రోజుల్లో ఏపి ప్రజలను పట్టించుకొనేది బిఆర్‌ఎస్ పార్టీ కెసిఆర్ మాత్రమేనని, పోలవరం కట్టేది, విశాఖ ఉక్కును కాపాడేది దమ్ము ఆయనకే ఉందని ఈరోజు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో జరిగిన మే డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలం గాణ కార్మిక ఉపాధికల్పనా నైపుణ్యాభివృద్ధి శాఖలమంత్రి చామకూర మల్లా రెడ్డి... కెసిఆర్ఆశయాలు, పట్టుదల,

≫2

# నార్వే వర్సిటీతో ఐఐఐటి ఎంఒయు

## పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం



సోమవారం కర్నూలులో నార్వే అగ్దర్ వర్సిటీతో ఐఐఐటి ఎంఒయు కుదుర్చుకున్న దృశ్యం

**కర్నూలు కలెక్టరేట్,మే 1,ప్రభాతవార్త:** పరస్పరం ఉమ్మడి ఉమ్మడి పరిశోధన,విద్యార్థులకు రెండేళ్ల అంతర్జాతీయ విద్యతో కూడిన మాస్టర్ డిగ్రీ అందించటమే ధ్యేయంగా నార్వే అగ్దర్ విశ్వ విద్యా లయంతో తమ సంస్థ ఒప్పందం చేసుకుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ సంచాలకులు ఆచార్య సోమయాజులు తెలిపారు. దీర్ఘకాలిక వాణిజ్యేతర ప్రాతిపదికన జ్ఞా నాన్ని వ్యాప్తి చేస్తూ, పరిశోధన, అభివృద్ధి, విద్య, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం వంటివి ఈ ఒప్పందంలో ముఖ్య ఉద్దేశాలన్నారు. సోమవారం కర్నూలులోని ఐఐఐటి డిఎం ఆవరణ లోని సంచాలకుల నూతనచాంబర్‌లో నార్వే అగ్దర్ విశ్వ విద్యాలయంతో ఈమేరకు అవగాహన ఒప్పందం జరిగింది. ఒప్పంద పత్రాలను మార్చు కున్న అనంతరం ఆచార్య సోమయాజులు మీడియాతో మాట్లాడుతూ వివిధ రంగాలలో పరస్పర అసక్తులను గుర్తించి,అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడంలో ఉన్నత విద్యా సంస్థల పాత్ర యొక్క ప్రాముఖ్యతను పెంపొం దించటం వంటివి ఈ ఒప్పంద కార్యక్రమంలో కీలకంగా ఉన్నాయన్నారు.

ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ, మ్యాన్యు ఫాక్చరింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్ రంగాలలో ఇకపై ఈ రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయని తెలిపారు. కర్నూలు ఐఐఐటి డిఎంలో చదివే విద్యార్థులకు ఎక్రైజ్ కార్యక్రమంలో భాగంగా నర్వేలో చదువుకునే అవకాశం

≫2

# తుని రైలు దగ్ధం కేసు కొట్టివేసిన రైల్వే కోర్టు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** తుని రైలు దగ్ధం ఘటనలో విజయవాడ రైల్వే కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ కేసును కొట్టివేస్తున్నట్లు తెలిపింది. సోమవారం మధ్యాహ్నం రైల్వేకోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా ఈ కేసు విచారణకు సంబంధించి ముగ్గురు రైల్వే ఉన్నతాధి కారులు సరిగ్గా వ్యవహరించలేదని అసహనం వ్యక్తం చేసింది. అత్యంత సున్నితమైన ఈ అంశంలో అధికారులు ఐదేళ్లపాటు కాలాన్ని ఎందుకు సాగదీ శారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారణ చేపట్టిన బాధ్యులైన ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకో వాలని ఆదేశించింది. అయిదేళ్లకు పూర్వం తుని సమీపంలో కాపులను బీసీల్లో చేర్చాలనే అంశంపై సభ జరుగుతున్న సమయంలో అనూ హ్యంగా కొందరు రైల్వే స్టేషన్‌పై దాడి

≫2

# పిఎస్సీ సభ్యురాలిగా డాక్టర్ బిఎస్ సెలీనా



**విజయవాడ, మే1, ప్రభాత వార్త ప్రతినిధి:** ఎపి పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యురా లిగా గుంటూరుకు చెందిన డాక్టర్ జీఎస్ సెలీనాను గవ ర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమించారు. ముఖ్యమంత్రి జగన్ సిఫార్సు మేరకు జస్టిస్ అబ్దుల్ నజీర్ సెలీనా నియామక ఉత్తర్వులు జారీ చేసారు. డాక్టర్ సెలీనా గుంటూరు ఎసి కాలేజీ పూర్వపు ప్రిన్సిపాల్ టి.చంద్రపాల్ కుమార్తె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా పనిచేస్తూ ప్రస్తుతం రాష్ట్ర ఉన్నత విద్యామండలి అకడమిక్ విభాగంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తు న్నారు. ఇంగ్లీషులో డాక్టరేట్ డిగ్రీ కలిగి ఉన్నారు. ఆంగ్ల సాహిత్యంపైన ఇతర సామాజిక అంశాలపై డాక్టర్ సెలీనాకు మంచి గుర్తింపు ఉంది. విద్యా మండలి అకడమిక్ విభాగంలోను ఆమె పనితీరుకు మంచి గుర్తింపు ఉంది. ఆమె సేవలను గుర్తించిన సిఎం జగన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్

≫2

# మరో 14 మొబైల్ యాప్‌లపై నిషేధం



**న్యూఢిల్లీ, మే 1:** ఉగ్రవాదుల సమాచార వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్‌లోని ఉగ్రవాదులకు పాక్ నుంచి వారి బాస్‌లు కోడెడ్ సందేశాలు పంపుతున్న 14 మొబైల్ యాప్స్‌ను కేంద్రం బ్లాక్ చేసింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు కాశ్మీర్‌లో క్షేత్రస్థాయిలో పనిచేసే తమ కార్యకర్తలు, ఆపరేటివ్‌లకు సూచనలు, సందేశాలుపంపేందుకు వీటిని వినియోగి స్తున్నట్లు తేలింది. జాతీయ భద్రతకు ముప్పుగా మారిన మొబైల్ అప్లికేషన్లపై కేంద్రం కొన్నేళ్లుగా చర్యలు తీసుకుంటోంది. కేంద్రం తాజాగా బ్లాక్ చేసిన వాటిలో క్రిప్‌వైజర్, ఎనిగ్మా, సేఫ్‌వైజ్, వికర్‌మి, బ్రియార్, బీఛాట్, నాండ్ బాక్స్, కొనియాన్, ఐఎంఒ, ఎలిమెంట్, సెకండ్‌లైన్, జంగి, త్రిమా ఉన్నాయి. దేశంలోని ఇంటెలిజెన్స్ ఏజెన్సీల సిఫారసులమేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాప్స్ భారత చట్టాలను ఉల్లంఘించడంతోపాటు జాతీయ భద్రతకు ముప్పుగా మారాయి. 'కాశ్మీర్‌లోని క్షేత్రస్థాయి ఉగ్రవాదుల కదలికలు, వారి సమాచార మాధ్యమాలపై ఏజెన్సీలు దృష్టిపెట్టాయి. కొన్ని యాప్‌లకు దేశీయంగా ఒక్క ప్రతినిధి కూడా లేని విషయం బయటపడింది. ఇలాంటి వాటిలో జరిగే కార్యకలాపాలు గుర్తించడం చాలా కష్టం అని ఓ అధికారి పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం దాదాపు 250 చైనా యాప్‌లను నిషేధించింది. దేశ సార్వభౌమాధికారం, సమగ్రతను కాపాడేందుకు వాటిపై నిషేధం విధించినట్లు కేంద్రం అప్పట్లో తెలిపింది. వాటిలో టిక్‌టాక్, షేరిట్, వీఛాట్, హెలోలాంటి పాపులర్ మొబైల్ అప్లికేషన్లున్నాయి.

# చికోటి ప్రవీణ్ థాయ్‌లో అరెస్టు



## పోలీసుల అదుపులో మరో 83 మంది గ్యాంబ్లర్లు

## పట్టుబడిన వారిలో పలువురు ప్రముఖులున్నట్లు సమాచారం

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఏడాది క్రితం గోవాతో పాటు పలువిదేశాల్లో క్యాసినోలు నిర్వ హించి తెలుగు రాష్ట్రాల ప్రముఖులను తీసుకువెళ్లిన అభియోగాలపై ఐటి, ఇడి విచారణ ఎదుర్కొన్న హైదరాబాద్ వాసి చీకోటి ప్రవీణ్ సహా పలువురు ప్రముఖులు దక్షిణాసియా దేశమైన థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహిస్తూ దొరికి పోయిన ఉదంతం సంచలనం రేపింది. గత ఏప్రిల్ నెల 27వ తేదీన వీరంతా థాయ్‌లాండ్‌లోని బాంగ్ లామంగ్ ఆసియా పటాయా హోటల్‌లో కొన్ని గదులను, ఒక పెద్ద హాల్‌ను అద్దెకు తీసుకుని వరుసగా నాలు గైదు రోజులుగా గ్యాంబ్లింగ్ కొనసాగిస్తున్నట్లు అందిన సమాచారంపై అక్కడి పోలీసులు దాడులు చేసి వీరందరిని అరెస్టు చేసినట్లు తెలిసింది. పోలీసుల దాడుల సమయంలో చీకోటిప్రవీణ్ సహా మిగతా గ్యాంబ్లర్లంతా అక్కడే గ్యాంబ్లింగ్ ఆడుతు న్నట్లుగా తేలింది. పోలీసుల దాడులనుంచి తప్పిం చుకు నేందుకు వీరు ప్రయత్నించగా వీలుకాలేదని సమాచారం. ఈ దాడుల్లో మొత్తం 93 మంది పట్టుబడగా ఇందులో 83 మంది భారతీయులేనని తెలిసిది. మిగతా వారు విదేశీయులు. వీరిలో 30 మందికిపైగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారుగా తేలింది.

నిందితుల నుంచి కోటీ 60 లక్షల రూపాయల భారతీయ కరెన్సీతో పాటు 20 కోట్ల గ్యాంబ్లింగ్ చిప్స్, 92 సెల్‌ఫోన్లు, ఎనిమిది సిసిటివిలను పోలీ సులు జప్తు చేశారు. ఈ హోటల్‌లో వంద కోట్ల రూపాయల మేరకు గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలోతేలింది. అక్కడ గ్యాంబ్లింగ్‌కు అవసరం అయిన పరికరాలను భారత్ నుంచి తెచ్చినట్లు తేలింది. పట్టుబడ్డ నిందితులను అరెస్టు చేసిన థాయ్‌లాండ్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేసి విచారణ చేబట్టారు. నగరంలోని సైదాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్ గత ఏడాది క్యాసినో నిర్వహణకు సంబంధించి ఐటి విచారణను ఎదుర్కోవడం తెలిసిందే. గోవాతో పాటు శ్రీలంక, నేపాల్ సహా పలు దేశాల్లో క్యాసినోలను నిర్వహిం చడంలో చీకోటి పేరుగడించగా

≫2



# అంతరాష్ట్ర సైబర్ నేరగాడు అరెస్ట్

**కడప క్రైం, మే 1, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ ఇన్సూరెన్స్ పేరిట ఫేక్ కాల్ సెంటర్‌తో అమాయకులను మోగిస్తున్న అంతర్ రాష్ట్ర సైబర్ నేరగాడిని కడప టుటౌన్, సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలిపారు. సోమ వారం ఎస్పీ విలేకరుల సమావేశంలో ఈ సైబర్ క్రైం నేరగాడి వివరాలను వెల్లడించారు. కడప నగరానికి చెందిన ఓ బాధితుడి నుంచి రూ.24 లక్షలు విడతలవారీగా వసూలు చేయ డంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఢిల్లీకి

≫2

# బిసిలను అణగదొక్కుతున్న జగన్

## - యనమల రామకృష్ణుడు



**మంగళగిరి, మే 1, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి తాటాకు చప్పుళ్లకు తెలుగుదేశం పార్టీ భయపడదని, అక్రమ కేసులు, అరెస్టులకు భయపడి ప్రజాసమస్యలపై వెనక్కు తగ్గదని టిడిపి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని కుటుంబసభ్యులు అరెస్టులు అక్రమమని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఆదిరెడ్డి అప్పారావు, వాసు చిట్ ఫండ్ కంపెనీ నిర్వహిం చడం జగన్‌దృష్టిలో నేరమా? వాళ్లేమీ జగన్మో హన్‌రెడ్డిలా సూట్‌కేసు కంపెనీలు పెట్టి వేలకోట్లు దోచుకోలేదే? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏం తప్పుచేశారని వారిని అరెస్టుచేశారు? సిఐడిని అడ్డు పెట్టుకొని ఎంతమందిని అరెస్టు చేస్తారు? వైఎ స్సార్సీ ప్రభుత్వాన్ని నిలదీశాలు మొన్నటిఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదిరెడ్డి భవాని టిడిపికి ఓటు వేయ కుండా అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నిం చారని అది విఫలం కావడంలో కక్ష పెట్టుకున్నారని ఆరోపించారు. దీనికి తోడు రాజమండ్రిలో జరగ నున్న మహానాడు నిర్వహణలో ఆదిరెడ్డి కుటుంబం చురుగ్గా పాల్గొనకూడదని

≫2



సోమవారం న్యూఢిల్లీలో రెజర్ల నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నేత నవజోత్ సింగ్ సిద్దూ తదితరులు

# ఐఐఐటి ఎంఓయు

≫ లభిస్తుందన్నారు. ఎంటెక్ రెండు సంవత్సరాలలో ఏదేని ఒక ఏడాది నార్వేలో మరో ఏడాది కర్నూలు ఐఐఐటి డిఎంలో విద్యాభ్యాసం చేస్తారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్ ఆటోమేషన్ విభాగాలలో 2023-24 విద్యాసంవత్సరానికిగాను ఎంటెక్ కోర్సును ప్రారంభిస్తున్నామని తెలిపారు. అగ్దర్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ జోరున్ మెనా స్కోప్టెలాండ్ గిస్లెఫాస్ మాట్లాడుతూ ఒప్పందం ఫలితంగా కేవలం విద్యార్థులే కాక శాస్త్రవేత్తలు,అధ్యాపకులు పరస్పర మార్పిడి సాధ్యమవుతుందన్నారు. ఐఐఐటి డిఎం రిజిస్ట్రార్ క్యాతారి గురుమూర్తి మాట్లాడుతూ ఈ అవగాహన వలన విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా నార్వే విశ్వవిద్యాలయం నుండి అంతర్జాతీయ గుర్తింపుకలిగిన ట్రాన్స్ స్క్రిప్ట్ పొంద గలుగు తారన్నారు.

ఇక్కడ చదివే విద్యార్థులకు పూర్తిగా ట్యూషన్ ఫీజు మినహాయింపు ఉంటుం దని, కేవలం వసతి, ఆహారం కోసం మాత్రమే వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. నార్వే విశ్వ విద్యాలయంతో ప్రస్తుతం ఐదేళ్ల ఒప్పందం చేసుకు న్నామని గురుమూర్తి తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రొఫెసర్ క్రిష్ణమోహన్,నార్వే అగ్దర్ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య లింగారెడ్డి,రిజిస్టర్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారంపై వారం రోజుల్లో పరిష్కారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే1:** ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి పరిహారం లభించని వైనంపై వారం,పది రోజుల్లో విచారణ జరిపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం చెగ్యాం గ్రామానికి చెందిన నిర్వాసితులు సోమవారం సచివాలయంలో ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్‌తో చర్చించి వారి విషయంపై పూర్తి వివరాలను మంత్రి తెలుసుకున్నారు. భూసేకరణ చట్టం ప్రకారం భూమి హక్కు పట్టాలు ఇచ్చినప్పటికీ... ఇళ్ల నిర్మాణానికి నిధులు రాలేదని నిర్వాసితులు తెలిపారు. సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప తమకు న్యాయం జరగలేదని వాపోయారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, చెగ్యాం బాధితుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 859374
2nd Prize Rs.7000/- 23830
3rd Prize Rs.3500/-
05680 25940 27947 41007 59163
61863 70740 85942 88903 94281
4th Prize Rs.200/-
0043 0324 0965 2230 3664 4007 4051
6121 7236 9590
5th Prize Rs.100/-
0181 0466 0806 1160 3281 3350 6615
8264 8377 8615
6th Prize Rs.50/-
0200 1952 4214 5528 6680 7944 9053
0289 1990 4258 5608 6718 7982 9151
0306 2075 4301 5649 6811 8051 9453
0417 2204 4430 5767 6852 8123 9472
0443 2435 4452 5784 6924 8260 9540
0828 2690 4512 5799 6928 8281 9553
0890 2867 4521 5910 6999 8321 9627
0957 3199 4608 5924 7035 8341 9674
1197 3407 4649 5982 7086 8391 9700
1360 3512 4712 6269 7109 8417 9730
1368 3719 4874 6370 7167 8628
1379 3723 5111 6417 7485 8729
1403 3895 5122 6488 7554 8746
1575 3936 5157 6519 7640 8906
1673 4070 5206 6610 7752 9026

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 164453
2nd Prize Rs.7000/- 80590
3rd Prize Rs.3500/-
09948 16472 28513 34969 67029
77707 81479 92485 94198 97183
4th Prize Rs.200/-
1003 1363 1432 1954 3719 4048 4049
4159 6051 7076
5th Prize Rs.100/-
0588 1620 2450 3524 5042 6412 9214
9327 9921 9970
6th Prize Rs.50/-
0171 2130 3245 5456 6648 8381 9561
0244 2150 3250 5494 6697 8410 9569
0431 2297 3310 5609 7141 8425 9588
0448 2335 3447 5662 7277 8481 9605
0635 2372 3537 5850 7539 8576 9665
0998 2420 4095 6067 7581 8671 9689
1032 2424 4335 6090 7786 9081 9732
1178 2471 4345 6131 7797 9097 9745
1249 2491 4459 6147 7799 9221 9772
1268 2626 4556 6166 7879 9273 9853
1471 2639 4576 6501 7975 9284
1646 2681 4668 6502 8041 9285
1709 2698 5049 6507 8156 9371
1924 2730 5243 6529 8362 9389
1975 2839 5383 6555 8375 9394

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:01/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 488684
2nd Prize Rs.7000/- 71422
3rd Prize Rs.3500/-
01306 52139 59893 63801 67148
78199 84499 84801 94500 94967
4th Prize Rs.200/-
2268 3380 3813 4475 5470 6716 7752
8433 9037 9127
5th Prize Rs.100/-
1801 2396 2651 3493 4245 5086 6515
8095 8208 9058
6th Prize Rs.50/-
0178 2237 3859 5121 5931 7509 9448
0327 2281 4092 5170 6094 7534 9453
0519 2306 4157 5186 6207 7611 9464
0554 2541 4170 5255 6221 7748 9471
0610 2552 4181 5329 6460 7831 9553
0944 2620 4456 5339 6654 7902 9563
1027 2812 4550 5447 6685 8210 9598
1275 2855 4759 5464 6780 8332 9808
1503 2861 4769 5487 7058 8462 9947
1562 3173 4779 5697 7111 8803 9949
1563 3184 4938 5794 7123 8914
1838 3373 4977 5811 7379 8933
1862 3403 5097 5815 7391 9144
2006 3687 5115 5916 7400 9170
2121 3771 5118 5919 7500 9412

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 782209
2nd Prize Rs.7000/- 58870
3rd Prize Rs.3500/-
00853 02102 14657 36531 37838
43564 54886 57925 83992 94911
4th Prize Rs.200/-
0665 2153 3466 3504 5150 5442 5490
7536 9137 9258
5th Prize Rs.100/-
0483 1389 5211 6048 6148 7416 7769
7994 8659 9670
6th Prize Rs.50/-
0017 1282 2754 4965 5662 7248 8598
0069 1300 2840 4987 5728 7331 8836
0096 1330 2995 5003 5911 7351 8850
0105 1794 3201 5025 5972 7414 8852
0149 1857 3280 5056 5988 7556 8945
0184 1862 3517 5095 6024 7568 9132
0285 1872 3568 5105 6198 7707 9213
0533 1885 3660 5138 6208 7789 9330
0698 1944 3782 5158 6264 7985 9709
0962 2091 3926 5432 6462 7990 9778
1018 2179 4554 5454 6482 8083
1021 2201 4611 5476 6616 8258
1150 2353 4647 5586 6745 8423
1189 2652 4736 5621 6997 8481
1224 2706 4883 5651 7126 8546

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 464668
2nd Prize Rs.7000/- 71715
3rd Prize Rs.3500/-
03352 09675 09792 13400 14398
15100 44843 47463 79724 91205
4th Prize Rs.200/-
0613 0828 1214 1787 2526 3536 4262
4726 6409 9643
5th Prize Rs.100/-
0279 1255 2023 2138 5300 6043 6059
6484 8386 9436
6th Prize Rs.50/-
0015 1325 3224 4312 5991 7985 9012
0028 1534 3294 4595 6145 7991 9340
0072 1564 3375 4617 6232 8027 9519
0189 1577 3444 4727 6359 8187 9685
0198 1734 3447 4822 6383 8188 9721
0204 2039 3637 4877 6518 8207 9801
0272 2140 3690 5330 6634 8446 9871
0312 2228 3778 5446 6996 8470 9921
0327 2485 3806 5489 7005 8488 9976
0405 2548 3874 5692 7109 8619 9979
0498 2714 4055 5770 7143 8690
0837 2908 4119 5884 7150 8736
0864 2913 4185 5904 7263 8746
1067 3005 4211 5932 7290 8878
1078 3205 4239 5963 7587 8938

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 132672
2nd Prize Rs.7000/- 50101
3rd Prize Rs.3500/-
05646 33216 49391 53271 55904
57256 62797 79520 90789 97137
4th Prize Rs.200/-
0096 0641 1975 3784 3980 4240 6644
7725 8973 9399
5th Prize Rs.100/-
2772 4595 4775 4798 6969 7232 7278
7656 8420 8507
6th Prize Rs.50/-
0030 1643 3643 4560 5725 7765 9014
0237 1775 3655 4568 5727 8182 9052
0267 1789 3677 4569 5846 8189 9214
0306 2062 3701 4588 6135 8248 9271
0310 2422 3753 4694 6195 8375 9404
0392 2500 3754 4822 6275 8502 9743
0428 2692 3836 4835 6377 8530 9831
0439 2724 3862 5288 6450 8638 9898
0650 3026 3879 5290 6483 8650 9935
0928 3041 4066 5325 6486 8694 9987
1133 3136 4180 5391 6555 8849
1134 3170 4365 5545 6680 8857
1158 3360 4446 5587 7274 8867
1564 3597 4520 5682 7581 8929
1576 3603 4557 5692 7736 8950

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 349978
2nd Prize Rs.7000/- 73832
3rd Prize Rs.3500/-
10905 15254 37183 48422 50647
61018 61074 62035 65633 89084
4th Prize Rs.200/-
1671 3475 3702 4404 4593 5089 7732
8808 9333 9771
5th Prize Rs.100/-
1278 2041 2117 2623 2910 6301 6888
8052 9010 9487
6th Prize Rs.50/-
0001 1139 2619 4109 5237 7160 8918
0010 1279 2889 4251 5348 7238 9057
0110 1312 3076 4271 5582 7281 9082
0164 1349 3081 4573 5894 8006 9157
0187 1492 3140 4729 5937 8009 9259
0191 1539 3158 4774 6001 8019 9348
0231 1581 3200 4792 6191 8097 9555
0340 1601 3235 4824 6214 8160 9617
0463 1774 3259 4883 6387 8246 9791
0549 1856 3360 4944 6433 8327 9807
0590 2056 3466 4957 6728 8366
0742 2084 3565 5045 6835 8445
0776 2112 3596 5078 6894 8457
0852 2211 3621 5086 6951 8536
0980 2605 3845 5136 7145 8666

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 447768
2nd Prize Rs.7000/- 35151
3rd Prize Rs.3500/-
04736 14918 15395 20211 29770
30870 40576 67783 70737 80834
4th Prize Rs.200/-
0505 1105 1508 2542 2970 4265 5983
8133 9144 9541
5th Prize Rs.100/-
1099 2764 4758 5400 5598 6059 6960
8347 9168 9960
6th Prize Rs.50/-
0172 1413 3010 4649 5883 7497 9208
0204 1774 3056 4717 5925 7759 9363
0212 1873 3122 4819 5990 7787 9376
0235 1878 3167 4876 6105 7893 9381
0290 1890 3186 5022 6121 8049 9444
0377 2083 3220 5033 6441 8082 9821
0493 2111 3302 5154 6658 8120 9855
0548 2165 3667 5221 6824 8201 9891
0806 2269 3770 5225 6895 8266 9944
0906 2278 4003 5232 6949 8424 9974
0927 2482 4033 5245 6976 8477
1102 2552 4468 5338 7135 8600
1154 2627 4515 5473 7209 8625
1181 2822 4554 5768 7409 8792
1316 2867 4623 5776 7453 9186

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 173348
2nd Prize Rs.7000/- 57463
3rd Prize Rs.3500/-
12799 23027 25110 31097 32113
38813 41141 62007 86743 97291
4th Prize Rs.200/-
1942 5185 6200 7520 8096 8564 8652
8688 9122 9936
5th Prize Rs.100/-
1199 1985 2824 3749 4104 4817 5842
8304 9158 9967
6th Prize Rs.50/-
0283 2873 4202 5481 6504 7809 9009
0462 2875 4250 5600 6548 7821 9013
0685 2931 4306 5605 6715 7861 9126
0735 3069 4365 5911 6821 7874 9403
0752 3172 4388 5916 6946 7909 9463
1319 3307 4515 6084 7012 8012 9582
1517 3330 4772 6085 7024 8022 9787
1709 3332 4847 6130 7036 8129 9828
1855 3559 5028 6135 7073 8208 9957
1866 3632 5121 6165 7124 8238 9963
2161 3798 5169 6183 7145 8248
2214 3831 5296 6255 7599 8249
2359 3927 5343 6339 7732 8349
2637 4057 5416 6375 7740 8411
2857 4119 5437 6492 7807 8838

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 647205
2nd Prize Rs.7000/- 42308
3rd Prize Rs.3500/-
14938 27483 34339 40905 46019
52406 59358 61064 75262 87097
4th Prize Rs.200/-
2073 2525 4570 5652 6092 6830 7160
7758 8010 9701
5th Prize Rs.100/-
2428 3169 4242 4450 5556 5709 7581
8117 8638 9457
6th Prize Rs.50/-
0096 1969 3579 4773 6546 7868 9178
0186 1971 3594 4806 6944 7934 9196
0434 2024 3632 4932 6949 8116 9238
0542 2388 3670 5009 7111 8190 9397
0632 2511 3900 5079 7134 8297 9436
0844 2554 3998 5135 7203 8308 9444
0961 2724 4029 5197 7223 8360 9503
0985 2739 4031 5229 7421 8375 9687
1041 2894 4034 5369 7479 8415 9905
1174 2925 4326 5421 7508 8458 9954
1254 3042 4440 5448 7520 8792
1281 3136 4474 5533 7539 8797
1326 3267 4524 5947 7543 8875
1406 3334 4568 6155 7661 9006
1802 3407 4732 6412 7717 9041

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 139229
2nd Prize Rs.7000/- 41602
3rd Prize Rs.3500/-
17700 28108 28824 39442 41224
52136 63743 74524 85413 96534
4th Prize Rs.200/-
0757 0982 1090 4295 7652 8426 8749
9036 9269 9827
5th Prize Rs.100/-
0055 2295 3312 3380 3660 4666 4770
6147 7167 8894
6th Prize Rs.50/-
0060 1529 2474 4186 5834 7354 8856
0073 1566 2524 4250 6022 7413 8955
0094 1633 2534 4404 6046 7430 9039
0126 1635 2591 4484 6307 7441 9184
0245 1789 2625 4493 6336 7824 9320
0295 1835 2779 4630 6550 7846 9465
0316 1880 2850 4681 6572 7850 9514
0504 1935 3186 4739 6784 7929 9579
0613 1954 3431 4782 6804 7956 9851
0619 2049 3625 4912 6848 8212 9984
0777 2052 3642 5050 7267 8406
0883 2132 3800 5209 7284 8647
1024 2304 3864 5333 7304 8722
1338 2332 4004 5424 7314 8723
1340 2407 4171 5500 7331 8838

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 638816
2nd Prize Rs.7000/- 73157
3rd Prize Rs.3500/-
16632 27121 38236 38987 49331
51950 62408 73540 84545 95680
4th Prize Rs.200/-
2058 3630 3965 4238 6474 6596 7514
7730 8621 9003
5th Prize Rs.100/-
0535 0599 2125 3024 3763 5376 6825
6949 7358 7515
6th Prize Rs.50/-
0000 1520 3122 4519 5974 7403 8748
0054 1593 3443 4565 5987 7457 8776
0245 1615 3500 4781 6254 7598 8783
0541 1812 3583 4824 6430 7613 8989
0612 1902 3728 4934 6653 7656 9260
0711 2287 3921 5381 6665 7895 9332
0790 2490 4007 5536 6673 7969 9336
0808 2558 4022 5564 6747 7970 9682
0854 2560 4098 5622 6789 8079 9697
0950 2599 4126 5703 6858 8143 9963
1021 2634 4323 5741 6932 8154
1035 2654 4353 5776 6995 8298
1112 2865 4365 5867 7000 8470
1240 3049 4386 5889 7009 8649
1476 3070 4396 5897 7020 8705

# పూర్తి అదుపులో కోవిడ్

≫ చారు. వీరిలో 1,58,227 మంది విద్యార్దులకు కళ్ల అద్దాలు ఇచ్చారు.310మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఫేజ్ మూడులో భాగంగా అవ్వతాతలకు కంట వెలుగు కార్యక్రమాన్ని 60 ఏళ్ళు దాటిన 24,65,300మందికి అమలు చేసారు.వారిలో 8లక్షల మందికి కళ్ళద్దాలు అందించారు.మరో 4,70,034 మందికి కంటిశుక్లాలు తొలిగించారు. ఇప్పుడు మిగిలిన వారికి కంటి వెలుగును అమలు చేస్తున్నామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విషయంలో అసలు నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. దీనిపై ఒక కార్యచరణ అమలు చేయాలన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈక్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. 1,149 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నియామకంగా పూర్తయిందని అధికారవర్గాల సమాచారమన్నారు.దీర్ఘకాలిక సెలవుల సమయంలో సేవలకు అంతరాయం లేకుండా ఉండేందుకు అదనపు నియామకాలు కుడా చేసామని సీఎం తెలిపారు.

విలేజి క్లినిక్‌ల్లో ఉండే మందులు పెంచామన్నారు.విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రతిక్లినిక్ ఒక ఏఎన్ఎం.వారితో పాటు సీహెచ్‌వో,మూడు నుంచి నలుగురు ఆశావర్కర్లు అందుబాటులో ఉంటారన్నారు. విలేజీ క్లినిక్‌ల్లో ఇప్పటి వరకు 67 రకాల మందులను ఇస్తున్నామని,వాటి సంఖ్యను 104కు పెంచామని తెలిపారు. ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధుల నియంత్రణకు చర్యలు పూర్తయ్యాయన్నారు.ఇందుకు రూ.700కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు.ఫలాస నిర్మిస్తున్న కిడ్నీ రిసెర్చ్ సెంటర్,200 పడకల ఆస్పత్రికి అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. పాలకొండ కుడా మరో కిడ్నీ సమస్యల పరిష్కారానికి రూ.265 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్ల స్థాయి వరకు కుడా ట్యాబులు/సెల్ ఫోన్లు ఇవ్వాలన్నారు. ఇందులో ఆరోగ్యశాఖకు సంబంధించిన అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్,ఆరోగ్యశ్రీ సహా వివిధ కార్యక్రమాలకు సంబంధించి యాప్‌లో ఉంచాలన్నారు.ఆరోగ్యశ్రీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో జరిగిన ఏమైనా తప్పులుంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ రోగులకు 108 అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు.ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. రాష్ట్రంలో వైద్యవిద్యను పటిష్టం చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా ఈ విద్యాస వత్సరం(2023-4)నుంచి పలు వైద్యకళాశాలలు అందుబాటులోకి రానున్నాయన్నారు. రాష్ట్రంలో వైద్యవిద్యలో కొత్తగా 2100మందికి ఎంబీబీఎస్‌లో సీట్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇప్పుడు వున్న కళాశాల ద్వారా 2185 మంది విద్యార్దులకు మెడికల్ సీట్లు లభిస్తున్నాయన్నారు.కొత్త వైద్య కళాశాల వలన రెట్టింపుకుపైగా సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.

కొత్త విద్యాసంవత్సరంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్టణం, నంద్యాల కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఐదుకాలేజీల ద్వారా 750సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.మరి కొన్ని వైద్యకళాశాలలు ఈ విద్యాసంవత్సరమే అందుబాటులోకి వస్తాయన్నారు.రక్తహీనత సమస్య ఉన్న యువతులు.బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్‌లెట్లు ఇస్తామన్నారు.విద్యార్దుల్లో రక్తహీనత సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మెడికల్ పీజీ సీట్లు కుడా గణనీయంగా పెరుగుతాయన్నారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్,ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎస్ హారిందిర ప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ ఎండీ డీ.మురళీధర్‌రెడ్డి, ఏపీవీవీపీ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డైరెక్టర్ మెడికల్ ఏడ్యుకేషన్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ వి.రామిరెడ్డి, డైరెక్టర్(టెక్నికల్),నాడు,నేడు అధికారి ఆర్ మనోహర్‌రెడ్డి.ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ డాక్టర్ బి.చంద్రశేఖరరెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



కార్మిక దినోత్సవమైనా.. సోమవారం నోయిడాలోని ఇటుక బట్టీలలో పని చేస్తున్న కూలీలు

# రైల్వే కోర్టు

≫ చేసి, ఆగివున్న రైలును దగ్ధం చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించింది.ఈ కేసులో 41 మందిని రైల్వే పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఏ1 నిందితునిగా ముద్రగడ పద్మనాభం, ఏ2గా ఆకుల రామకృష్ణ, ఏ3 ఎపి మంత్రి దాడిశెట్టి రాజా కుడా నిందితులుగా ఉన్నారు.తుని అల్లర్లపై కేసులను ఎపి ప్రభుత్వం కొట్టేసిన రైలు దగ్ధం కేసును రైల్వే పోలీసులు కొనసాగించారు.ఈ కేసు సుదీర్ఘ విచారణలో అవసరమైన సాక్ష్యాలను,నిందితులపై అభియోగించిన నేరాన్ని బలపర్చే రుజువులు పోలీసులు కోర్టుకు సమర్పించలేదు.అంతే కాకుండా ఘటనపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీకుడా సరైన అంశాలను ఆధారాలతో ఇవ్వడంలో విఫలమైందని విజయవాడ రైల్వే కోర్టు అభిప్రాయపడింది.అధికారులు ఈకేసులో అయిదేళ్ల కాలపరిమితి తీసుకున్నా, ఘటనపై సమగ్ర నివేదికను ఇవ్వలేక పోయిందని రైల్వే కోర్టు అభిప్రాయపడింది.రాష్ట్ర వ్యాప్తంగా తుని రైలు,రైల్వే స్టేషన్‌పై దాడి ఘటన పెనుసంచలనం సృష్టించింది.

# డాక్టర్ బిఎస్ సెలీనా

≫ సర్వీస్ కమీషన్ సభ్యురాలిగా నియమించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా సిఎం జగన్ ఆమె నియామకానికి సంబంధించి గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ప్రతిపాదనను పంపించారు.ఈ ప్రతిపాదనను పరిశీలించిన మీదట ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యురాలిగా సెలీనాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.తనను కమిషన్ సభ్యురాలిగా నియమించినందుకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.తన పట్ల మంచి నమ్మకంతో అప్పగించిన బాధ్యతను విధాన నిర్ణయాలకు అనుగుణంగా నిర్వహిస్తానని తెలిపారు.తన నియామకానికి కృషి చేసిన శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్,ప్రభుత్వ విప్ చేర్ల జగ్గిరెడ్డిలకు డాక్టర్ సెలీనా కృతజ్ఞతలు తెలిపారు.

# థాయ్‌లో అరెస్టు

≫ ఇదే క్రమంలో అతన్ని ఐటి, ఈడీ అధికారులు పలుమార్లు విచారించారు. అప్పట్లో చీకోటితో సన్నిహితంగా వున్న పలువురు రాజకీయ నాయకులను కూడా విచారించడం సంచలనం రేపింది. అయితే క్యాసినోల నిర్వహణలో ఎలాంటి గోల్‌మాల్ లేదని ఆయా దేశాల్లో అంతా చట్టబద్దంగానే ఇది వుందని చీకోటి తెలపడం గమనార్హం. అప్పటి ఘటనలపై ఐటి విచారణ ఇంకాసాగుతుండగానే తాజాగా థాయ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహస్తూ దొరికిపోయిన వారిలో చీకోటి వుండడం సంచలనం రేపింది.

# 4,5,6 తేదీల్లో చంద్రబాబు తిరుపతి పర్యటన ఖరారు

**మంగళగిరి, మే 1, ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మే నెల 4,5,6 తేదీల్లో తిరపతి జిల్లాలో పర్యటన ఖరారైనట్లు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.వర్షాల కారణంగా తిరుపతి జిల్లాలో 2,3,4తేదీల్లో జరగాల్సిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన రెండు రోజులు వాయిదా పడింది. మంగళవారం నుంచి 3 రోజులపాటు జరగాల్సిన చంద్రబాబు నాయుడు పర్యటన వర్షాల కారణంగా మేనెల 4,5,6 తేదీల్లో పర్యటించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.మే 4న సూళ్ళూరుపేట,5వ తేది గూడూరు,6వ తేది వెంకటగిరి నియోజకవర్గాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొంటారని ప్రకటించారు.

# అణగదొక్కుతున్న జగన్

≫ కుట్రచేస్తున్నారని ఆరోపించారు.తండ్రి వైఎస్సార్ లాగానే జగన్ రెడ్డి కూడా బిసిలను అణగదొక్కుతున్నాడు.బిసిలపై దౌర్జన్యకాండకు పాల్పడుతున్నారని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ బిసిలను నేతలుగా తయారుచేస్తే జగన్‌రెడ్డి వారికి రాజకీయ అవకాశాలు దూరం చేస్తున్నాడని ఆరోపించారు.బీసీలంటే జగన్‌రెడ్డికి ఎందుకంత చిన్నచూపు? బిసిలు నేతలుగా ఎదగకూడదా? బిసిలు వ్యాపారం చేసుకోకూడదా? అని ప్రశ్నించారు.వైస్ జగన్ బీసీల రిజర్వేషన్లలో కోత పెట్టారు. బిసిల ఇళ్ళు ధ్వంశం చేశారు.వారి భూములు బలవంతంగా లాక్కున్నారు.అక్రమ అరెస్టులతో వేధిస్తున్నారని విమర్శించారు.ఆదిరెడ్డి భవాని కుటుంబ సభ్యుల అరెస్టుకు జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని యనమల రామకృష్ణుడు హెచ్చరించారు.

# వెంటనే విడాకులు

≫ చేసింది. యేళ్లపాటు విచారణ జరిపిన రాజ్యాంగ ధర్మాసనం గతేడాది సెప్టెంబర్‌లో తీర్పును రిజర్వ్ చేసింది. సోమవారం దానిని వెల్లడించింది.

1955 హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13బి ప్రకారం పర స్పర అంగీకారంతో విడిపోవాలనుకున్నాసరే వెంటనే విడాకులు మంజూరు చేయకుండా కనీసం 6 నెలలు వేచి చూడాలన్న నిబంధన విధించారు. ఆ ఆరునెలల సమయంలో విడిపోవాలనుకున్న దంపతులు ఓవేళ మనసు మార్చుకొని కలిసి జీవించేందుకు నిర్ణయించుకునేందుకు వీలుకల్పించాలనే ఉద్దేశంతో ఆ నిబంధన విధించారు.

# ఎపిలో అంతా కుల రాజకీయాలే

≫ స్పూర్తితోనే చరిత్రలో కలకాలం నిలిచిపోయేలా తెలంగాణలో కాళేశ్వరం, యాదాద్రి, డా. బి.ఆర్.అంబేద్కర్ నూతన సచివాలయం లాంటి చారిత్రాత్మక కట్టడాలను నిర్మించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రమేర్పడక ముందు ఇక్కడ నుండి కార్మికులు బతుకుతెరువు కోసం వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాలకు వలస పోయేవారని, కానీ నేడు రాష్ట్రం అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించి దేశంలోనే నంబరు వన్‌గా తీర్చిదిద్దడంతో దేశవిదేశాల నుండి ఎన్నో పెట్టుబడులు, పరిశ్రమలు, మల్టీనేషనల్ కంపెనీలు రాష్ట్రానికి తరలిరావడంతో కార్మికులు, ప్రతిభావంతులు మన రాష్ట్రంవైపే చూస్తూ వలస వస్తున్నారన్నారు. కార్మిక పక్షపాతి అయిన కెసిఆర్ కార్మికుల కోసం ఎన్నో కారక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్నివిధాల కాపాడుతున్నారని ఆయా వివరాలను సవివరంగా తెలుపుతూ కెసిఆరే తమ నాయకుడుగా పలు రాష్ట్రాల ప్రజలు, కార్మికులు కోరుకుంటున్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని పబ్లిక్ సెక్టార్లను అమ్మివేస్తూ, పెట్రోలు, డీజిల్‌తోపాటు గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసి ఆదానీవంటి కార్పొరేట్ వ్యక్తులు శక్తులకు దేశసంపదను దోచిపెటుడుతున్నారని దుయ్యబడుతూ కార్మికుల ఉసూరు ఆయనకు తగులకమానదని ఎద్దేవా చేశారు. గత మూడు సంవత్సరాలు కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఎంతోమంది కార్మికులు ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారిని అన్నివిధాల తప్పక ఆదుకొంటుందని భరోసానిస్తూ కార్మికశాఖలో 18వేల కోట్లున్నాయని, కార్మికుల కోసం కార్మిక భవనాలతోపాటు వారి పిల్లలకు పాఠశాలలు, ఆస్పత్రులు ప్రత్యేకంగా నిర్మించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్, క్రీడాశాల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు మంచిరోజులు వస్తున్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన తెలంగాణ సచివాలయంలో అడుగిడుతూనే సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న క్రమబద్ధీకరణ ఫైల్‌పై తొలి సంతకం చేసి 40 విభాగాలలో 5544మంది కాంట్రాక్టు ఉద్యోగల కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. నేడు రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన వివరించారు.

# సైబర్ నేరగాడు అరెస్ట్

≫ చెందిన ఫ్లెక్సీ సిటీ గ్లోబల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరుతో నకిలీ కాల్ సెంటర్ నడుపుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ క్రిమినల్ మెహ్కాన్ చౌహాన్(37) అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి ల్యాప్‌టాప్, ఆల్‌ఇన్‌వన్ కంప్యూటర్ సిస్టం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాల్ సెంటర్ ద్వారా పెద్దఎత్తున మోసాలకు పాల్పడినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందన్నారు. 60 మొబైల్ నెంబర్లతో మోసాలకు పాల్పడ్డ నిందితుడు 9 మొబైల్ ఫోన్ నంబర్లపై బాధితులు ఇప్పటికే ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ ఇన్సూరెన్స్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. అంతర్ రాష్ట్ర సైబర్ క్రిమినల్ అరెస్టులో కీలక పాత్ర పోషించిన అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, కడప డీఎస్పీ ఎస్ఎండీ షరీఫ్, కడప టుటౌన్ సీఐ సయ్యద హాసం, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, టుటౌన్ ఎస్సై జయరాములు, సైబర్ క్రైం సబ్ ఇన్‌స్పెక్టర్ మధుమల్లేశ్వరరెడ్డి, సిబ్బందిని అభినందించినట్లు ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

2-5-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
ద్వాదశి రా.09-44; ఉత్తర సా.06-25
వర్జ్యం తె.03-20 ల 04-02
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. శుభ కార్యాలకు అనుకూల సమయం.

**వృషభం:** విద్యార్థులకు పరీక్షా సమయం. రుణాలు లభిస్తాయి.

**మిథునం:** ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు. విదేశీ వస్తువులు కొనుగోలు.

**సింహం:** వ్యాపారులకు సమస్యలు అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**తుల:** ఆకస్మిక ధన ప్రాప్తి. మిత్రులతో స్వల్ప విభేదాలకు ఆస్కారం. ప్రయాణ సూచన.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులుంటాయి.

**ధనుస్సు:** దూర దేశ ప్రయాణ సూచనలు న్నాయి. ఆర్థిక సమస్యలుంటాయి.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొం టారు. చిరకాల కోరిక తీరుతుంది.

**కుంభం:** ముఖ్యమైన పనులు పూర్తి ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**మీనం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఉరుములు మెరుపులతో దద్దరిల్లిన శ్రీకాళహస్తి

## విద్యుత్ సరఫరాకు అంతరాయం, రాకపోకలకు ఆటంకం

**శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో రెండు రోజులుగా అకాల వర్షాలు జన జీవనాన్ని స్థంభింపజేస్తున్నాయి. ఉదయం నుంచిమధ్యాహ్నం వరకు ఎండలు ముచ్చెమటలు పట్టిస్తుండగా భయభ్రాంతుల్ని చేస్తుండగా మధ్యాహ్నం నుంచి వర్షం అతాల కుతలం చేస్తుంది. సోమవారం మధ్యాహ్నం నుంచి ఉరుములు మెరుపులతో పిడుగు పాటుతో జనం భయభ్రాంతులౌతున్నారు. ఇక శ్రీకాళహస్తి- చెన్నై మార్గంలో రాష్ట్ర రహదారిపై చెట్లునేలకొరగటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక చినుకు పడితే చాలు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుంది. ఓ వైపు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన జనానికి బస చేయటానికి గదులు ప్రశ్నార్థకం కాగా ఎక్కడ తలదాచు కోవాలన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఆకాల వర్షం: రైతులకుకష్టం: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోనూ, పరిసరాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ సందర్భంగా సుమారు రెండు గంటల పాటు విద్యుత్ సంఫరాకు అంతరాయం కల్గింది. అసలే ఉబ్బ దీస్తుంటే విద్యుత్ సరఫరాను



నిలిపివేయటంతో జనం తల్లడిల్లారు. నెల రోజులుగా శ్రీకాళహస్తిలోనూ పరిసరాల్లో ఎండలు దడపుట్టిస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం వరకు ఎండలతో విపరీతమైన పెగ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి పట్టణంలో మాత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. అయితే ఉరుములు మెరుపులతో జనం భయభ్రాంతులయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాల యానికి వచ్చిన జనం వర్షంతో నిలవనీడ లేక తల్లడిల్లారు. ఆదివారం కూడా మధ్యాహ్నం నుంచి పిడుగులతోకూడిన వర్షంతో గందరగోళంగా మారింది. ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు వచ్చిన జనం వర్షంలో తడుస్తూనే పూజల క్యూలైన్లలో కనబడ్డారు. పసిపిల్లలు, వృద్దుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తి పరి సర ప్రాంతాలు వ్యవసాయక ప్రధాన గ్రామాలు. చుట్టుపక్కల గ్రామాల్లో రైతులు పండించిన పంటలు ఒబ్బిడి జరిగాయి. అయితే నిల్వ చేసుకునేసదుపాయం లేకపోవటంతో కొన్ని గ్రామాల్లో రోడ్ల మీద, మరి కొన్ని గ్రామాల్లో పంట పొలాల్లోనే ధాన్యం నిల్వ చేసారు. వర్షంతో పట్టలు అందుబాటులో లేక సతమత మయ్యారు. ఇక చుట్టు పక్కల గల మామిడి తోటల్లో పం డిన మామిడి పంట నేల రాలింది. దాంతో మామిడి వ్యాపారులు నష్ట పోయారు. పట్టణంలో వర్షంతో రోడ్ల న్ని జలమయమయ్యాయి. వర్షంతో ఇళ్ళ బయట చల్లబడింది కానీ ఇళ్ళలో సెగ లేపేసింది. దాంతో ఉక్కపోతతో సతమతమయ్యారు.

# ఏడుకొండలవాడే సంపన్నదేవుడు!



**- వరుసగా నాలుగవ నెలలోనూ**
**రూ.110కోట్లు దాటిన హుండీ ఆదాయం**

**పి.పద్మనాభమ్, తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందువుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుడే అత్యంత సంపన్న వంత మైన దేవుడుగా కీర్తింపబ డుతున్నాడు. అందుకు తగ్గట్లు నెలనెలా దేశ విదేశాల్లోని భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కాను కల రూపంలో హుండీకి సమర్పి స్తున్న ఆదాయం కూడా అంతకంతకూ రెట్టింపవుతోంది. తాజాగా ఏప్రిల్‌నెలకు సంబంధించి కానుకల రూపంలో వెంకన్న హుండీకి 115.18కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. 2023 నూతన సంవత్సరంలో వరుసగా జనవరి నెలనుంచి దేవదేవుని హుండీ ఆదాయం గమనిస్తే జనవరిలో 123.07కోట్లు రూపాయలు రాబడి చేకూరింది. ఫిబ్రవరిలో 114.29కోట్లురూపాయలు, మార్చినెలలో 120.29కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. స్వామివారి హుండీ కానుకల ద్వారా లభించే ఆదాయాన్ని బట్టి తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్ కూడా ప్రవేశపెడతారు. ఇలా 2023-24 సంవత్సరానికి గాను 4,411కోట్ల రూపాయల అంచనాతో పద్దును ఆమోదించిన విషయం విదితమే. ఇందులో హుండీ ద్వారానే 1,600కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరుతుందని లెక్కలేశారు. ఇవన్నీ గమనిస్తూ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కోటీశ్వరుడుగానే గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2022 సంవత్సరంలో మార్చినెలలో కరోనా వైరస్ పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో వరుసగా వడ్డీకాసుల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం 130-140కోట్లరూపాయలవరకు చేకూరిన విషయం విదితమే. 2023వ సంవత్సరంలో వరుసగా గత నాలుగునెలలుగా నెలవారీ హుండీ ఆదాయం కూడా 110-120కోట్ల రూపాయల మధ్యనే ఉంది. దేశవిదేశాల్లోని భక్తులు ఇష్టదైవమ్ ఆపదమొక్కులవాడి దర్శనమ్ చేసుకుని తమ మొక్కులుతీర్చుకునేందుకు తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. ఏప్రిల్‌నెలలో 10వతేదీ హుండీ ద్వారా 5.16కోట్లు రూపా యలు, 17వతేదీ 5.14 కోట్లు రూపాయలు, 11న 4.48కోట్లు, 9న 4.86కోట్లు, 4వతేదీ 4.56కోట్లు, 2వతేదీ 4.40కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 4కోట్ల రూపాయలలోపు ఆదాయం చేకూరడంతో 115.18కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఇక రానున్న మూడునెలలు వేసవి సెలవులు, భక్తుల రద్దీ విపరీతంగా పెరగనుండటంతో వడ్డీకాసుల వెంకన్నకు రానున్న నెలలు కూడా కీలకమే. ఇదిలా వుండగా ఏప్రిల్ నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య సరాసరి 20.65లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ 2వతేదీ 82,398 మంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 9న 86,129మందికి, 8న 85,8450 మందికి, 30వతేదీ 82,582మంది భక్తులకు, ఆ తరువాత 81,305మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. భక్తుల సంఖ్య పెరగడంతో బాటు హుండీ ఆదాయం కూడా అంచనాలకు తగ్గడంలేదు.

# సునామీలా శివభక్తులు, వందల సంఖ్యలో అభిషేకాలు

## చైర్మన్ ఇఒ స్వీయ పర్యవేక్షణ - దళారులను కట్టడి చేసిన పాలకులు

**శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 310 మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 6వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఇఒ వికె సాగర్‌బాబులు సమీక్షించుకున్నారు. విమర్శలు, ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పొద్దుపొడవక ముందే ఇద్దరు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు. ఇక ఇఒ సుమారు 8గంటల పాటు కంచుగడప వద్ద నిల్చొని క్రమబద్దీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చొనే దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. ఇఒ అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు.



కంచుగడప వద్ద ఇఓ, క్యూలైన్లను పరిశీలిస్తున్న చైర్మెన్

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**జిల్లా ఎస్పీ ఎం.దీపిక**

**విజయనగరం, మే1 (ప్రభాత వార్త) :** జిల్లాలని భోగాపురం మండలం సవరవిల్లి గ్రామం వద్ద నూతనంగా నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ విమానశ్రయ నిర్మాణ పనులకు శంఖు స్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సుమారు 2,100 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి భద్రత దృష్ట్యా అన్ని భద్రతా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తును వివిధ కేటగిరిలుగా విభజించి, భద్రత ఏర్పాట్లు చేసామని, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని బాధ్యులుగా నియమించామన్నారు. ముఖ్యమంత్రి బందోబస్తు నిమిత్తం విజయనగరం జిల్లాతో పాటు పార్వతీపురం మన్యం, ఎ.ఎస్.ఆర్, అనకాపల్లి జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బందిని కూడా వినియోగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. హెలి ప్యాడ్, పార్కింగు, కాన్వాయ్, సభాస్థలం, సి.ఎం.ఆర్.ఎక్స్పో, శిలా ఫలాకాల వద్ద బందోబస్తు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులు గురించి ఇప్పటికే సంపూర్ణ అవగాహన కల్పించి, దిశా నిర్ధేశం చేసామన్నారు. అంతేకాకుండా, వాహనాల రాకపోకలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేపట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసే ప్రజల వాహనాలకు వేరు వేరుగా పార్కింగు చేసుకొనే విధంగా పార్కింగు స్థలాలు ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, బందోబస్తు నిమిత్తం ముగ్గురు అదనపు ఎస్పీలు, 9 మంది డిఎస్పీలు, 48 మంది ఇన్స్పెక్టర్లు/ఆర్ఐలు, 136 మంది ఎస్ఐలు/ఆర్.ఎస్.ఐలు, 467మంది ఎఎస్ఐ/హెచ్‌సిలు, 692 మంది కానిస్టేబుళ్లు, 182 మంది మహిళా పోలీసులు, 211మంది హోంగార్డులను, 93 మంది ఆర్మ్డ్ రిజర్వు పోలీసులను, 134 మంది ఎస్టిఎఫ్ పోలీసులతో సుమారు 2,100 మందిని వినియోస్తున్నామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ పలుసార్లు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను ఇతర పోలీసు అధికారులతో సమీక్షించారు. జిల్లా ఎస్పీ వెంట విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు జి.రాంబాబు, ఇ.నర్సింహమూర్తి, భోగాపురం సిఐ విజయనాథ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# వేసవి సెలవుల మొదట్లోనే ఏడుకొండలు కిటకిట

**సర్వదర్శనానికి 24గంటలు**

**తిరుమల, మే1 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు మొదలైన తొలిరోజే సోమవారం కలియుగవైకుంఠం తిరుమల భక్త జనసంద్రంగా మారింది. వారాంతపు రోజులు శని, ఆదివారాలు సోమవారం మే డే సెలవు రావడంతో వెంకన్న దర్శనానికి దేశంలోని అనేక ప్రాంతాలనుంచి భక్తులు భారీగా చేరుకున్నారు. సాధారణ సర్వదర్శనం (టోకెన్ లేని భక్తులు) వైకుంఠమ్ 2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆళ్వారుట్యాంకు వరకు లైన్లు చేరాయి. సోమవారం ఉదయానికి సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయించారు. 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు ఐదుగంటలు సమయం పడుతుంది. సోమవారం సాయంత్రం వరకు 53వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా వెంకన్న దర్శనానంతరం తిరుగుప్రయాణమయ్యే భక్తులు కూడా బస్సుల కోసం నిరీక్షించారు. వచ్చిన బస్సుల్లో వచ్చినట్లే భక్తులు ఎగబడేందుకు పరుగులుతీశారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలో జోరు వాన కురిసింది. ఉదయం నుంచి మేఘావృతమై చల్లటిగాలులు వీయడంతో మద్యాహ్నం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది.

# పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై చెప్పులతో దాడి

## - గడపగడపకు కార్యక్రమంలో ఉద్రిక్తత - అసమ్మతి నేతలు అరెస్టు

**సోమందేపల్లి, మే 01 ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టన గడపగడప కార్యక్రమం సోమందేపల్లిమండలంలో అబాసుపాలైంది. ప్రభుత్వ పనితీరు, కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్దిని ప్రజలకు చేరువ చేయడంలో నాయకుల అవగాహన రాహిత్యంతో అబాసుపాలైంది. సాక్షాత్తు మాజీరాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రస్తుత పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై అసమ్మతి నేతల తీరు వైసీపీ పార్టీకి తీరని రీతిలో నష్టం దాపురించేలా సోమందేపల్లి మండలంలో జరిగిన సంఘటన ప్రత్యక్ష ఉదాహరణ.. వివరాలలోకి వెళితే.. గడపగడప కార్యక్రమం సోమవారం మండలంలోని చాలకూరు పంచాయితీ గుడ్డం నాగేపల్లి, ఈదులబళ్లాపురం పంచాయితీ రేణుకానగర్‌లో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఉదయం 8 : 30 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై పెనుకొండ, హిందూపురం రహదారిలో రేణుకాగనర్ సమీపంలో వెళ్తుండగా వైసీపీ అసమ్మతి వర్గ నాయకుడు ఈదులబళ్లాపురం సర్పంచు కుమారుడు నాగభూషణరెడ్డి, వందలాది మంది తన అనుచరులతో కలిసి శంకర్‌నారాయణ కాన్వాయ్‌ను అడ్డుకోవడం, కారుపై దాడి చేయడం, చెప్పుల వర్షం కురిపించడం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే డౌన్‌డౌన్ చేతకాని ఎమ్మెల్యే, దద్దమ్మ వంటి పరుశ పదజాలంతోనే కాక బాషకు అందని రీతిలో తిట్ల పురానం కురిపిస్తూ కాన్వాయ్‌ను అటకాయించారు. మా గ్రామంలో అడుగు పెట్టడానికి వీల్లేదని, వెనక్కి తిరిగి వెళ్లాలని పెద్ద ఎత్తున మహిళలతో కలిసి గిడవలకు దిగారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్ల గడుస్తున్న సందర్భంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మా గ్రామానికి రావడం ఎంత వరకు సబబు అంటూ గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీసం తారు రోడ్డు లేదని, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యతో కేవలం 20 ఇళ్లు ఉన్న చిన్న గ్రామం కుదేలైపోతోందని నిలదీశారు. ఏమి చేయని ఎమ్మెల్యే మాకెందుకు అంటూ పెద్దఎత్తున నిరసన తెలియజేస్తూ కాన్వాయ్‌కి అడ్డంగా పడుకునాన్నారు. ఈ పరిస్థితుల్లో పోలీసులు ఏమి చేయలేని స్థితిలో ప్రేక్షక పాత్ర వహిస్తూ చేతులెత్తేశారు. ఈ సందర్భంలో అసమ్మతి నేతలప్రతిఘటనను అతికష్టం మీద అధిగమిస్తూ చాలకూరు పంచాయితీ గుడ్డం నాగేపల్లిలో జరిగే గడపగడప కార్యక్రమానికి ఎమ్మెల్యే తరలి వెళ్లారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న పరిస్థితుల్లో పెనుకొండ సిఐ కరుణాకర్ తన సిబ్బందితో రేణుకానగర్ వాసులకు నచ్చజెబుతూ పరిస్థితి సర్దుమనిగేలా చేయడం ఎమ్మెల్యే కార్యక్రమం యదావిధిగా కొనసాగించడానికి ప్రజలను సమాయత్తం చేయడం జరిగింది పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ.. ఎమ్మెల్యే శంకరన్న గడపగడప కార్యక్రమాన్ని అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనంపై చెప్పుల వర్షం కురిపించిన అసమ్మతి నేత నాగభూషణ రెడ్డిని పెనుకొండ సిఐ కరుణాకర్‌రెడ్డి, కియా ఎస్ఐ వెంకటరమణలు ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్టు చేసి సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స తమ అభిమాన నేత శంకరన్నను అవమానించిన నాగభూషణ్‌రెడ్డి తదితరులపై సోమందేపల్లి మండల నాయకులు జడ్పిటిసి డిసి అశోక్, ఎంపిపి వెంకట రత్నం, సోమందేపల్లి ఉపసర్పంచు వేణులు ఆగ్రహం వెల్లబుచ్చుతూ వందలాదిమంది అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఉన్న నాగభూషణ్‌రెడ్డిపై తిరుగుబాటు చేశారు. ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తిని కుర్చిలో కూర్చోపెట్టి రాచమర్యాదలు చేస్తారా అంటూ పోలీసులపై మండి పడ్డారు.



శంకర్‌నారాయణ కాన్వాయ్‌ను అడ్డుకుంటున్న మహిళలు, గ్రామస్తులు

# రాష్ట్రమంతటా ఘనంగా మేడే వేడుకలు

## కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం(మేడే) సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో కర్షకులు, శ్రామికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్ రాజ్‌భవన్ నుంచి ఒక ప్రకటన ద్వారా విడుదల చేసిన తన సందేశంలో అంతర్జాతీయంగా కార్మికులు జరుపుకునే ఉత్సవం మేడే చారిత్రాత్మక స్పూర్తి అన్నారు హక్కుల కోసం, సమన్యాయం కోసం జరిగిన ఉద్యమన్నారు. ఈ స్పూర్తితో కార్మికులు ఐక్యంగా శ్రమిం చాలన్నారు. ఉత్పాదకరంగంలో ఫలితాలు సాధించాలన్నారు. ట్వీటర్ వేదికగా సీఎం జగన్ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. తన సందేశంలో శ్రామిక శక్తిని మించిన ఆస్తిలేదన్నారు. శ్రామికులు భాగస్వామ్యం లేని చోట అభివృద్ధి ఉండదని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రక్తాన్ని స్వేదంగా మార్చి అవరోధాలను అభివృద్ధి మెట్లుగా మలిచే కార్మిక శక్తికి వందన మన్నారు. కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వం కార్మిక పక్షపాత ప్రభుత్వమన్నారు. వారి ప్రయోజనం కోసం అనేక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చింది. రాష్ట్ర అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర అన్నారు. అన్ని రంగాల కారి ్మకులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వరంగ కార్మికులు ప్రభుత్వం అవసరమై డిమాండ్లను పరిష్కరిస్తుందన్నారు.

మేడే సందర్భంగా కార్మి కులకు విపక్షనేత నారా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. మేడే సందర్భంగా సీసీఎం, సీపీఐ. సీపీ ఐఎం ఎల్ తదితర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు, వాటి అనుబంధ కార్మిక సంఘాలు విజయవాడ, విశాఖ, గుంటూరు. ఒంగోలు, రాజమండ్రి. గుంటూరు. కర్నూలు, కడప, తిరుపతి నగరాల్లో ఘనంగా ఉత్సవాలను నిర్వహించాయి. ఆయా నగరాలు, పట్టణా కూడళ్ళలో అరుణ పతాకాలను ఎగురవేసారు.

# ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు సాధించాకే శంకుస్థాపన

## జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**విజయనగరం (భోగాపురం), మే1 (ప్రభాత వార్త) :** భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలికేందుకు జిల్లా ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈ ప్రాంత వాసులకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాజెక్టుకు మే 3న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగసభలో పాల్గొనేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్.పి. దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌లతో కలసి భోగాపురం మండలం సవరవిల్లి వద్ద సోమవారం ఏర్పాట్లు పరిశీలించారు. ఉత్తరాంధ్ర వాసులుగా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం పట్ల తాము ఎంతో ఆనందంగా వున్నట్లు పేర్కొన్నారు. రూ.4,500 కోట్లతో భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేయడంతో సహా, రూ.194 కోట్లతో తారకరామ తీర్థసాగరం పెండింగ్ పనులకు, మత్స్యకార చిరకాల వాంఛ అయిన ఫిషింగ్ జెట్టీ పూసపాటిరేగ మండలం చింతపల్లిలో నిర్మాణానికి రూ.23.74 కోట్లతో సీఎం శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల తరహాలో కాకుండా భోగాపురం ఎయిర్‌పోర్టు భూసేకరణకు సంబంధించి కోర్టుల్లో వున్న వివాదాలన్నీ పరిష్కరించి, అవసరమైన అన్ని అనుమతులూ సాధించాకే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ శంకుస్థాపన చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జిల్లాలోని భోగాపురం మండలంలో జరిపే పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. సవరవిల్లి వద్ద సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంతమంది వచ్చినా సరిపడే రీతిలో బహిరంగసభ వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రెవిన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, రవాణా, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం సభావేదిక జాతీయ రహదారిని ఆనుకొని వున్న కారణంగా ఈ కార్యక్రమం వల్ల జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా నాతవలస నుంచి రాజాపులోవ వరకు 200 మంది పోలీసు సిబ్బందితో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మూవింగ్ పార్టీలను ఏర్పాటు చేస్తామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, జి.ఎం.ఆర్.సంస్థ సిఇఒ మన్మోయ్, ప్రాజెక్టు హెడ్ రామరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చికాగో కార్మికోద్యమ స్ఫూర్తితో 'పదండి ముందుకు పోదాం'

## గుంతకల్లు రైల్వేలో ఘనంగా మేడే

**గుంతకల్లు రైల్వే, మే 01 ప్రభాతవార్త** రైల్వే కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చికాగో కార్మికోద్యమ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో మే డే కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రైల్వే డీజిల్ షెడ్, మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పోరాడితే పోయేది ఏమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప అన్న కారల్ మార్క్స్ నినాదంతో ప్రతి కార్మికుడు తన న్యాయమైన డిమాండ్ సాధనకై యాజమాన్యానికి వ్యతిరేకంగా కదం తొక్కుతూ ముందుకు సాగాలన్నారు. రైల్వేలో ప్రైవేటీకరణను నిరసిస్తూ, నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ద రించాలని, రైల్వేలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న గ్రూప్-డి ఖాళీలను రైల్వే యాజమాన్యం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన యాక్ట్ అప్రెంటిసులను గ్రూప్-డి సబ్‌ఇన్‌స్టిట్యూట్‌లుగా నియమించుకుని రైల్వే రోలింగ్ స్టాక్‌లో వారి నైపుణ్యం వృథా కాకుండా వినియోగించు కోవలాన్నారు. 1928, 1932, 1968, 1974 రైల్వేలో జరిగిన సమ్మెలో అసువులు బాసిన కార్మికుల స్ఫూర్తితో రైల్వేను రక్షించుకోవాలన్నారు. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో ఏడాదిన్నర పాటు స్తంభింప చేసిన కరువు భత్యాన్ని తక్షణం విడుదల చేయాలని, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చికాగో కార్మికోద్యమ పోరాట స్ఫూర్తితో కదం తొక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లోకో మోటివ్ షెడ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ డిఎంఈ మంగాచార్యులు, రైల్వే ఆసుపత్రి డిఎంఐ డాక్టర్ మురళీ మోహన్, లోకో మోటివ్ షెడ్ ఎడిఇఇ జైనూల్ అబిదీన్, ఎడిఎంఇలు, నవీన్‌కుమార్, చక్రధర్‌లు రైల్వే కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయడం విశేషం. కార్యక్రమాల్లో మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌శర్మ, సహాయ కార్యదర్శిలు యస్.మస్తాన్ వలి, కెఎండి గౌస్, జనరల్ ఫోర్ మెన్ యస్.ఎం.బాషాలతోపాటు డీజిల్ షెడ్ మే డే కమిటీకి చెందిన పలువురు సభ్యులు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. ఆయా బ్రాంచిలకు చెందిన యూనియన్ ప్రతినిధులు, నాయకులు, వివిధ కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైల్వే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మే డే సందర్భంగా రక్తదానం చేస్తున్న రైల్వే కార్మికులు



# పరిశుభ్ర తిరుమల స్ఫూర్తిగా నెలలో ఒకరోజు స్వచ్ఛంద శ్రమదానం !

## మీడియాతో కలసి రోడ్లు ఊడ్చిన టిటిడి అధికారులు

తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి: జాతిపిత మహాత్మాగాంధీ "స్వచ్ఛత"కు ఆదర్శంగా నిలిచారని, స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిశుభ్ర తిరుమల స్ఫూర్తిగా తీసుకుని ఇక నుంచి ప్రతి ఉద్యోగి సుందర తిరుమలకు నెలలో ఒకరోజు శ్రమదానం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. భక్తుల సేవే భగవంతుని సేవగా భావించి అంకితభావంతో సేవచేయడం మనముందున్న బాధ్యత అన్నారు. తిరుమలలో పారిశుధ్యం విధులు చేపట్టిన సులభ్ సంస్థ కార్మికులు సమ్మెకు దిగడంతో స్వచ్ఛంద పారిశుధ్యం పనుల్లో రెండవరోజు సోమవారం ఉదయం మూడుగంటలపాటు తిరుమల మీడియాప్రతినిధులతో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి కొండపై ఆలయం పరిసరాలతోబాటు అతిధిగృహాలు, కాటేజీ ప్రాంతాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్లు, శంఖుమిట్టకాటేజీ పరిసరాలు, ఎస్ఎంజిహెచ్, టిబిసి, ఎస్ఎంసి జనరేటర్ ప్రాంతాల్లో రోడ్లను ఊడ్చి పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రంగా తిరుమల విరాజిల్లుతోందని, ఇక్కడ పరిశుభ్రతకు, స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఇంకా రానున్న రోజుల్లో నెలలో ఒకరోజు "సుందర తిరుమల-శుద్ధ తిరుమల"ఆచరించేలా కార్యాచరణ రూపొందించామన్నారు. తిరుమల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో మనకు మనమే ఆదర్శంగా ఉండాలన్నారు. ఇందుకు తిరుమలలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధికారులు, పోలీసుశాఖ, పర్యాటకశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగాలు, మీడియా ప్రతినిధులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొందామని కోరారు. ఒకపై ప్రతినెలా శ్రమదానం కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఆపదసమయంలో భక్తుల సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చేయిచేయి కలిపి పరిస్థితిని చక్కదిద్దిన టిటిడి అధికారులు, సిబ్బంది, శ్రీవారిసేవకులు, మీడియాసిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# గరుడవాహనంపై కల్యాణవేదికకు గోవిందుడు - కన్నులపండువగా పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగాఆవిర్భవించిన తొలినాళ్ళలో భూలోకంలోకి వచ్చి నారాయణపురంలోని పద్మావతిదేవిని వివాహంచేసుకున్న ఘట్టాన్ని తలపిస్తూ మూడురోజులు తిరుమలలో నిర్వహించిన పద్మావతి పరిణయోత్సవాలు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు సాయంత్రం గజరాజరక్షకుడు గోవిందుడు గరుడవాహనాన్ని అధిరోహించి నారాయణగిరి ఉద్యానవనాల్లోని కల్యాణవేదికకు మంగళవాయిద్యాల నడుమ ఉభయదేవేరులతో కలసి



వేంచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేసి ఎదుర్కోలు, పూలబంతుల ఆటలు, కల్యాణఘట్టం, ఆస్థానం, ప్రసాద నివేదన చేశారు. అనంతరం స్వామివారు శ్రీదేవిభూదేవులతో కలసి ఆలయానికి చేరుకున్నారు. ప్రతి ఏటా తిరుమలలో పద్మావతి పరిణయోత్సవాలను వైశాఖమాసంలో నవమి, దశమి, ఏకాదశి ఘడియల్లో ముగిసేలాగా తిరుమల తిరుపతి దేవస్థానం కన్నులపండువగా జరిపిస్తుంది. మూడురోజులు వైభవంగా జరిపిస్తారు. అంతకుముందు ఊంజల్‌మండపంలో ఉభయదేవేరులతో మలయప్ప వయ్యారంగా ఊగి భక్తులను కటాక్షించారు. ఈ వేడుకల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

పరిపాలనను అతి కొద్ది మంది చేతులలోను, శాసన నిర్మాణాన్ని అతి ఎక్కువ మంది చేతులలోను ఉంచరాదు.


- చార్లెస్ ఇ. హ్యాబ్స్

# అమలు చేయలేని చట్టాలెందుకు?

మా నవ జాతిని పట్టిపీడిస్తున్న ధూమపానం, మద్యపానాలను పారద్రోలే విషయంలో పాలకులు ఆరాటమే కానీ పోరాటం త్రికరణశుద్ధిగా లేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలతో దేశవ్యాప్తంగా ఎన్ని కోట్ల కుటుంబాలు చితికిపోతున్నాయో, రోగగ్రస్తులై మంచానికే పరిమితమై కృంగి కృశించి ఎందరో మరణిస్తున్నారు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని మరికొంతకాలం మోసం చేయొచ్చు. కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసి వేధించినవారు ఎందరో చక్రవర్తులు, రాజులు మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. అలాగే ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వారి ఆదరాభిమానాలు పొంది, వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులెందరో ఉన్నారు. మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే, సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నది? తెలుగు రాష్ట్రాల వరకు తీసుకున్నా, మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండవచ్చు. కానీ సారా దొరకని గ్రామం లేదు. చీప్ లిక్కర్ పేరుతో రంగులు కలిపిన సారా అమ్ముకుంటూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుకుంటున్నారు. మద్యం పానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే రెండోది పిశాచి. ఇందులో మరోవాదనకు తావులేదు. మద్యపానాన్ని ఆదాయ దృష్ట్యా నియంత్రించలేకపోతున్నారు. ధూమపానం విషయంలో పాలకులు విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరి తిత్తులకేన్సర్, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువై ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా నూటయాభై కోట్ల మందికిపైగా ధూమ పానంలో మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబం ధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికం. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. ఇటీవల కాలంలో పదిహేనేళ్లలోపు వయసున్న పిల్లలు కూడా దీనికి అలవాటుపడడం ఆందో ళన కలిగించే అంశం. బీడీ, సిగరెట్లు తాగేవారి కంటే వారు వదిలే పొగను పీల్చే పక్కనున్నవారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నదని వైద్యనిపుణులే చెబు తున్నారు.


దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకుపైగా ప్రమాదకర విషవాయువులున్నాయని అవి అనేకరోగాలకు కారణాలవుతున్నాయి. అయితే బీడీపరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకుతెరువు ఇస్తుందనేది కాదనలేని నిజం. అడవుల్లో ఉన్నలక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీరపరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతోవారంతా ఏకమై ఎదురుతిరగడం, వాటికి రాజకీయఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. ఇక బహిరంగప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ పొగాకు ఉత్పత్తుల చట్టం2003 ప్రకారం ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే బహిరంగ ప్రదేశాల్లో ఏమేమి వస్తాయో వివరించడంలో చట్టంలో లోపాలు చోటుచేసుకున్నాయి. అన్నింటికంటే ప్రభుత్వ నోటీసులో బహిరంగ ప్రదేశాల్లో రోడ్లులేకపోవడం పెద్దలోపం కొట్టొచ్చిన్నట్టు కన్పించింది. దీనికితోడు జరిమానాలు విధించే విధంగా చట్టానికిరూపకల్పన చేశారు. అవి చెల్లించకపోతే ఎవరు ఎలాచర్యలు తీసుకుంటారో స్పష్టతలేదు. ఆ డబ్బు ఎక్కడ జమచేయాలో తెలియని పరిస్థితి. అయితే ఈ ఉత్తర్వులు అమలు చేయడం సాధ్యంకాదని అప్పుడే బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాలు తేల్చిచెప్పాయి. ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు గడువును అప్పట్లో పొడిగించుకున్నాయి. చట్టం అయితేచేశారు కానీ అమలుచేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకు పైగా దేశంలో పొగాకువ్యాపారం జరుగుతుందనిఅంచనా. ఇప్పటికీ వేలాది మంది రైతులు పొగాకుపై ఆధారపడి ఉన్నారు. ఒకనాడు పొగాకు సాగును అనేక ప్రోత్సాహాలిచ్చి ప్రభుత్వమే చేయూతనందించింది. పొగాకు రైతుల తోపాటు మరెంతోమంది కూలీలు దానిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉంది. వారికి ముందుగాప్రత్యామ్నాయం చూపించాలి. అవేవీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధిఉంటే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపిపొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను వినియోగాన్ని భూటాన్‌దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు. అంతేకానీ ఆచరణసాధ్యంకానీ, అమలు చేయలేని చట్టాలుచేస్తే నవ్వులపాలుకాక తప్పదు.

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రాండ్ రస్సెల్

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

# ప్రజావాక్కు



### నకిలీ బురద నిజమేనా?

రాష్ట్ర శాసనసభ స్పీకర్‌డిగ్రీ సర్టిఫికెట్‌తోసహా ఇతర సర్టిఫికెట్లు నకిలీవని సమాచార హక్కుచట్టం ద్వారా వాస్తవాలు రాబట్టినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు, మీడియా ముందుకు వచ్చారు. అదే విషయం సోషల్ మీడియాలో విస్తృతంగా ట్రోల్ అవుతోంది. గతంలో ఎన్నడూ ఒకశాసనసభ స్పీకర్‌పై ఇలాంటి ఆరోపణలు రాలేదు. స్పీకర్ స్థానం రాజ్యాంగబద్ధమైనది. పవిత్రమైనది. దీనిపై రాష్ట్ర గవర్నర్ విచారించి తగు చట్టబద్ధమైన చర్యలు తీసుకుని స్పీకర్ స్థానం, గౌరవం కాపాడాలి. తప్పు ఎవరు చేసినా శిక్షార్హులే?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బెట్టింగ్ మాయలో యువత

వేసవి సెలవుల్లో ఐపిఎల్‌తో దేశమంతా క్రికెట్లో ఊగడం అలవాటే. కానీ ఫాంటసీ ఆప్‌ల రూపంలో బెట్టింగ్ భూతానికి యువత బానిస అవుతుంది. సాక్షాత్ క్రికెట్‌ను నడిపే బిసిసిఐయే ఫాంటసీ ఆప్ డ్రీమ్ 11ను స్పాన్సర్‌గా ఎన్నుకోవడం, విచ్చలవిడిగా మితిమీరిన అడ్వర్టయిజ్‌మెంట్స్‌తో యువత తెలియకుండానే వాటి మాయలో పడిపోతున్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఫాంటసీ ఆప్‌లు నిషేధించినప్పటికీ ప్రాక్సీ సెట్టింగ్స్ ఉపయోగించి ఆర్థికంగానే కాక మానసికంగా క్షోభపడుతున్నారు. కొంత మంది యువవత ఈ ఆప్‌ల బారిన పడి అప్పులు చేసి, అవి తీర్చలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మానసికంగా ఎంతో కృంగిపోతున్నారు. చివరకు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే దేశ యువత పెడదారినపడి కుటుంబానికి, సమాజానికిభారంఅయ్యే రోజులు ఎంతో దూరంలో లేవు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని ఫాంటసీ ఆప్స్, బెట్టింగ్‌లను కట్టడి చేయాలి

-దిడ్డి శ్రీకాంత్, జమ్మికుంట్

### మంత్రిగారికి ఎన్నికల భయమా?

రాష్ట్రమంత్రి ధర్మానప్రసాదరావు ప్రతి సందర్భంలో అదీ అధికార కార్యక్రమాల్లో కూడా ఓట్లేయాలంటూ ప్రజలను బెదిరించడం పరిపాటి అయింది. ఎప్పుడో సంవత్సరం తర్వాత జరిగే ఎన్నికలకు మంత్రిగారు ఎందుకు అంత కంగారు పడుతున్నారు? సమావేశాలు పెట్టి గేట్లు వేస్తారు. ఎవరైనా గేటు తీస్తే వారిమీద ప్రతాపం చూపిస్తారు! వలంటీర్లను బెదిరిస్తారు. నేతలకు ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా? ఎన్నికలు అంటే మంత్రిగారికి భయమా? మంత్రులే ఇలా వుంటే పాలన ఎలా ఉంటుందో?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### నూతన సచివాలయం

తెలంగాణ రాష్ట్రానికి అన్ని హంగులతో నూతన సచివాలయం నిర్మించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అభినందనలు. అదే సందర్భంలో అన్నింటిలో వెనుకబడుతున్న ఆంధ్రప్రదేశ్‌కు అక్కడి నేతల నిర్వాకంతో రాజధాని కూడా లేని దుస్థితి నెలకొంది. ఈ దుస్థితికి కేంద్ర పెద్దల బాధ్యతారాహిత్యం కూడా ఒక కారణంగా చెప్పాలి. గతంలో అమరావతి రాజధానిగా ప్రధాని శంకుస్థాపన కార్యక్రమానికి అతిథిగా వచ్చిన కేసిఆర్ అమరావతి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలని ఆశీర్వదించారు. రాజకీయాలు ఎలాఉన్నా బిఆర్‌ఎస్‌పార్టీ అధినేతగా కెసిఆర్‌అమరావతే రాజధానిగా కొనసాగాలన్న తమ పార్టీ విధానాన్ని ప్రకటించి ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్నన చూరగొనాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యాశాఖపై వింత ప్రయోగాలు

విద్యాశాఖపై ప్రభుత్వాలు వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రయోగాలు కూడా కొన్ని ఉండడం బాధాకరం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రాథమిక పాఠశాలలో ప్రజలందరూ కోరుకుంటున్న ఎల్‌కెజి, యూకెజిలతో కూడిన ఇంగ్లీష్‌మీడియం ఎలిమెంటరీ పాఠశాలలో ఎందుకు నెలకొల్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వపాఠశాలలకు పాఠ్యాంశాల్లో, పాఠ్యపుస్తకాల్లో వ్యత్యాసం ఎందుకు కనిపిస్తూ ఉంది? విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో వైయుక్తిక బేధాలు ఉంటాయనే విషయం ఎందుకు మరిచిపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలను ఎందుకు ఇమిటేట్ చేయమంటూ ఉన్నారు. మారుతున్న కాలంతో మనమూ మారాలి. విద్యార్థిని విద్యార్థులు అనునిత్యం స్మార్ట్‌ఫోన్లో ఉపాధ్యాయులతో కాంటాక్ట్ అయ్యేలాంటి చర్యలు చేపట్టాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### వేతనాలు పెంచాలి

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులుగా సేవలందిస్తున్న సపాయి కార్మికుల వేతనాలు పెంచాలి. అలాగే వారు పనులు చేసే క్రమంలో విష పురుగులు కరువొచ్చు లేదా ఏదైనా ప్రమాదం జరగవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని వారికి జీవిత బీమా అందచేయాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. పారిశుధ్య పనులు చేయాలంటేనే చాలా మంది వెనుకాడుతారు. ఆ పనిచేవారికి మాత్రం ఎక్కువ మొత్తంలో వేతనాలు చెల్లించాలి. పారిశుధ్య కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాష్ట్ర విభజన సమస్యలకు పరిష్కారమెప్పుడు?

**విభజన ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కారానికి కేంద్రం పదేళ్ల గడువు విధించింది. ఏడాదిలోపు గడువు తీరిపోతుంది. ఈ లోపు సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పోలవరం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర చర్చ జరపాలి. ఆ చర్చకూడా రాష్ట్ర కేంద్రమైన విజయవాడలోనే జరగాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రత్యేక హోదా రాష్ట్రాభివృద్ధికి కీల కంగా మారింది. విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లపాటు హోదా ఇస్తామంటే, ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని బిజెపికోరింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విద్యాసంస్థలు, ప్రాజెక్టులు ఇలా ఒకటేమిటి నోటికొచ్చినవన్నీ చెప్పింది. దీన్ని రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, వైసిపి ఆహ్వానించాయి.**



కొలనుకొండ శివాజి

రెండువేల పంతొమ్మిది ఎన్నికల తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలు హోదాను పక్కన బడేశాయి. కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడంతో మరలావైసిపి, టిడిపిహోదా ప్రస్తావన ఎత్తుకున్నాయి. దీంతో హోదా వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోణంలో చూడటం లేదు. విభజన ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కారానికి కేంద్రం పదేళ్ల గడువు విధించింది. ఏడాదిలోపు గడువు తీరిపోతుంది. ఈ లోపు సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పోలవరం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర చర్చ జరపాలి. ఆ చర్చకూడా రాష్ట్ర కేంద్రమైన విజయవాడలోనే జరగాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రత్యేక హోదా రాష్ట్రాభివృద్ధికి కీలకంగా మారింది. విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లపాటు హోదా ఇస్తామంటే, ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని బిజెపికోరింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విద్యాసంస్థలు, ప్రాజెక్టులు ఇలా ఒకటేమిటి నోటికొచ్చినవన్నీ చెప్పింది. దీన్ని రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, వైసిపి ఆహ్వానించాయి. 2014లో సిఎంగా ఎన్నికైన చంద్రబాబునాయుడైతే ఏకంగా స్వర్గానికి మెట్టుగా వర్ణించారు. వైసిపి కూడా బిజెపికి వంతపాడింది. కొంతకాలం తరువాత హోదా కాదు ప్యాకేజీ అన్నారు. దీంతో వైసిపి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి ఆందోళనబాట పట్టింది. కేంద్రం హోదా ఇవ్వడం సాధ్యం కాదని ప్రకటించింది. టిడిపి ఆందోళన బాటపట్టింది. ఈ రెండు పార్టీలూ హోదా విషయంలో బిజెపి ఆడమన్నట్లు ఆడాయి. మినహా రాష్ట్రప్రజల అవసరాలు, ఆర్థికస్థితిగతులపై ఒక నిర్ణయాత్మక వ్యవహారం ఏదీ నడపలేదు. రాష్ట్రం ఆర్థికంగా నష్టపోవడంలోనూ, ఇబ్బందిపడటంలోనూ బిజెపికి కీలకపాత్ర ఉందనడంలో ఏమాత్రం సందేహంలేదు. పూర్తిగా రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు బిజెపి ప్రభుత్వానికి ప్రధాని మోడీకి పట్టలేదు. ఏ ఎండకాగొడుగు అన్నట్లు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రాష్ట్రప్రజలను నిలువునా మోసం చేసింది. 2014 మార్చిలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఎపికి ప్రత్యేక హోదా ప్రతిపత్తి ఇవ్వాలని తీర్మానించారు. హోదా అమలు అసాధ్యం కాదని తేల్చేశారు. 2016 సెప్టెంబర్ 8వ తేదీన అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ యుపిఏ ప్రభుత్వంలో మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీలను ఎన్‌డిఏ నెరవేరుస్తుందని ప్రకటించారు. హోదావల్ల ఎంత ఆర్థిక లబ్ధి కలుగుతుందో అంతకు సమానమైన ప్రత్యేక ఆర్థికసాయం ఇవ్వాలని నిర్ణయించినట్లూ తెలిపారు. 2017 మార్చిలో బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ప్రకటించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం అడ్డుపుల్ల వేసింది. 2014 మే ఒకటోతేదీన జరిగిన కేబినెట్లో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు ఆథారిటీని ఏర్పాటు చేశారు. అప్పటి వరకూ జరిగిన ఖర్చును రాష్ట్ర వాటాగా పరిగణించి అప్పటినుండి కేంద్రం నిధులు వెచ్చిస్తుందని పేర్కొన్నారు. 2020-2011 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రాజెక్టువ్యయం 16010కోట్ల రూపాయలుగా ప్రకటించారు. ప్రాజెక్టు వ్యయం ఆయకట్టు అభివృద్ధి, ముంపు బాధితులకు మెరుగైన పరిహారం, తదితరాలన్నీ 203 భూసేకరణ చట్టం ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతాయని నిర్ణయించారు. 2014 లెక్కల ప్రకారం సవరించిన అంచనాలూ పిపిఏకు పంపాలని కేబినెట్లో తీర్మానించారు. దీని ఆధారంగా సుమారు రూ.54 వేల కోట్లకు ప్రాజెక్టు వ్యయం పెరిగింది. అందులో రూ.34వేల కోట్లు పునరావాసం,



పునర్నిర్మాణం కోసమేనని అంచనా వేశారు. 2017 మార్చి 15వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్రం నిధులు ఇవ్వదని నిర్ణయించారు. నాలుగేళ్లకూ కలిపి నాబార్డు నుంచి 23,814 కోట్లు తీసుకునేందుకూ అనుమతిచ్చారు. ఇక్కడే కేంద్రం మెలికి పెట్టింది. అప్పటివరకూ జరిగిన ఇరిగేషన్ కాంపోనెంట్‌ను మాత్రమే కేంద్రం భరిస్తుందని తెలిపింది. పునారావాసం, పునర్మిర్మాణం తమ పరిధిలోలేదని, అది రాష్ట్రం పరిధిలోదేనని చెప్పకనే చెప్పేసింది. ఒకవైపు ముంపునకు గురవుతాయని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన కేంద్రం ఆ ఏడుమండలాల్లో ఎంత మంది ఉన్నారు. ఎంత భూమి ఉంది. ఆర్‌అండ్‌ఆర్‌కు ఎంత ఖర్చవుతుంది అనే అంశాలు తెలియకుండా ఉండదు. అయినా పునరావాసం బాధ్యతనుండి తప్పుకుంది. ఈ ప్రాజెక్టులో అతిపెద్ద ఖర్చుఆర్‌అండ్ ఆర్. దీన్ని అప్పటి టిడిపిగానీ, ఇప్పటి వైసిపిగానీ ప్రశ్నించడం లేదు. జూన్ వస్తే వర్షాల సీజన్ మొదలవుతుంది. పునరావాసం పూర్తి చేయకపోతే వందలాదిమంది మరలా వరద ముంపుబారిన పడాల్సివస్తుంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రానికి కొత్త రైల్వేజోన్ రావాల్సి ఉంది. పునర్విభజన చట్టం 2014 షెడ్యూలు 13, మౌలిక వసతులు(8)లో రైల్వేజోన్ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. ఐదేళ్ల అనంతరం 2019 ఫిబ్రవరి 27వ తేదీన విశాఖ కేంద్రం సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. కీలకమైన వాల్తేర్ డివిజన్‌ను విడదీసి రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ పెడుతున్నట్లు ప్రకటించారు. నూతన జోన్లో గుంతకల్లు గుంటూరు, విజయవాడ డివిజన్లు మాత్రమే ఉంటాయని వెల్లడించారు. వాల్తేరు డివిజన్లో విశాఖపట్నం మాత్రమే ఉంటుంది. అంతుకు మించి ఒక్క అడుగూ ముందుకు పడలేదు. విభజన చట్టంలో పేర్కొన్నఅత్యంత కీలకమైన వాటిల్లో గ్రీన్‌ఫీల్డ్ క్రూడ్ ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమిక్ కాంప్లెక్స్ విభజన చట్టంలో షెడ్యూలు 13లో మౌలిక వసతుల్లో (4)స్పష్టంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక క్రాకర్ యూనిట్ పెట్టాలని నిర్ణయించారు. ఎథెన్, నాఫ్తా, ప్రొఫేస్ గ్యాస్ నిల్వలను ఉపయోగించి దీన్ని నెలకొల్పాలని నిర్ణయించారు. గ్యాస్‌ను రసాయనిక ప్రక్రియలో విభజించి పెట్రో కెమికల్ ఉత్పత్తుల్లా వేర్వేరు అవసరాలకు ఉపయోగిస్తారు. ఇటువంటి వాటిని ప్రపంచవ్యాప్తంగా క్రాకర్ యూనిట్‌గా పిలుస్తున్నారు. రాష్ట్రంలో రూ.32 వేలకోట్లతో ఏడాదికి మిలియన్ మెట్రిక్ టన్నుల కెపాసిటీతో క్రాకర్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, కంపెనీలు, ఉపాధి కల్పనా యూనిట్లు అన్నీ కూడా హక్కుగా రావాల్సి ఉంది. కేంద్రంలో ఉన్న బిజెపి మాత్రం వాటిని రాజకీయ, వ్యాపార కోణంలో చూస్తూ ఇస్తే ఇస్తాం, లేకపోతే లేదు అనిప్రకటిస్తోంది. దీనిపై ఎవరూ ప్రశ్నించడం లేదు. రాష్ట్రానికి రావాల్సిన చట్టపరమైన హక్కులను సాధించుకోవడం పక్కనబెట్టి వైసిపి, టిడిపి బిజెపితో రాజకీయ డ్రామాలాడుతున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో సుమారు 16వేల కోట్ల రూపాయల ఆర్థికలోటు ఉందనిలెక్క తేల్చి యేడాదికికొంత చొప్పున తీరుస్తామని కేంద్ర పాలకులు ప్రకటించారు. ఆచరణలో 2014 నుండి ఇప్పటివరకూ సుమారు నాలుగువేల కోట్లు మించి రాలేదు. రుణమాఫీలు, పెన్షన్లు, విద్యుత్ సంస్థల్లో ఆర్థిక వ్యత్యాసాల సర్దుబాట్లు ఇవన్నీకూడా లోటుకాదనీ ప్రకటించారు. రాజ్‌భవన్, హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణాలకు రూ.ఐదువేల కోట్లు కావాలని కోరితే గుంటూరుకు రూ.500 కోట్లు, విజయవాడకు రూ. 500కోట్లు, అమరావతికి రూ.1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ పద్ధతిలో నిధులు ఇస్తామని చట్టంలో పేర్కొన్నారు. వీటి కింద ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలు, రాయలసీమలో నాలుగు జిల్లాలకు కలిపిజిల్లాకు రూ.50కోట్లు చొప్పునయేడాదికి రూ.350 కోట్లు ఇస్తామని వెల్లడించారు. ఇది చట్టంలో పేర్కొన్నఅంశం ఆచరణలో రూ. 1050కోట్లు ఇచ్చారు. అనంతరం హోదా స్థానంలో ప్యాకేజీ ప్రకటించారు. ఇప్పటికీ రాష్ట్రానికి జీవనాడిగా పేర్కొంటున్న పోలవరానికి సంబంధించి సుమారు రూ.3000 కోట్లు కేంద్రం నుండిరావాల్సిఉంది. అవి పునరావాసం కింద పెట్టినవని, అందువల్ల తాము ఇవ్వలేమనీ కేంద్రం చెబుతోంది. కేంద్రం మంజూరు చేసిన 17 ప్రధాన విద్యాసంస్థలకు సుమారు రూ.9000 కోట్లు రావాల్సి ఉండగా రూ.500కోట్లకు మించి ఇచ్చింది లేదు. కీలకమైన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.1500 కోట్లుఅవసరం ఉందని అంచనా వేస్తే మూడోవంతు కూడా ఇవ్వలేదు. ఉపాధి కల్పనా సంస్థఊసేలేదు. కడప ఉక్కుకర్మాగారం తమ పార్టీ నిర్ణయమని చెప్పిన బిజెపి అనంతరం తప్పుకుంది. దుగరాజపట్నంపోర్టు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించి ఆచరణలో సాధ్యంకాదని తెలిపారు. రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కారమవ్వాలంటే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాల్సి ఉంది. ●

(రచయిత: ఎఐసిసి సభ్యులు)

# పర్యావరణ సమతౌల్యం పెంపొందించాలి

ముఖేష్ వీరంటి

దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో జనావాసం పెరిగిపోవడంతో నివాసయోగ్యం కోసం అనేక ఆహ్లాదకర మొక్కలు, చెట్లు నరుకుతూ ఆకాశ నిర్మాణాలు చేపడుతున్నారు. భూతాపం పెరిగిపోవడంతో అన్ని దేశాలు గగ్గోలుపెడుతున్నాయి. భూతాపాన్ని నిలువరించి పర్యావరణ సమతౌల్యం పెంపొందించడానికి అనేక చట్టాలు చేశారు. ఈ ప్రపంచ జీవవైవిధ్య సదస్సులో ఐక్యరాజ్యసమితి సమావేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. గత దశాబ్దకాలంలో భారత్‌లో పలు అడవులు, చిత్తడి నేలలు అంతరించిపోతున్నాయి. ఉత్తరాఖండ్ వరదలు, కేరళ తుఫాన్లు, జన ఆస్తి నష్టం చవిచూశాం. దీన్ని పరిశీలించిన పర్యావరణ శాస్త్రవేత్తలు దేశంలోని చాలా రాష్ట్రాలను హెచ్చరించడం జరిగింది. పలు రాష్ట్రాలు ఆగమేఘాల మీద హరితహారం, పచ్చదనం కోసం మొక్కలు నాటడం, గ్రీన్ చాలెంజ్ చేయడం జరిగింది. ఇది ఒక శుభ పరిణామమే కానీ వేగంగా ఫలితాలు రావాలనే సంకల్పంతో ప్రజలకు తద్వారా జీవ వైవిధ్యానికి ఉపయోగపడే మొక్కలు పెంచడం లేదు. దాని స్థానంలో జీవ వైవిధ్యాన్ని తుంచే మొక్కలు కోనోకార్పస్ లాంటి విషం వేదజల్లే మొక్కలు విరివిగా పెంచుతున్నారు. వీటివల్ల అనేక అనారోగ్య సమస్యలు పొంచి ఉన్నాయని అంతేకాకుండా మానవాళి వినాశనం హేతు మొక్కలుగా వీటికి పేరు అని, ఇవి రాష్ట్రంలో అనేక నగరాల్లో పెరుగుతున్నాయి. శరవేగంగా అభివృద్ధిలోకి వెళుతూ హరితహారం, గ్రీన్‌ఛాలెంజ్‌లతో ఎదుగుతున్న తెలంగాణలో ప్రతి మున్సిపల్ నగరాల్లో ఈ మొక్కలు దర్శనం ఇస్తున్నాయి. శంఖు రూపంలో పచ్చగా, అందంగా ఆకర్షణీయంగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు లేదా చెట్లు రహదారుల వెంబడి డివైడర్లలో ఎక్కువగా కనిపిస్తుంటాయి. నగరాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధదేశాలు గుబురుగా పెరిగే ఈచెట్లను ఆదరించాయి. భారత్, పాకిస్థాన్, అరబ్, మధ్యప్రాచ్యదేశాల్లో వేడితాపాన్ని తగ్గించడం కోసం ఈమొక్కలను రహదారులు, గార్డెనింగ్, కమ్యూనిటీ అవెన్యూ ప్లాంటేషన్లలో భాగంగా విస్తృతంగా పెంచారు. కోనోకార్పస్ పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు కారణం అవుతోందని వృక్ష పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇవి వేర్లను చాలా లోతుగా దూరంగా వ్యాపింపచేయడంతో భూగర్భజలాలు అంతరించిపోతున్నాయి. అంతేకాకుండా అతి తక్కువస్థాయిలో కార్బన్ డైఆక్సైడ్ పీల్చుకుంటాయి. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యంతో ఉన్నవారు ఈచెట్లగాలి తీసుకున్నా శ్వాసకోశ వ్యాధులు అధికంగావచ్చే ప్రమాదం పొంచిఉంది. ఈ కారణంగా కోనోకార్పస్ మొక్కలపట్ల వ్యతిరేకత ప్రారంభమైనది. కోనోకార్పస్ అమెరికాఖండాల్లోని తీరప్రాంతానికి చెందిన మొక్క. ఇది ప్రధానంగా ఉత్తర అమెరికాలోని ఫ్లోరిడా సముద్ర తీర ప్రాంతంలో పెరిగే మాంగ్రూస్ జాతిమొక్క. వేగంగా, ఎత్తుగా, పచ్చగా పెరుగుతుంది. అరబ్, మధ్యప్రాచ్య దేశాల్లో ఎడారినుంచి వచ్చే దుమ్ము, ఇసుక తుఫాన్లకువేగంగా వీచేవేడి గాలులకు అడ్డుగోడగా పనిచేస్తుందని మొదట్లో ఈ మొక్కలను విస్తృతంగా నాటారు. ఏపుగా ఒక కోన్‌షేప్‌లో పెరుగుతుంది కాబట్టి ఆప్రాంతాలను సందర్శించిన నర్సరీల నిర్వాహకులు, ప్లాంటేషన్ ఎక్స్‌పర్ట్ దీన్ని భారతదేశానికి తీసుకు వచ్చారు. ఇక్కడ ముఖ్యంగా మున్సిపాలిటీలు, అరబ్ ఏరియాల్లో నాటారు. మనప్రాంతానికి చెందిన మొక్కకాదు కాబట్టి ఇది పర్యావరణ సంబంధ దుష్ప్రభావాలను కలిగిస్తుంది. అంతేకాకుండా శ్వాససంబంధ వ్యాధులు, అనేకరకాల ఎలర్జీలకు కోనోకార్పస్ కారణం అవుతుందని ప్రొఫెసర్లు తెలిపారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితవనం నర్సరీల్లో కోనోకార్పస్‌ను పెంచవద్దని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది. వీటిస్థానంలో వేప, గానుగ, ఇతర పూల మొక్కలను పెంచాలని చెప్పారు. ●

# అన్నదాతలను ఆదుకోవాలి

మేకిరి దామోదర్

ప్రకృతి కన్నెర్ర చేసినా, పాలకులు ఉదాసీనత ప్రదర్శించినా నేలతల్లిని, శ్రమను నమ్ముకొని అన్నదాతలు కుటుంబ సమేతంగా రాత్రింబవళ్లు ఆరుగాలం కష్టపడి పంట పండించి భారత జాతికి పట్టెడు అన్నం పెడుతున్నారు. నేడు పంట చేతికి వచ్చే వేళ, అకాల వర్షాలు, వడగండ్ల బీభత్సం మూలంగా రెక్కల కష్టం కళ్లముందే చూస్తుండగానే కొట్టుకుపోతుందని కన్నీరు మున్నీ రై రోధిస్తున్నారు. ఇలా రైతుల పరిస్థితి హృదయ విదారకరంగా మారడంతో వీరు దయనీయస్థితిని అనుభవిస్తున్నారు. దీనికితోడు గత మార్చినెలలో 16నుంచి 21వ తేదీవరకు వడగళ్ల వానలు పెద్దఎత్తున పడ్డాయి. ఆ వేళ ఆయా జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటించి, ఎకరానికి పదివేల రూపాయల సాయం ప్రకటించారు. వారి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ నాడు 1,30,968 మంది రైతులు, 151,645 ఎకరాల విస్తీర్ణంలో పంటను కోల్పోయినట్లు నివేధించారు. రూ.151 కోట్ల విడుదలకు నిర్ణయం తీసుకుంది. ఈ సాయం బాధితులకు పంపిణీ చేయకముందే, మళ్లీ భారీగా వడగళ్ల బీభత్సం సృష్టించడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలా అకాల వర్షాలు వరుసగా కురుస్తూ ప్రకృతి సృష్టించే బీభత్సం అన్నదాతల బతుకులపై దెబ్బ మీద దెబ్బ తీయడంతో మూల్గేనక్కపై తాటిపండులా యే యేడాదికి ఆయేడాది దుర్భరంగా మారడం బాధాకరం. ఈ బీభత్సం వల్ల విరిగిన చెట్ల వలన దారి పొడవునా ఇబ్బందులు, విద్యుత్ స్తంభాలు విరిగి పడడం వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అంతేకాదు భారీవర్షం వలన కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డుల్లో అరకొర వసతుల మూలంగా నీటి ప్రవాహంలో పండించిన ధాన్యం కొట్టుకపోవడం జరిగింది. పిడుగులు పడటంతో మనుషులు, పశువులు చనిపోయారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 27 జిల్లాల్లో విడవకుండా నాలుగు రోజులు ఊహించనిరీతిలో అకాల భారీ వర్షాల విపత్తు నుండి రైతుల పంట ఉత్పత్తులకు రక్షణ కల్పించడం కష్టంగా మారింది. ప్రాథమిక అంచనాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 27 జిల్లాల్లో సుమారు 2,36,184 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులో అత్యధికంగా 1.60 లక్షల ఎకరాల్లో వరిపైర్లకు నష్టం వాటిలినట్లు వ్యవసాయశాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ అకాల వడగళ్ల వర్షబీభత్సంతో దెబ్బతిన్న పంటలు వరి, మిరప, అరటి, మొక్కజొన్న, కూరగాయలు, పెసలు, జొన్న, పొద్దుతిరుగుడు లాంటి పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే మామిడి, నిమ్మ, బొప్పాయి తదితర పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఇదే క్రమంలో పంట నష్టం అత్యధికంగా జరిగిన జిల్లాలు జగిత్యాల, సూర్యాపేట, కరీంనగర్, జనగాం,



పెద్దపల్లి, హనుమకొండ, సిద్దిపేట, మహబూబ్‌బాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధికంగా, మిగతా జిల్లాల్లో కూడా ఇదే మేర పంటనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇలా ప్రాథమికంగా తేలడంతో ప్రభుత్వం సమగ్ర సర్వే చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ఈ యాసంగి సీజన్లోనే అకాల వర్షాలతో రైతులు పంటనష్టం పోవడం రెండోసారి కావడంతో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం సాయం అందించాలి. కమిటీలు, సర్వేలు, నివేదికల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలి. పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి. ఈ నష్టపరిహారం అన్నదాతల కష్టానికి, నష్టానికి పూర్తిస్థాయి లబ్ధి చేకూర్చనప్పటికీ, వారికి కష్టకాలంలో కొంతమేరకు అండగా మేమున్నామనే ధైర్యం ఇచ్చినట్లుగా ఉంటుందని ప్రభుత్వాలు భావించాలి. రైతులు నష్టపోయారు అంటే? ఆ ప్రభావం అన్ని వ్యవస్థలపై, అన్ని వర్గాలపై పడుతుందనేది కాదనలేని నిజం. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రతి యేటా ఇలా అన్నదాతలు శ్రమకోర్చి పండించిన పంటను అకాలవర్షాలు నట్టేట ముంచడంతో అప్పులు తీర్చకోలేక, ఆర్థికభారం మోయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న దారుణాలు చూస్తున్నాం. ఈ రైతు ఆత్మహత్యలను ఇన్నాళ్ల స్వాతంత్ర్య పాలనలో కూడా ఆపలేమా? దీనికి పాలకుల విధానాల లోపం లేదా ఏదిఏమైనా ముందస్తు ప్రణాళికలు, సహాయక చర్యలతో వీరిని ఆదుకోవాల్సిన విధానాలను ప్రభుత్వాలు మెరుగుపరుచుకోవాలి. వారికి భరోసా కల్పించాలి. ఇలా ప్రకృతి విపత్తుల నుండి అన్నదాతలను ఆదుకోవడానికి ఉద్దేశించిన పంటల బీమా పథకం ఏ దశలోనూ రైతాంగానికి బీమా ఇవ్వలేని పరిస్థితులను ప్రభుత్వం సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాల్లో ప్రకృతి బీభత్సాల మూలంగా పంట నష్టపోయిన వారికి బీమా రూపంలో తక్షణ సాయం అందిస్తున్న విధానాలను అమలు చేయాలి. పంటల బీమా, మద్దతుధర లాంటికీలక అంశాలపై స్వామినాథన్ మేలిమి సిఫారసులకు ఇకనైనా కార్యరూపం దాల్చాలి. అన్న దాతలు ఏ దశలోనూ నష్టపోకుండా జాతీయ రక్షణ చట్టాన్ని కేంద్రం రూపొందించాలి. పంట నష్టం అంచనాలకు ఉండే పరిమితులైన 33శాతం దెబ్బతింటేనే పరిహారం, నెలల వ్యవధిలోరెండుసార్లు పంటనష్టానికి గురైతే ఒక్కసారి మాత్రమే పరిహారమిచ్చేలా ఉన్న నిబంధనలు సవరించాలి. అన్నదాత భద్రతే ఈ దేశ ఆహార భద్రత అనేలా పాలనసాగాలి. నేడు మనరాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన అన్నదాతలు ఆందోళన చెందవద్దు. ప్రభుత్వంఅండగా ఉంటుందనే ప్రకటనలతో ఓదార్చడం కాకుండా వెంటనే క్షేత్రస్థాయిలో నష్టం జరిగి వడగండ్ల వరుస బీభత్సాలను అంచనా వేసి అన్నదాతలు అందరికీ తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికా రుల వైఫల్యం లేకుండా పారదర్శకంగా నష్టపోయిన ప్రతి అన్న దాతకు నష్టపరిహారం అందించేలా యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టాలి. అన్నదాతలకు భరోసా కల్పించి పాలకులు వారి రుణం తీర్చుకోవాలి. అన్నదాతల భద్రత అంటే అది మన భద్రత అని భావించాలి. ●

# అంగరంగ వైభవంగా దేవదేవుని కళ్యాణం

- జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ ఆధ్వర్యంలో
- పోటెత్తిన భక్త జనం

⏭ వివరాలు 7లో..




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త






# సత్యదేవునికీ కళ్యాణ శోభ



- విద్యుత్ వెలుగులతో రత్నగిరి
- అన్నవరం దేవస్థానంలో విస్తృత ఏర్పాట్లు

**అన్నవరం మే1 ప్రభాతవార్త :** అన్నవరం క్షేత్రం సత్యదేవుని కళ్యాణ శోభతో కాంతులీనుతోంది.ప్రతీ ఏటా వైశాఖ శుద్ధ దశమి నుంచి బహుళ పాద్యమి వరకూ (పాంచాహ్నిక) కల్యాణోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీఅనంతలక్ష్మి సత్యదేవుల దివ్యకళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభం కావడంతో భక్తుల తాకిడి కూడా బాగా పెరింగిది.ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 4 గంటలకు అనివేటి మండపం లో స్వామివారిని పెండ్లి కుమారునిగా ,అమ్మవారిని పెండ్లి కుమార్తె గా అలంకరించారు. అనంతరం అమ్మవారు, స్వామివారి యొక్క పెళ్లి చూపులు, పెండ్లి మాటలు శ్రీ సీతారాములు పెండ్లి పెద్దలుగా వంటి ప్రక్రియను ఎదురు సన్నాహ మహొత్సవంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. రాత్రి 9.30 నిమిషాలకు వార్షిక కల్యాణ వేదిక వద్ద సత్యదేవుని దివ్య కల్యాణం కన్నుల పండువగా జరిగింది.రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యన్నారాయణ స్వామివారి కి పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామి కల్యాణం జరిపించడానికి రాష్ట్రములో వివిధ దేవాలయాలు నుండి వేద పండితులు హాజరయ్యారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

⏭ తరువాయి 6లో..

# కార్మిక, శ్రామిక వర్గాల అభిమాన ధనం మా సొంతం

## మే డే సదస్సులో జక్కంపూడి విజయలక్ష్మి

**రాజమహేంద్రవరం సిటీ, మే 1, ప్రభాతవార్త :**

పేద, కార్మిక, శ్రామిక వర్గాలు చూపించే అభిమానం అనే ధనం కోట్ల కొద్ది తమ కుటుంబం వద్ద ఉందని, ఆ అభిమాన ధనాన్ని ఎప్పటికీ అపురూపంగా కాపాడుకుంటామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. మేడే వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కంబాల చెరువు సెంటర్ లోని మాజీ మంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహన్రావు విగ్రహానికి జక్కంపూడి విజయలక్ష్మి, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబులెన్స్ ర్యాలీని జక్కంపూడి విజయలక్ష్మి ప్రారంభించారు పార్టీ పతాకాన్ని విజయలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం అంబులెన్సులు, ఆటోలు ర్యాలీగా సంహిత కన్వెన్షన్ సెంటర్కు చేరుకున్నాయి.

⏭ తరువాయి 6లో..





# మదనగోపాలుని ఆలయంలో ప్రతిష్ఠ వేడుకలు

- వేదోక్తంగా అగ్నిప్రణయనం, క్షిరాధివాసం

**అనపర్తి , మే 1, ప్రభాత వార్త :** అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి వార్ల దివ్య ఆలయ జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ కార్యక్రమములో భాగంగా 3వ రోజు సోమవారం విశేష పూజ కార్యక్రమాలు జరిపించారు. వైఖానస ఆగమ విధానంలో తిరుపతికి చెందిన ప్రొఫెసర్ వేదాంతం విష్ణు భట్టాచార్యులు ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహం, ఉక్త హెూమం, నవ కలశ ఆరాధన , అధివాస హెూమం,

⏭ తరువాయి 6లో..

# భావనారాయణ స్వామి కళ్యాణం.. కమనీయం... రమణీయం

## గోవింద నామ స్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం

**కాకినాడ బ్యూరో ,మే1(ప్రభాతవార్త) :** సర్పవరం క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి వార్షిక కళ్యాణ మహెూత్సవం ఎంతో కమనీయంగా నిర్వహించారు. 108 వైష్ణవ క్షేత్రం లో రెండవ క్షేత్రంగా అతి పురాతన ప్రాచీన దేవాలయం గా భక్తులతో పూజలందుకుంటున్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీభావనారాయణ స్వామి కళ్యాణం వైశాఖ మాసంలో శుద్ధ ఏకాదశి పర్వదినాన అయ్యవారికి అమ్మవారికి నిర్వహించే కళ్యాణనికి స్థానిక శాసనసభ్యు లు కురసాల కన్నబాబు కుటుంబ సమేతంగా విచ్చేసి కళ్యాణాన్ని వీక్షించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, కళ్యాణ దండలు, మంగళ వాయిద్యాలు తోఎంతో ఆధ్యాత్మికతను సంతరించుకుంది. ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని మాడ విధులలో విశేషమైన ఊరేగింపు తో పెండ్లి మండపానికి తీసుకువచ్చారు. ఆలయ చైర్మన్ నారాయణరావు సతీసమేతంగా పూజలను నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారులు పెద్దింటి వెంకటాచార్యులు, కిరణ్ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణ వేడుకలను నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబు



- తరువాయి 2లో..




# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఎ++ గుర్తింపు

**గండేపల్లి మే1 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య క్యాంపస్ నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ కు నాక్ - ఎ++ గుర్తింపు లభించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ కళాశాలలో గల ల్యాబ్,లైబ్రరీ,ఉపాధ్యాయ, ఉపాద్యాయేతర సిబ్బంది మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించిన త్రిసభ్య బృందం సిఫారసు మేరకు తమ ఆదిత్య

⏭ తరువాయి 6లో..

# తుని కేసుపై కోర్టు తీర్పు అభినందనీయం

- నల్లా పవన్



⏭ వివరాలు 2లో..

# అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చిక్కాలకు ఘనసత్కారం

## అడబాల సేవలు అభినందనీయం : ఎమ్మెల్సీ చిక్కాల

**కాకినాడ బ్యూరో ,మే1(ప్రభాతవార్త):** బోటు క్లబ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడబాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అడబాల రత్న ప్రసాదరావు అధ్వర్యంలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన

⏭ తరువాయి 6లో..



# వడ్లన్నీ వర్షార్పణం... లబోదిబోమంటున్న రైతాంగం

**అయినవిల్లి,మే 1 ( ప్రభాత వార్త ) :** రైతన్నకు ఎప్పుడు కష్టాలే..పండించిన పంట అమ్మేవరకు నిత్యం ఆందోళనే..కావాల్సిన సమయంలో వర్షాలు పడవు..అమ్మేవేళ గిట్టుబాటు ధర ఉండదు..అన్ని ఉన్నాయి అనుకునే సమయంలో అకాల వర్షాలు రైతన్న లకు కన్నీరు పెట్టిస్తాయి. అకాల వర్షం అన్నదాతల ఉసురుతీస్తోంది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే తరుణంలో తడిసి ముద్దైపోయింది. తాజాగా అదే జరిగింది.అయినవిల్లి మండలంలో సోమవారం ఉదయం కురిసిన వర్షానికి చాలాచోట్ల ధాన్యం తడిసిపోయింది. అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండల వ్యాప్తంగా చాలాచోట్ల వరికోతలు పూర్తై కల్లాల్లో ధాన్యం ఉన్నాయి. కొన్నిచోట్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు.ఆరబోసిన వరి, మొక్కజొన్న వర్షానికి నానిపోయింది. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు తడిచిపోయాయి. కల్లాల్లో రైతులు ఆరబోసుకున్న ధాన్యం కురిసిన వర్షానికి తడిసిపోయింది. ఈదురుగాలతో కూడిన వర్షం కురవడంతో పొలాల్లో వడ్లు రాలిపో యాయి. ఈదురుగాలుల ధాటికి వరిచేలు



- మిగతా 6లో..

# సత్యదేవునికి కల్యాణ శోభ

వారం రోజులు పాటు జరగనున్న స్వామి కల్యాణం ఉత్సవాలు.. వైదిక,ఆగమ, శాస్త్రం ప్రకారం సత్యదేవుని కళ్యాణోత్సవాలు జరుగుతున్నాయి. స్వామి కల్యాణం తిలకించేందుకు భారీగా తరలి వచ్చా రు భక్తులు. భక్తులు కు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ప్రత్తిపాడు సిఐ కిశోర బాబు ,అన్నవరం ఎస్సై శోభన్ బాబు.సుమారు 300 పైగా పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాదు, ఆలయ ఈఓ చంద్ర శేఖర్ ఆజాద్. ఆలయ ప్రధాన అర్చకులు కోట శ్రీను,వేదపండితులు వ్రతపుహితులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగి ంది.

## కార్మిక, శ్రామిక వర్గాల అభిమాన ధనం మా సొంతం

ఈ సందర్భంగా సంహిత కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్మిక సదస్సులో విజయలక్ష్మి మాట్లాడారు. కార్మికులకు శ్రామికులకు మే డే శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, వైసీపీ నాయకులు నరవ గోపాలకృష్ణ, లంక సత్యనారాయణ, బొంత శ్రీహరి, కరుణామయుడు బోసు, కోటయ్య, మేడి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## భావనారాయణ స్వామి కళ్యాణం..కమనీయం...రమణీయం

ఆదేశాల మేరకు ఆలయ విశిష్టతను నలువైపులా చాటి చెప్పే దిశగా ఆలయ కమిటీ పని చేస్తుందని ఆలయ చైర్మన్ పుల్లా నారాయణరావు తెలిపారు .ఆలయ కార్యనిర్వాహణాధికారి జొన్నాడ భీమశంకరరావు కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. జై శ్రీమన్నారాయణ జై శ్రీ భావనారాయణ గోవిందా.. గోవిందా అంటూ భక్తులు ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది. వైసిపి నాయకులు, పుల్లాచందర్రావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల చందు నేతృత్వంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ పుల్ల ప్రభాకర రావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, పంచాయతీ వార్డు సభ్యులు జోకా సత్యనారాయణ, వానపల్లి వీరబాబు, పుల్లా నూకరత్న స్వాములు, ఘంటసాల లావణ్య,పుల్లా చక్రధర్,వైసిపి నాయకులు పుల్లా కోటేష్,పుల్లా ధర్మరాజు,పుల్లా శ్రీను, ఘంటసాల సతీష్, బద్రి,ఎల్. వీరభద్ర రాజు, నాగేంద్ర, మానేపల్లి సుధీర్ , దేవస్థానం సిబ్బంది కుమార్, అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మదనగోపాలుని ఆలయంలో ప్రతిష్ట వేడుకలు

క్షిరాదివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు ప్రధాన కర్తలుగా పాల్గొన్నారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్లు, దేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు, మండపారాధన జరిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి శ్రీమతి విజయమణి, వ్యాపారవేత్త సత్తి శ్రీనివాసరెడ్డి శ్రీమతి రమ, సత్తి బ్రహ్మారెడ్డి శ్రీమతి గంగా పార్వతి, తాడి సత్తిరెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి, తాడి వీర వెంకటరెడ్డి శ్రీమతి కమల, సత్తి వెంకటరెడ్డి శ్రీమతి వీర అనంతలక్ష్మి, ఆలయ చైర్మన్ తమలంపూడి ఆదిరెడ్డి శ్రీమతి వీరయ్యమ్మ, పిఎసిఎస్ డైరెక్టర్ సత్తి అమ్మిరెడ్డి దొరబాబు, ఎంపిటిసి సత్తి కనకారెడ్డి , ఎంపిపి అంసూరి సూర్యనారాయణ, దొరబాబు, గ్రామ కన్వీనర్ మండ స్వామి చంద్రారెడ్డి చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఎ++ గుర్తింపు




ఇంజనీరింగ్ కళాశాలకు 3.60 స్కోర్ తో "నాక్ ఎంఎ" గుర్తింపు లభించినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. భారతదేశంలోని విద్యాసంస్థల, యూనివర్సిటీ ల యొక్క క్వాలిటీ స్టేటస్,కరిక్యులం, టీచింగ్,లెర్నింగ్,ప్రాసెస్,ఫ్యాకల్టీ రీసర్చ్ కళాశాల మౌలిక వసతుల ఆర్థిక వనరులు తదితర అంశాలకు ప్రాధాన్యత క్రమంలో ప్రమాణాలుగా తీసుకొని ఈ గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.శ్రీనివాస్ రెడ్డి, డీన్ లు డాక్టర్ ఎస్.రమాశ్రీ, డా.జి.సురేష్, డాక్టర్ కె.వి.ఎస్.రామచంద్ర మూర్తి,డాక్టర్ టి. నరేంద్రుడు, ప్రొ. జె. పవన్,ప్రొ. జె.డి. వెంకటేష్ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం జెండాను ఆవిష్కరణ చేసిన నల్లమిల్లి



**అనపర్తి, మే 1, ప్రభాతవార్త :** అనపర్తి దేవి చౌక్ సెంటర్ లో "అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం" (మే డే) సందర్భంగా టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జెండాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఆవిష్కరించారు. కార్మికులకు టిడిపై ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండేదని అయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా టి ఎన్ టి యు సి సాంస్కృతిక విభాగ అధ్యక్షులు దేవాదానరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు బాబురావు, తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బాసి, అనపర్తి నియోజకవర్గ ఐ టిడిపి ఛాంపియన్ సత్యనారాయణరెడ్డి,తూర్పుగోదావరి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సత్యనారాయణచౌదరి, శ్రీనివాస్ చౌదరి,ఆదినారాయణరెడ్డి, రామకృష్ణ,సత్యనారాయణ,మార్కె%శీ%డేయులు, ఎటిఎం, బాలు, నాయకులు పాల్గొన్నారు.

# తుని కేసుపై కోర్టు తీర్పు అభినందనీయం : నల్లా పవన్

**అమలాపురం టౌన్, మే 01 ప్రభాతవార్త :** తుని రైలు దహనం కేసులో విజయవాడ రైల్వే కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. రైలు దహనం కేసును కొట్టివేస్తూ సోమవారం తీర్పు వెల్లడించింది. కాపు రిజర్వేషన్ పోరాట ఉద్యమంలో భాగంగా 2016 జనవరి 31న తునిలో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం నేతృత్వంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు తెలుగు రాష్ట్రాలకు చెందిన కాపు నేతలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభ జరిగిన అనంతరం అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో రైల్వే స్టేషన్ వద్ద ఉన్న రత్నాచల్ ఎక్స్ప్రెస్‌ను ఆందోళన కారులు దహనం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం, ప్రస్తుత మంత్రి దాడిశెట్టి రాజా, అమలాపురం కి చెందిన నల్లా విష్ణు, నటుడు జీవి , కల్వకొలను తాతాజీ తో పాటు మొత్తం 41 మందిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు విచారణ రైల్వే కోర్టులో జరుగుతుంది. ఇప్పటికే వాదనలు విన్న రైల్వే కోర్టు తీర్పును మే1కి వాయిదా వేసింది. కేసు విచారణలో భాగంగా సోమవారం కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంతోపాటు పలువురు రైల్వే కోర్టుకు చేరుకున్నారు. అనంతరం రైల్వే కోర్టు కేసును కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 24మంది సాక్షుల్లో 20 మందిని విచారించిన కోర్టు అనంతరం కేసును కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ కోర్టు తీర్పు స్వాగతిస్తున్నామని అన్నారు. కోర్టు తీర్పు అభినందనీయం అన్నారు.

**కేసు కొట్టివేత పై హర్షం..**

తుని రైలు దహనం కేసును విజయవాడ రైల్వే కోర్టు కొట్టి వేయడం పట్ల డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపునాడు అధ్యక్షులు అబ్బిరెడ్డి సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆర్థికంగా, విద్య ఉద్యోగ పరంగా వెనుకబడివున్న కాపులను బీసిల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆనాడు జరిగిన ఉద్యమంలో అన్యాయం గా ఇరికించిన నాయకులకు రైల్వే కోర్టు న్యాయం చేసిందని ఆయన అన్నారు. ఈ కేసు బాధితులకు చట్ట ప్రకారం న్యాయం జరగటం పట్ల సురేష్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా లోక పావని వాసవీకన్యక పరమేశ్వరి జయంతి వేడుకలు



**పి.గన్నవరం మే 1 (ప్రభాతవార్త) :** శాంతి, అహింస, స్త్రీల ఆత్మ గౌరవ విలువ, దేశభక్తి, త్యాగం లోకానికి చాటిచెప్పిన మంగళ స్వరూపిణి, లోకపావని శ్రీ వాసవీ కన్యక పరమేశ్వరి జయంతి శుభసందర్భంగా పి.గన్నవరం మండలంలోని పలు గ్రామాల్లో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో మహిళలచే వాసవీ అమ్మవారికి షోడశోపచారాలతో అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, అన్నసమారాధనలు, గ్రామోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పి.గన్నవరం, ముంగండ, ఊడిమూడి, మానేపల్లి గ్రామాల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. ముంగండలో గ్రామోత్సవంలో బాగంగా సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంలో అమ్మవారి చిత్ర పటాన్ని వుంచి, మంగళ వాయిద్యాలతో, బాణాసంచాలతో, మహిళలు వాసవీ గేయాలు ఆలపిస్తూ... వాసవీ అమ్మవారికి ఇంటింటా హారతులిస్తూ... భక్తి శ్రద్ధలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంఘ కోశాధికారి కంచర్ల కృష్ణ మోహన్, పి.గన్నవరం మండల ఆర్యవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షుడు పెంటపాటి శ్రీనివాసు, ముంగండ సంఘ గౌరవాధ్యక్షుడు బొడ్డు వెంకట సతీష్, సొసైటీ అధ్యక్షుడు బొడ్డు వెంకట సురేష్, సంఘ అధ్యక్షుడు జల్లూరి నాగేశ్వర గుప్త, ఉపాధ్యక్షుడు కేదారిశెట్టి ప్రకాష్ రావు, కార్యధర్శి బొడ్డు సురేంద్ర, ట్రెజరర్ అప్పన సుబ్రహ్మణ్యం, జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బొడ్డు సునీత, జిల్లా డైరక్టర్లు బొడ్డు గోపాలకృష్ణ, జల్లూరి సాయి కృష్ణ, వర్తకసంఘం అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు, కార్యధర్శి జల్లూరి సూర్యనారాయణ మూర్తి, మంథా జోగేశ్వరరావు, మామిడి కుదురు మండల సంఘ సెక్రటరీ ఎన్ మాణిక్యం, మానేపల్లి గ్రామ సంఘ అధ్యక్షులు గెల్లిమధు, సెక్రటరీ లక్కింశెట్టి మణికంత, మురళి , నానాజీ, శిరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్‌లో కార్మిక హక్కులపై అవగానా సదస్సు



**అమలాపురం,మే1,ప్రభాతవార్త :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం కిమ్స్ హాస్పిటల్ లో అసిస్టెంట్ లేబర్ కమీషనర్ నాగలక్ష్మి,లేబర్ ఆఫీసర్ మహేష్ లచే కార్మిక హక్కుల అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ ఈ-శ్రమ్ లో ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానం గురించి దాని వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఆధార్తో అన్ని సేవలను అనుసంధానం చేయడం వల్ల ఏ విధంగా అయితే మనకు ప్రభుత్వ పథకాలు పొందే అవకాశం ఉందో అదే విధంగా వివిధ వృత్తులు చేసుకొనే వారు, అసంఘటిత కార్మికులు ఈ -శ్రమ్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ పథకాల వలన కలిగే ప్రయోజనాలను పొందవచ్చన్నారు.ప్రొవిడెంట్ ఫండ్,ఇ.ఎస్.ఐ. లబ్ధి దారులు ఈ-శ్రమ్ లో రిజిస్ట్రేషన్ చేయవలసిన అవసరం లేదని తెలిపారు.అసిస్టెంట్ లేబర్ కమీషనర్ నాగలక్ష్మి మాట్లాడుతూ కార్మిక శాఖ పనితీరును,కార్మికుల హక్కుల పరిరక్షణకు కార్మిక న్యాయస్థానాల ద్వారా వారు చేస్తున్న కృషిని వివరించారు. కిమ్స్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు, ఎం.డి.రవి కిరణ్ వర్మ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కిమ్స్ సిబ్బందికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ వనరుల విభాగ జనరల్ మేనేజర్ రాధా మనోహర్ పరువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీగా మీరు చేస్తున్న సేవలు అభినందనీయం: నీరుకొండ



**సీతానగరం మే 1 ప్రభాతవార్త :** సంఘ వ్యతిరేక శక్తులను పెడదారి పడుతున్న యువతను సక్రమ మార్గంలో నడిచే విధంగా ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్న జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్నానని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. సీతానగరం గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఎస్పీ గా వచ్చిన నాటి నుంచి శాంతిభద్రత అదుపులోకి వచ్చాయని, అసాంఘిక కార్యకలాపాలు చేపట్టాలనుకునే వారి వెన్నులో వెనుక పుడుతుందని, యువత పెడదారి పట్టే కార్యక్రమాల పట్ల అప్రమత్తం చేసి అనేక కుటుంబాలు వీధిని పడకుండా మీరు తీసుకుంటున్న చర్యలు, కోనసీమ అల్లర్ల సమయంలో మీ సమయస్ఫూర్తి అభినందనీయమని అన్నారు. శాంతిభద్రతల విషయంలో జిల్లాలో వచ్చిన మార్పులు ప్రజలు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇదే విధంగా తూర్పుగోదావరి జిల్లాలో శాంతిభద్రతలు కొనసాగించాలని సాంస్కృతిక రాజధానిగా జిల్లాకు ఉన్న పేరును ఇనుముడింప చేస్తున్నందుకు ఎస్పీ సుదీర్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని వీరన్న చౌదరి అన్నారు.

## నవోదయ విద్యార్థిని ఇస్రోలో 15 రోజుల శిక్షణకు ఎంపిక



**యానాం మే 1,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ద్వారా విద్యార్థులకు అంతరిక్ష టెక్నాలజీ గూర్చి అవగాహన కల్పించే నిమిత్తం యువిక (యువవిజ్ఞానికేంద్రం) ద్వారా యానాం మెట్టకురు జవహర్ నవోదయ విద్యాలయ పదవ తరగతి విద్యార్థిని నాగసూరి జ్ఞానశ్రీ ఎంపికయ్యిందని సోమవారం ప్రిన్సిపాల్ టివిఎస్ ప్రకాశరావు ప్రకటనలో తెలిపారు. యువ విజ్ఞాని కేంద్రం ద్వారా మే 15నుంచి 26వ తేదీవరకు స్పేస్ టెక్నాలజీ గూర్చి దేశంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి గాను ఆన్లైన్ క్విజ్ పోటీలను నిర్వహించగా అందులో 350 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. దానిలో నాగసూరి జ్ఞానశ్రీ విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ తిరువనంతపురంకు ఎంపికకావడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జ్ఞానశ్రీకి ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత ప్రయాణ, భోజనవసతి, కోర్సు సామాగ్రితో పాటు ప్రఖ్యాతిగాంచిన శాస్త్రవేత్తలచే 15 రోజుల పాటు ఉచితశిక్షణ ఇస్తారన్నారు. దేశం వ్యాప్తంగా ఎంపికైన విద్యార్థుల్లో దక్షిణభారతదేశంలోని అన్ని నవోదయ విద్యాలయాలనుంచి 6గురు విద్యార్థులు ఎంపికయ్యారని వారిలో జ్ఞానశ్రీ ఒకరు కావడం మంచి పరిణామం అని అన్నారు . ఈ సందర్భంగా విద్యార్థినిని పలువురు అభినందించారు.

## వడ్లన్నీ వర్షార్పణం... లబోదిబోమంటున్న రైతాంగం

నేలకొరిగాయి.పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించి ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ధాన్యం మొత్తం నీటిపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం ఆరబెట్టడానికి అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు వాపోయారు. టార్పాలిన్ కవర్లు కప్పినా ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈదురుగాలులతో టార్పాలిన్ కవర్ లేచిపోయి ధాన్యం మొత్తం తడిచిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. ఈదురు గాలులతో మండల వ్యాప్తంగా వరి చేను నేలకొరగడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తీరా చేతికొచ్చాక వర్షార్పణం అవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, అకాల వర్షాలు రైతన్నలను నిండా ముంచుతున్నాయి. సోమవారం ఉదయం సుమారు నాలుగు గంటలసేపు కురిసిన వర్షానికి పోతుకుర్రు, అయినవిల్లి,నేదునూరు,మడుపల్లి, వెలువలపల్లి,విలస,సిరిపల్లి కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా ధాన్యం కొనుగోలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా, కొనుగోళ్లు ఆలస్యం అవుతుండటంతో కల్లాల్లోనే ధాన్యం కుప్పలు కుప్పలుగా పేరుకుపోయింది. తడిసిన ధాన్యం రంగు మారుతోంది. తేమ ఎక్కువగా ఉన్న చోట మొలకలు వస్తున్నాయి. నిబంధనలు సడలించి ప్రభుత్వం ధాన్యం కొనకపోతే రైతులు మరింత నష్టపోనున్నారు.

## అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చిక్కాలకు ఘనసత్కారం...

వస్త్రాలును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో చిక్కాల మాట్లాడుతూ సమాజంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అడబాల సేవలు ఎంతో అభినందనీయం అన్నారు. సమాజంలో వృద్ధులు గౌరవప్రదంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించేందుకు అనువైన వాతావరణం ఉండాలన్నారు. కానీ నేడు ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేసే పరిస్థితి నెలకొందన్నారు. అందుచేత ఏమైనా స్థిర, చర ఆస్తులు ఉంటే తమ తదనంతరం చెందే విధంగా వీలునామా రాయాలి గాని ముందుగానే వారికి ఆస్తులు ఇవ్వరాదని అన్నారు. గత 28 సంవత్సరాలుగా వృద్ధులకు ఎండాకాలంలో పాదరక్షలు, వర్షాకాలంలో గొడుగులు, శీతాకాలంలో దుప్పట్లు పంపిణీతో పాటు నిరంతరం వారికి నూతన వస్త్రాలు సమకూరుస్తున్న అడబాల సేవలు ప్రశంసనీయమన్నారు. . ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రవిశంకర్ పట్నాయక్, రాజా, ఉంగరాల వెంకటేశ్వరరావు, ఓం నమశ్శివాయ, రేలంగి బాపిరాజు, పార్థసారథి, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి వ్యవసాయ అధికారి గాంధీ



**శంకవరం మే 1 ప్రభాతవార్త :** రానున్న మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి పి గాంధీ సూచించారు.అరేంపుడి అన్నవరంలో రైతులతో కోసిన వరి పంటను పరిశీలించి సూచనలు ఇచ్చారు.మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి రైతులు వరి కోతలు వాయిదా వేయాలని, పొలంలో నీరు నిల్వ లేకుండా చూడాలని,వాలిన పంటను నిల దొక్కెలా చేయాలని తెలిపారు.కోసిన పనలను గట్లపై వేసి అటు ఇటు తిరగేసి 5శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి అని వివరించారు. వ్యవసాయ సహాయకులు మణికంఠ,రజాక్,రైతులు పాల్గొన్నారు.

## లక్షరూపాయలుచెక్కునుఅందించి న బత్తులదంపతులు



**కోరుకొండ మే1(ప్రభాతవార్త)** శ్రీ లక్ష్మీనరసింహ గాయత్రి బ్రాహ్మణ సమాఖ్య సంఘంనూతనకమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి సంఘ అధ్యక్షులు కొత్తపల్లి భాస్కరరామం,సంఘ సభ్యులకు లక్ష రూపాయలచెక్కును రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తులబలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల చేతులమీదుగాఅందించారు. దానితోజనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా అర్చకులు ఆమెకు ఆశీర్వచనాలు అందించి,అనంతరంసాలువతోదంపతులనుసత్కరించిశు భాకాంక్షలుతెలిపారు.ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సమాఖ్య ట్రెజరర్ పి.గిరిధర్, వైస్ ప్రెసిడెంట్ పి.నరసింహామూర్తి, సెక్రటరీ రేగడమిల్లి ప్రవీణ్ కుమార్, రాజానగరం నియోజకవర్గం అఖిలపక్షం అధ్యక్షులు అడపా శ్రీనివాస్,పి. సత్తిరాజు, పలువురు బ్రాహ్మణులు జనసైనికులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకన్న తీర్థం



**అంబాజీపేట,మే 01, ప్రభాతవార్త :** అంబాజీపేట శివారు కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూసమేత శ్రీ వెంకేటశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన తీర్థం వైభవంగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహా చార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అకాల వర్షం కారణంగా కొన్ని సాంస్కృతి కార్యక్రమాలను ఆలయ కమిటీ నిర్ణయంతో వాయిదా చేశారు. యువకుల కేరింతల నడుమ తీర్థం కన్నుల పండువగా జరిగింది.

## కళాశాల బస్ ఢీ కొట్టడంతో ఆంబోతు మృతి



**అంబాజీపేట, మే 01, ప్రభాతవార్త** : మండలంలోని మాచవరం శివారు వెంకటేశ్వర కాలనీ సమీపంలో సోమవారం సాయంత్రం ప్రైవేటు కళాశాలకు చెందిన బస్ ఢీ కొట్టడంతో ఆంబోతు మృతి చెందింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబాజీపేట వైపు వస్తున్న ఆంబోతును శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల బస్ బలంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దాంతో స్థానికులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కొప్పినీడి ఈశ్వరరావు, యడ్లపల్లి నల్లబాబు,కుసుమ శ్రీనుల ఆధ్వర్యంలో స్థానిక మహిళల సహకారంతో ఆంబోతుకు ప్రత్యేక పూజలు చేసి,శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మేడే



**సీతానగరం మే 1 ప్రభాతవార్త** : మండలంలో కార్మిక దినోత్సవాన్ని భవన నిర్మాణ కార్మికులు ఘనంగా నిర్వహించారు. ట్రేడ్ యూనియన్ జిల్లా కన్వీనర్ దూళ్ల పోసియ్య, భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు బలగ భద్రరావు, వైస్ ప్రెసిడెంట్ లక్కిశెట్టి శివ నాగరాజు తదితరుల ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. పలువురు మాట్లాడుతూ సమ సమాజ మూలస్థంభమైన కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికొదిలేసాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల తీసుకున్న నిర్ణయాలు కార్మికుల ఉనికినే ప్రశ్నార్థకం చేశాయని అన్నారు. ప్రజా సంక్షేమం అంటే ఒక వర్గం అభివృద్ధి మాత్రమే కాదనేది ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నిమ్మల అరవాలు, జాయింట్ సెక్రటరీ కరణం పాండవులు, ట్రెజరర్ శ్రీమంతుల రామకృష్ణ, పెయింటర్ సుమన్ శ్రీమంతుల గౌరీశంకర్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## అప్పనపల్లి దేవస్థానం నూతన ఎ. సి.గా శ్రీరామ వరప్రసాదరావు.



**మామిడికుదురు.మే01 ప్రభాతవార్త** : అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం నూతన అసిస్టెంట్ కమీషనర్,కార్యని ర్వాహణాధికారి గా డి.శ్రీరామ వరప్రసాదరావు సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఈయన తిరుమల గిరి దేవస్థానం నుండి ఇక్కడికి బదిలీ పై వచ్చారు. వరప్రసాదరావు కు ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ,ధర్మకర్తల మండలి సభ్యులు పుష్ప గుచ్చాలు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కొమ్ముల సూరిబాబు,గూటం శ్రీనివాస్,గుత్తుల భానుప్రకాష్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల సింగరాచార్యులు,ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్లు అందించిన ఎమ్మెల్యే చిట్టిబాబు



**మామిడికుదురు.మే01 ప్రభాతవార్త** : మండలం లోని నగరం గ్రామంలో పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సోమవారం వృద్దులకు పింఛన్లు అందించారు. కుండపోతగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆయన పింఛన్లు అందజేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తడిసి ముద్దైన ధాన్యం

### పరిశీలించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి

**పెదపూడి, మే 01, ప్రభాతవార్త** : తూర్పుగోదావరి జిల్లాలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా పెదపూడి మండలం కరకుదురులో రెండు రోజులకు కురుస్తున్న భారీ వర్షాల వల్ల రైతులు పండించిన ధాన్యం తడిసి ముద్దయింది. ఈ పరిస్థితి కారణంగా రైతన్నలు తీవ్ర కుదేలవుతున్నారు. అపార నష్టం కలుగుతున్న రైతన్నలను పెదపూడి మండలం కరకుదురులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నాయకులతో కలిసి పర్యటించారు. భారీ వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత మేరకు నష్టం వాటిల్లింది అనేదానిపై వివరాలు ఆరా తీశారు. కార్యక్రమంలో నల్లమిల్లి తో పాటు కరకుదురు గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా దేవదేవుని కళ్యాణం

**• జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ ఆధ్వర్యంలో • పోటెత్తిన భక్త జనం**

**గోకవరం, మే 1ప్రభాత వార్త** : దేవదేవుని కల్యాణం కనుల పండుగలా జరిగింది.. కోనేటి రాయుడు వివాహం చూడ ముచ్చటగా సాగింది.. కలియుగ దైవం శ్రీనివాసుని మహెూత్సవాన్ని తిలకించడానికి భక్తులు పోటెత్తారు...గోకవరం మండల జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ ఆధ్వర్యంలో పండితుల సమక్షంలో వైకుంఠ వాసుని కల్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.. జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ దంపతులు పీటల పై కూర్చుంటున్నారని తెలిసి దూర ప్రాంతాల నుండి కల్యాణాన్ని చూడడానికి జనాలు భారీగా తరలివచ్చారు... సోమవారం గోకవరం మండలంలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం తంటికొండ లోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహెూత్సవాలు ప్రారంభం అయ్యాయి. వారం రోజుల పాటు జరిగే వెంకన్న మహెూత్సవాల్లో మొదటి రోజు స్వామివారి కల్యాణం నిర్వహించారు. దేవస్థాన అధికారులు దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న మండపం వద్ద కల్యాణ కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ దంపతులతో ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు పండితులు నిర్వహించారు. తరువాత స్వామి, అమ్మవార్ల విగ్రహాలు తీసుకుని మండపంలోకి వచ్చారు. ఎత్తైన ప్రదేశంలో స్వామి అమ్మవార్ల విగ్రహాలు ఉంచి, వారికి పక్కాగా దంపతులతో కల్యాణ ఘట్టాన్ని పండితులు నిర్వహించారు. ఎంతో అద్భుతంగా కల్యాణం జరిగింది. సుమారు మూడు గంటల పాటు జరిగిన కల్యాణం తిలకించడానికి భక్తులు పోటెత్తారు. కొండ పై భాగంలో జరిగిన కల్యాణం చూడటానికి వచ్చిన భక్తులు అందరికి అన్న సమారాధన నిర్వహించారు. గోకవరం జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ దంపతులు చేతులు మీదుగా జరిగిన కల్యాణం అద్భుతంగా జరిగింది.

## మోడీని గద్ద దించితేనే దేశానికి రక్ష

### వామపక్ష నేతల పిలుపు



**అమలాపురం,మే1,ప్రభాతవార్త** : ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గద్దె దించితేనే ఈదేశాన్ని కాపాడు కోగలమని సిపిఎం,సిపిఐ పార్టీ నేతలు పిలుపు నిచ్చారు.మోడీ ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఉభయ కమ్యూనిస్టు పార్టీలైన ఆధ్వర్యంలో చేపట్టిన ప్రసారభేరి ముగింపు సభ అమలాపురం గడియారస్థంభం సెంటర్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉభయగోదావరి జిల్లాలఎమ్మెల్సీ ఐవి మాట్లాడుతూ అనేక మంది త్యాగధనులు బ్రిటిష్ వలసపాలనను ఎదురించి మనకి స్వాతంత్ర్యం తెచ్చారనీ నేడు అదే స్వాతంత్ర్యం పెను ప్రమాదంలో పడిందనీ అన్నారు.ఈ స్వాతంత్రం కాపాడుకోడానికి మనం ఆనాటి జాతీయోద్యమ స్ఫూర్తితో మళ్ళీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని అన్నారు.సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలోనీ బిజేపి ప్రభుత్వం దేశ సంపద ని గౌతమ్ అదానీ వంటి ప్రవేటు కంపెనీలకి దోచి పెడుతుందని అన్నారు.అదానీ కంపెనీల అక్రమాలపై ఆధారాలతో హైడెన్ బర్గ్ సంస్థ బయట పెట్టిందనీ,మోడీ,అదానీ సంభ%శీ%దాలపైన,అక్రమాల పైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ చేయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ నాయకులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ మోడీ - అమిత్ ల నాయకత్వంలో అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండవలసిన బిజెపి-ఆర్ ఎస్ ఎస్ కూటమి ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తుందనీ అన్నారు.సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర రావు,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం.మోడీ అండదండలతో అదానీ ఏ విధంగా ప్రపంచాన్ని మోసం చేసి లక్షల కోట్లు కొల్లగొట్టాడో హిండెన్ బర్గ్ నివేదిక బట్టబయలు చేసిందనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ,ప్రజా సంఘాలు నాయకులు పచ్చిమాల వసంత కుమార్ కు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు పీతలు రామచంద్రరావు, నిమ్మకాయల శ్రీనివాసరావు, అమలాపురం నియోజకవర్గం కార్యదర్శి అడపా సత్య నారాయణ నాయకులు భీమాల్ శ్రీను,కే శంకర్,కే ప్రణీత్, సాయి,ఉటాల వెంకటేష్, నిమ్మకాయల సురేష్,టీ మోహన్ రావు జి దైవ కృప తదితరులు పాల్గొన్నారు.

## " బ్లూ మార్చ్" కు భారీ ఏర్పాట్లు

### పార్టీలకు అతీతంగా తరలిరావాలని పిలుపు



**రావులపాలెం, మే 01 (ప్రభాతవార్త)** : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల్లో భాగంగా మే 7వ తేదీన కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల దళిత నాయకులు, యువకులతో పార్టీలకు అతీతంగా బ్లూ మార్చ్ (నీలి జెండాల ప్రదర్శన) నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం రావులపాలెం పారా సంస్థ వద్ద నియోజకవర్గ స్థాయి ఎస్సీ నాయకులు, పెద్దలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన రావులపాలెం అంబేద్కర్ పార్క్ వద్ద నుండి ఈ బ్లూ మార్చ్ ప్రారంభమవుతుందని, జాతీయ రహదారిపై రావులపాడు, మల్లాయి దొడ్డి మీదుగా ఈతకోట చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో నియోజకవర్గంలోని అంబేద్కర్ వాదులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వాన కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల నాయకులు కోనాల అంబేద్కర్, చిక్కాల సత్యప్రసాద్, మాగాపు బాలకృష్ణ, మంగం లక్ష్మణరావు, మోర్త వెంకటేశ్వరరావు, గూడపాటి ప్రవీణ్, దిలీప్, చక్రవర్తి, పల్లి ఏసు, పాలింగి రవిచంద్ర, గెడ్డం శ్రీను, నేకూరి రాజేష్, బాబూరావు, సర్పంచులు నెల్లి లక్ష్మీపతి, పల్లి భీమారావు, కుమార్ రాజా, కప్పల సునీల్, బద్దా ఏసు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రాజనగరంలో ఘనంగా మేడే




**రాజానగరం మే 1 (ప్రభాతవార్త)** రాజానగరం సూర్యారావుపేటలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హై స్కూల్ సెంటర్లో మేడే జెండాను అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జే.సత్తిబాబు ఎగరవేశారు సాయిబాబు గుడి సెంటర్లో మేడే జెండాను మహిళా సంఘం నాయకురాలు బ్రాహ్మణపల్లి భవాని ఎగరవేశారు. సూర్యారావుపేటలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పి వెంకట్ నాయుడు మేడే జెండాను ఎగరవేశారు అనంతరం జే సత్తిబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిపిఎం ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ పి.వెంకట నాయుడు మాట్లాడాతూ దేశంలో బిజెపి రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని తరతరాలగా పోరాడి సాధించుకున్న 40 కార్మిక చట్టాలను మార్చివేసి నాలుగు కోడ్ గా మార్చేసారని ఉపాధి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ప్రభుత్వ రంగసంస్థలను సామ్రాజ్యవాద కంపెనీలకు ప్రభుత్వ ధారా దత్తం చేస్తున్నారని ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉపాధి ఉద్యోగ భద్రత కోసం పోరాటం అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు సామ్రాజ్యవాద కంపెనీలకు వ్యతిరేకంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు బ్రాహ్మణపల్లి భవాని అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు వల్లూరు వెంకన్న రాజానగరం రైతు కూలీ సంఘం అధ్యక్షులు ఆదిమూలం అంజి, ఎం.వీరలక్ష్మి,బొలిశెట్టి సత్యవతి,తామర్ల గౌరీ,సీత వరలక్ష్మి,వాణి,నక్క లక్ష్మి పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం



**రావులపాలెం, మే 01 (ప్రభాతవార్త)** : అకాల వర్షాలతో ధాన్యం తడిచిపోవడం వల్ల నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని, రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్, ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి భరోసా ఇచ్చారు. రావులపాలెం మండలం దేవరపల్లి, వెదిరేశ్వరం గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా నీట మునిగిన వారి పొలాలను, ధాన్యం రాసులను సోమవారం వారు స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులకు నష్టం రాకుండా తగు చర్యలు తీసుకుంటామని, ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులతో మాట్లాడి నష్టాన్ని అంచనా వేసి నివేదికలు త్వరగా పంపాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు.

## చెరువులను తలపిస్తున్న నర్సిపూడి మెయిన్ రోడ్..

### రోడ్డు వేంటనే మరమ్మత్తులు చేయాలనీ జనసేన డిమాండ్



**ఆలమూరు మే 1, ప్రభాత వార్త:** ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లన్ని ఛిద్రమాయ్యయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండుకుని, చెరువులను తాలిపిస్తున్నాయి. నర్సిపూడి గ్రామ పంచాయితీ పరిధిలో కొత్తూరు సెంటర్ వెళ్లే ప్రధాన రహదారి హస్తవ్యస్తంగా మారింది. గత కొన్నేళ్ల నుంచి రోడ్డు గంతలతోనే దర్శనమిస్తొ%శీ%ది. చిన్నపాటి వర్షాని కి నీరంతా చేరి,ఈ రోడ్లలో ప్రయాణం చేయాలంటే నరకం అనుభవిస్తున్నాంమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోకాళ్ళులోతు నీరు నిలువ ఉంటోందని వాపోతున్నారు. దింతో ఈ మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రధాన రహదారి నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ కి వెళ్లే మార్గం కూడా ఈ రహదారి పాదచారులు వాహనదారులతో రాద్దిగా ఉంటుంది. మండలంలో ఆరు వెలకి పైగా ఓటర్లు వున్నా గ్రామం కానీ కనీస వసతులు వుండవు. అధికారులు, పాలకులు కనీసం రోడ్ల పరిస్థితి పై దృష్టిసారించిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు.కొత్త రోడ్డు ఎలాగో వేయరు... కనీసం పాడైన రోడ్లకు మరమ్మాతులైన చేపట్టాలని జనసేన గ్రామ ప్రతిపక్ష నేత ఉండమట్ల బాలకృష్ణ,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ దంగేటి ప్రసాద్ కోరుకుంటున్నారు.



## ఆర్టీసీ డిపోలో మే- డే ఉత్సవాలు

**గోకవరం మే 1ప్రభాత వార్త** : గోకవరం ఏ పీఎస్ ఆర్టీసిడిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే- డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. యూనియన్ నాయకులు ,ఉద్యోగులు అందరూ కలిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ నందు ఎర్ర జెండా ఎగురవేసి మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిపో చైర్మన్ పైడిమళ్ల లక్ష్మణ్ రావు,డిపో కార్యదర్శి అక్కిరెడ్డి కృష్ణ,అధ్యక్షుడు ప్రగడ ప్రసాద్ మాట్లాడుతూ- అమెరికాలో చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పనిదినం కొరకు రక్తార్పణం చేసి ప్రపంచ వ్యాప్తంగా అన్ని విభాగాల్లో పని చేసే కార్మికులకు ఈరోజున 8 గంటల పనిదినమ్ తో పాటు వివిధ రకాల హక్కుల కొరకు పోరాటం చేస్తూ సాధించుకుంటున్నాం అంటే అది మే డే కానుక అని అన్నారు.ఈ కార్యక్రమంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రిటైర్డ్ కార్మికులు పాలపర్తి నారాయణరావు, మంగరాతి నాగేశ్వరరావు, టి వి అర్ రెడ్డి మరియు సి సి యస్ డెలిగేట్ దాలే అప్పాజీ, కవల రామకృష్ణ, సారపు రామకృష్ణ దొర, బేసెట్టి సత్యనారయణ, జి. లాలి కాంతం, గొర్లే విజయ లక్ష్మి, వేదవల్లి, చీకట్ల వెంకటేష్ మరియు నల్లా సత్తిబాబు, కమ్మెల శేఖర్, తదితర నాయకులూ పాల్గొన్నారు

## కళ్ళాల్లో ఉన్న ధాన్యంను మెరక ప్రాంతాలకు తరలించుకోవాలి

### ..ఆర్డీవో ముక్కంటి



**అంబాజీపేట,మే 01, ప్రభాతవార్త** : అకారణంగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిచిపోకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి అన్నారు. మండలంలోని గంగలకుర్రులో చేలల్లో ఉన్న ధాన్యం రాశులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ముక్కంటి మాట్లాడుతూ వరి చేలల్లో వున్న ధాన్యం రాశులను మెరక ప్రాంతాలకు చేర్చుకుని తడిచిపోకుండా బరకాలు కప్పాలన్నారు. తడిచిన ధాన్యంను వేరుగా ఆరబెట్టే ప్రయత్నం చేయాలన్నారు. మరో రెండు రోజులు పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. ధాన్యంలో తేమ శాతం తక్కువ ఉంటే తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మండల ప్రత్యేకాధికారి నేతల మల్లిఖార్జునరావు, వ్యవసాయాధికారి సీహెచ్.డి. విజయ్ కుమార్ తహసీల్దార్ టి. మంగతాయారు.

ఎంపీడీఓ ఐ.రత్నంరాజులు మండలంలో చిరుతపూడి, ఇరుసుమండ, గంగలకుర్రు గ్రామాల్లో వరి చేలను పరిశీలించి రానున్న రెండు రోజులు పడే అవకాశం ఉందని తీసుకోవల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ మండలంలో 3024 ఎకరాల్లో వరి సాగు చేపట్టారని,650 ఎకరాల్లో పంటను కోసారని, వీటి ద్వారా 1517 మెట్రిక్ టన్నులు ధాన్యం కల్లాల్లో ఉందని, వర్షం కారణంగా 160 టన్నుల ధాన్యం రంగు మారే అవకాశం ఉందని ప్రాథమికంగా నిర్ధారించామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ డి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ మెకానికర్స్ఆధ్వర్యంలో
# మేడే సంబరాలు

**శంకవరం మే1 ప్రభాత వార్త :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేని పురస్కరించుకొని మోటర్ మెకానిక్ వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో మేడే దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గౌతు సతీష్




మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు,44 కార్మిక చట్టాల రద్దు,విశాఖ ఉక్కుతో సహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను నిరసిస్తూ 137 వ మేడే వేడుకలు నిర్వహించడం జరిగింది.ఎందరో కార్మికవీరుల త్యాగ ఫలితంగా సాధించుకున్న హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై,అన్ని రంగాల కార్మికులు సంఘటితంగా పోరాడాలని,మేడే ఐక్యత కార్మికులందరికీ స్ఫూర్తిని నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని,పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పైయ్యిల చక్రం కేసీ బోయిన సూరిబాబు పాలాద్రి కృష్ణ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## తుని రైలు కేసు కోర్టు కొట్టివేయడం సంతోషకరం - వంటెద్దు

**అమలాపురం టౌన్, మే 01 ప్రభాతవార్త :** తుని రైలు దగ్ధం కేసును రైల్వే కోర్టు కొట్టివేయటం సంతోషకరం అని వైసిపి నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు అన్నారు. కేవలం కాపులకు రిజర్వేషన్లు కోసం ఆనాడు జరిగిన భారీ జనసమీ కరణలో శాంతిభద్రతలను రక్షించటంలో నాటి ప్రభుత్వ వైఫల్యం కారణంగా అల్లర్లు జరిగాయనీ, తదనంతరం రైలు



సంఘటన జరిగిందన్నారు. ఘటనతో సంబంధం లేని వారి విషయంలో ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకుని తగిన న్యాయం జరిగేలా చూశారని నాయుడు అన్నారు.

## వెంకన్న ఆలయంలో బాలవికాస కేంద్రాల వార్షికోత్సవ వేడుకలు

**అమలాపురం టౌన్, మే 01 ప్రభాతవార్త :** సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్న బాల వికాస కేంద్రాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అమలాపురం వెంకన్న ఆలయంలో



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలయ చైర్పర్సన్ దూడల వీరీతదేవిపతి పాల్గొన్నారు. ఈసందర్భంగా వీరీతదేవి మాట్లాడుతూ టిటిడి ఆర్థిక సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన జిల్లాలో రోళ్లపాలెం,ఎర్రగడప,గూడపల్లి, దేవగుప్తం,పోతవరం వంటి పలు దేవాలయాల కేంద్రంగా నడుస్తున్న బాల వికాస కేంద్రం పిల్లలకు, విద్యార్థులు, అధ్యాపకులు నేర్పుకుని సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్నారని.హిందూ ధర్మ ఆచార వ్యవహారాలు అడుగంటి పోతుందా భావితరాల తరాలకు హిందూ సంస్కృతిని ధర్మాన్ని ఆచరింప చేయడానికి మన వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు వీరీతదేవి తన స్వంత నిధులతో బాల బాలికలకు స్టేషనరీ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవాఫౌండేషన్ రాష్ట్ర నాయకులు, గోలకోటి వెంకటరెడ్డి,పరబ్రహ్మ నందగిరి మాతాజీ,బండ్ల శ్రీరామశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులతో వైకాపా చెలగాటం...పోలమూరి

**అమలాపురం,మే1,ప్రభాతవార్త :** దళిత,బడుగు,బలహీన వర్గాలతో వైస్సార్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలమూరి ధర్మపాల్ ఆరోపించారు.బలహీన వర్గాల వారిని ఆర్థికంగా దెబ్బతీసి తెలుగుదేశాన్ని దెబ్బతీయాలని పథకం లో భాగం గానే ఆదిరెడ్డి తండ్రి కొడుకులు మీద కక్ష చేత జైల్లో పెట్టించిందని



విమర్శించారు. రాజమండ్రిలో జరిగే మహానాడు కు ఆటంకాలు సృష్టించడం కోసమే తప్పుడు కేసులు బనాయించిందని బలహీన వర్గాల ను అణచివేయాలనుకుంటే అది నీతరం కాదని వైస్సార్ ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. తక్షణమే తప్పుడు కేసులు ఎత్తేసి ఆదిరెడ్డి ని విడుదల చేయాలని లేని పక్షంలో వైస్సార్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని, బలహీన వర్గాలు వారు బలహీనులని అనుకుంటే వారే జగన్ ను గద్దెదించే రోజు దగ్గర లోనే వున్నాయని ధర్మపాల్ హెచ్చరించారు.

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**పి గన్నవరం మే 1 (ప్రభాతవార్త ) :** ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలను పి గన్నవరంలోని కోకోనట్ కల్యాణ మండపం వద్ద కొబ్బరికాయ ఎగుమతులు, దిగుమతులు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ది సెంట్రల్ కోకోనట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దాల శ్రీరామ వెంకట ప్రభాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎర్రజెండాను ఎగరవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు నక్క వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర నాయకుడు నంసాని పెద్దిరాజు, కొబ్బరి వ్యాపారస్తులు యడ్లపల్లి అర్జునరావు, ది కోనసీమ కొబ్బరి ఎగుమతి దిగుమతుల కార్మిక సంఘం అధ్యక్షుడు దాసిరెడ్డి దుర్గారావు, ఉపాధ్యక్షుడు ముత్యాల భూషణం, సంఘ నాయకులు ఉయ్యూరి నాగు, హనుమంతరావు, నామాడి దుర్గారావు కార్మికులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోండి మహాప్రభో...!
### ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సంగీత సుభాష్

**ఆలమూరు మే1, ప్రభాత వార్త:** రైతే రాజు రైతే దేశానికి వెన్నుముక అనే మాటలు వినడానికి ఎంత బాగుంటాయో... రైతులు పరిస్థితి అంత దయనీయంగా, అగమ్యగోచరంగా ఉందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్ అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామంలో కళ్లల్లో తడిసిన ధాన్యాన్ని సంగీత సుభాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుబరోసా కేంద్రంలు ఏర్పాటు చేసి ప్రచార ఆర్భాటమే కానీ వాస్తవానికి ఈ కేంద్రాలు పనితీరు మొక్కుబడిగా ఉండటంతో రైతులకు వీటివలన వనకూరింది ఏమీలేదన్నారు. ఈ దాళ్వా పంట దిగుబడి బాగుందని రైతు ఆనందపడే తరుణంలో రైతులకు అవసరమైనన్ని సంచులు సరఫరా చేయకపోవడం వల్ల, రైస్ మిల్లర్లకు తేమశాతం 5% కటింగ్ అవకాశం కల్పించడంతో మిల్లర్లు దీన్ని సాకుగా చూపి%%ని అధిక మొత్తంలో కటింగ్ చేయడం వల్ల ప్రభుత్వం వారు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర అందక రైతులకు పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితి లేదని అన్నారు. దాళ్వాకు అధిక దిగుబడి వస్తుందనే ఆశతో ఎక్కువ మంది రైతులు బొండాలు ధాన్యం పండించగా ప్రభుత్వం ఈ ధాన్యం సేకరించకపోవడం వలన మిల్లర్లు అడిగిన అతి తక్కువ ధరకు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వారు రైతు భరోసా కేంద్రం ద్వారానే ధాన్యం అమ్మాలనే తప్పుడు నిబంధనలు వలన రైతు చేతికి వచ్చిన ధాన్యం మిల్లుకు చేరక కల్లాలలోనే ఉండిపోయి గత వారం రోజులుగా కురుస్తున్న



అకాలవర్షాలు వలన తడిసిపోయి రైతుకు దిక్కుతోచని అయోమయ పరిస్థితి ఏర్పడిందని, దీనికి కారణం ప్రభుత్వం వారి తప్పుడు నిబంధనలు, అనాలోచిత చర్యలేనని దుయ్యబట్టారు. కావున ప్రభుత్వం తక్షణమే బొండాలు ధాన్యంకు కూడా మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం వారే సేకరించాలని తడిసిన ధాన్యంను కూడా కటింగ్ లేకుండా మద్దతు ధరకే మిల్లర్లు త్వరితగతిన సేకరించేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఈ గాలివానలకు నష్టపోయిన అరటి బొప్పాయి వగైరా తోటలకు తక్షణమే పంటనష్టం నమోదు చేసి పరిహారం చెల్లించాలని జనసేన పార్టీ తరఫున సంగీత డిమాండ్ చేశారు. తక్షణ చర్యలు చేపట్టకపోతే రైతుల తరపున ఉద్యమించగలమని అన్నారు. ఈ, కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, జనసేన పార్టీ అధ్యక్షుడు నామాల సుబ్బారావు, చోడిశెట్టి సత్యనారాయణ, కొనగళ్ళ శ్రీను, కొనగళ్ళ ధనరాజ్ నాయుడు, ఆళ్ళ జయరామ్, కాశీ ఆదినారాయణ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అందని ఆసరా

**అయినవిల్లి,మే 1 ( ప్రభాత వార్త ) :** అసలే ఆలస్యం... ఆపై నగదు విడుదలలో ఎడతెగని జాప్యం... వెరసి 'ఆసరా' కోసం ఎదురు చూస్తూ తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు స్వయం సహాయక సంఘాల మహిళలు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి 28 రోజులు కావస్తోందని, రోజూ బ్యాంకు ఖాతాలు చూసుకోవడం తప్ప, అందులో డబ్బులు మాత్రం పడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మాత్రం దానికి ఆసరా సంబరాల పేరిట మండల కేంద్రాలకు తీసుకెళ్లడం దేనికని డ్వాక్రా మహిళలు మండిపడుతున్నారు.వైసిపి అధికారంలోకి వస్తే స్వయం సహాయక సంఘాల రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్రలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వచ్చాక 2019 ఏప్రిల్ 11వ తేదీకి ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యుల రుణ బకాయి నగదును నాలుగు విడతల్లో తిరిగి సభ్యుల ఖాతాల్లో జమచేస్తామని చెప్పారు. మూడో విడతగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు కోట్ల రూపాయలు అందజేయాల్సి ఉంది. దీనికి సంబంధించిన రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాన్ని గత మార్చి 25న సిఎం జగన్మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా కేంద్రంలో బటన్ నొక్కి ప్రారంభించారు. దీనిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు సుమారు పది రోజులపాటు ఏప్రిల్ 5 వరకు మండలాల వారిగా వైఎస్ఆర్ ఆసరా వేడుకలు నిర్వహించి ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికార పార్టీ నాయకులు హడావుడి చేశారు. మండల కేంద్రాల్లో నిర్వహించిన సభలకు స్వయం సహాయక సంఘాల సభ్యులను బలవంతంగా తీసుకెళ్లారని ప్రతి పక్షాలు విమర్శిస్తున్నాయి. మార్చి 18 నుంచి 20వ తేదీ వరకు సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఆయా పొదుపు సంఘాల సభ్యులందరితో సమావేశాలు కూడా నిర్వహించారు.ముఖ్యమంత్రి బటన్ నొక్కి 38 రోజులయ్యింది. సంబరాలు ముగిసి దాదాపు రోజులు గడిచిపోయాయి. అయినా ఇప్పటి వరకు 40 శాతం మంది ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని సమాచారం.అయినవిల్లి మండలంలో 1597 డ్వాక్రా సంఘాలకు గాను 1369 సంఘాలలో 12585 మంది మహిళలకు రూ.10,98,51,184 కోట్లు చెల్లిస్తున్నట్లు మార్చి 28న పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు డ్వాక్రా మహిళలకు అందజేశారు.కాగా ఇప్పటికీ చాలా డ్వాక్రా సంఘాలకు డబ్బులు అందలేదని ఆయా గ్రూపుల్లోని సభ్యులంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అన్ని మండలాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి. దీనికితోడు సాక్షాత్తు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యిందంటూ ప్రకటించడంతో ఆసరా కోసం ఎదురు చూస్తున్న మహిళలు ఒకింత ఆందోళనకు గురౌతున్నారు.

# ఇంటర్ సప్లిమెంట్ రెమిడియల్ క్లాసులు

### డిఆర్ఓ సత్తిబాబు

**కోనసీమ బ్యూరో, మే 1, ప్రభాతవార్త :** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫెయిలైయిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు స్పెషల్ రెమిడియల్ క్లాసులు 20 రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. సోమవారం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇంట ర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ 2023 విద్యా సంవత్సరానికి సంబంధించి కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ లో విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సాంఘీక సంక్షేమ శాఖ జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలలో రెమిడియల్ స్పెషల్ క్లాసులు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ రెమిడియల్ స్పెషల్ క్లాసులు నిర్వహణ తీరును ఆ యొక్క జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని స్పెషల్ రెమిడియల్ క్లాసుల నిర్వహణ ద్వారా ఉత్తీర్ణత శాతాన్ని పెంచేవిధంగా చర్యలు చేపట్టిందని దానికి అనుగుణంగా ఈ ప్రత్యేక తరగతులు నిర్వహణను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెమిడియల్ తరగతుల నిర్వహణ కోసం జిల్లాకు రూ 10 లక్షల వంతున నిధులు కేటాయించడం జరిగిందని డి ఆర్ ఓ సత్తిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ అధికారి సత్యనారాయణ రెడ్డి, ప్రాంతీయ ఇన్స్పెక్షన్ అధికారి నరసింహం, వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మేడే వేడుకలు

**కోరుకొండ మే 1 (ప్రభాతవార్త) :** కోరుకొండ మండలంలో మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పంచాయతీకార్యాల యాల్లోనూ,ప్రైవేట్ సంఘాల కార్యాలయాల్లోనూ కార్మికులు వేడుకలను ఘనంగానిర్వహించారు. దానిలోభాగంగానే కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో భవన నిర్మాణకార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు అడపా రామాంజనేయులు అధ్యక్షతన గ్రామ సర్పంచ్ మద్దాల పెద్ద అమ్మాజీ రమణ చేతుల మీదుగా కార్మిక జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సంపాదించుకున్న మేడే ఉద్యమం ఈనాడు కార్మికులు శ్రమ దోపిడీ నుండి బయటపడ్డారని, శ్రామికులు,కర్షకులు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం మేడే కార్యక్రమాన్ని నిర్వహించవలసిన బాధ్యత ఉందని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో



నూతన భవనంలో జెండాను ఆవిష్కరించుకుతనే విధంగా శ్రీరంగపట్నం భవన నిర్మాణ కార్మికులు కృషి చేయాలని, స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకువెళ్లి దానికి కావలసిన తోడ్పాటు నేనుఅందిస్తానని, మద్దాల రమణ హామీ ఇచ్చారు. అలాగే వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు బుద్ధ శ్రీను, మాజీ ఎంపిటిసి సూరిశెట్టి భద్రం పలువురు వక్తలు ప్రసంగించారు. తెలుగుతా సర్పంచ్ మద్దాల రమణని సాలువ కప్పి సత్కరించారు. అనంతరం కేకును కట్ చేసి స్వీట్లు,బిస్కెట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాపేటి సత్యానందం, భవన కార్మిక సంఘం అధ్యక్షులు అడపా రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ పాలిమేర రాజు, సెక్రటరీ బొబ్బ దొర, బొడ్డేటి శ్రీను, ఎల్లపు వీర్రాజు, కాళ్ళ శ్రీనివాస్, బొడ్డేటి అప్పలరాజు, నారిపెర్డి శ్రీను, రాజా రమణ, ఆళ్ల శ్రీను, చరకాల వీరబాబు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో
# ఘనంగా మేడే

**యు.కొత్తపల్లి, మే 1 (ప్రభాతవార్త) :** మండల పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే సోమవారం ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లిలో సిఐటియు ప్రధాన కార్యదర్శి కేవివి సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. కొత్తపల్లి, ఎండపల్లి, మూలపేట, కొండవరం,



వాకతిప్పతోపాటు పలు గ్రామాలలోని జండా ఆవిష్కరణతో కార్మికులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి. అప్పారెడ్డి, సిఐటియు మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు,భవన నిర్మాణ కార్మికుల మండల కార్యదర్శి సాంబశివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలనకు చమరగీతం పాడాలి

**కొత్తపేట, మే 01, (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో జగనాసుర రాక్షస పాలన నడుస్తోందని దాన్ని అంతమొందించి రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచేందుకు తెలుగుదేశం పార్టీ అవిశ్రాంత పోరాటం చేస్తోందని, ఈ అరాచక పాలను ప్రజలే చమరగీతం పాడాలని, ప్రజా శ్రేయస్సే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి నేతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్ సిపి అనుసరిస్తున్న కక్షపూరిత పాలనపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీను, బూసి జయ లక్ష్మి భాస్కర రావు, ముత్యాల బాబ్జి, బండారు సత్తి బాబు, గుబ్బల మూర్తి, బీర ఇస్సక్, చోడపనీడి భాస్కర రావు, శ్రీఫోకోళ్ళు రాధ కృష్ణ, కముజు శ్రీను, అన్య%%% మనిస్, కాళీ దనరాజు, రాంబాబు, పాలంగి ఆశీర్వాదం , శీలం సూర్య చంద్రరావు, బొబ్బిలి నాగ భూషణం, రాయి దుర్గరావు , ములుగులేటి బంగారం, కొత్తలంక శివ, టి.రాజు, అన్య%%% వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహహింస కేసులో 10 సంవత్సరాలు జైలు శిక్ష

**కోనసీమ బ్యూరో, మే 01 ప్రభాతవార్త :** భర్త, అతని కుటుంబ సభ్యులు వేధింపులు తాళ లేక ఆత్మ హత్య కు పాల్పడిన వివాహిత కేసులో పది సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ రాజమండ్రి సెషన్స్ కోర్టు సోమవారం తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. అమలాపురం పట్టణం విద్యుత్ నగర్ కు చెందిన రావూరి వెంకటేశ్వరరావు కుమార్తె అరుణాదేవిని ఫ్రెంచి యానంకు చెందిన కామిశెట్టి వెంకట పెరుమాళ్ళు కు ఇచ్చి వివాహం చేశారు. కొద్దికాలానికి అత్త, మామలు,ఆడపడుచు కలిసి అదనపు కట్నం కోసం వేధింపులు మొదలు పెట్టారు. తీవ్ర మానసిక వేదనకు గురైన అరుణాదేవి పుట్టి ఇంట్లో ఉరి వేసుకుని చనిపోతో వీడియో కాల్ లో బలవర్మరణాన్ని భర్త కు చూపింది. ఈ మరణం పై బాధితురాలి తల్లి తండ్రులు రావూరి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైం నెం.362/2018 యూఎస్ 304- బి ఆర్/ డబ్ల్యు 34 ఐపీసీ కేసుగా నమోదు చేశారు., అప్పటి అమలాపురం ఎస్డీపీసీ ఏ వి ఎల్ ప్రసన్నకుమార్ సమగ్ర దర్యాప్తు చేపట్టి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. రాజమండ్రి 8వ ఏడీజె %%% సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు ప్రాసిక్యూషన్ తరఫున బలమైన వాదనలు వినిపించారు. జడ్జి పీవీ రాజీవ్ కేసు విచారణ అనంతరం, ముద్దాయి ల పై నేరం రుజువు కావడంతో కామిశెట్టి వెంకట పెరుమాళ్ళు, తండ్రి కామిశెట్టి తరు కోటేశ్వరరావు, తల్లి కామిశెట్టి చిన అమ్మాజీ, ఆడపడుచు నామాని త్రినాధేశ్వరి లకు 10 సంవత్సరాల జైలు శిక్ష, పదివేలు - జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు.

## తుని రైల్వే కేసు కొట్టివేతపై హర్షం - మోకా

**అమలాపురం టౌన్, మే 01 ప్రభాతవార్త :** తుని రైలు దగ్ధం కేసును రైల్వే కోర్టు కొట్టివేయటం ఆనందదాయకమని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల ఈ కేసు కొట్టు వేయడం అయిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అన్నారు. కేవలం కాపులకు రిజర్వేషన్లు కోసం ఆనాడు జరిగిన భారీ



జనసమీకరణలో శాంతిభద్రతలను రక్షించటంలో నాటి ప్రభుత్వ వైఫల్యం కారణంగా అల్లర్లు జరిగాయని, తదనంతరం రైలు సంఘటన జరిగిందన్నారు. ఘటనతో సంబంధం లేని వారి విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు రాజ్యసభ సభ్యులు జి వి ఎల్ నరసింహారావు ప్రత్యేక చొరవ తీసుకుని తగిన న్యాయం జరిగేలా చూశారని మోకా తెలిపారు.

### ఫిర్యాదు దారుల పట్ల
## గౌరవంగా వ్యవహరించాలి
### అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్

**రావులపాలెం, మే 01 (ప్రభాతవార్త) :** కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో ఆలమూరు, రావులపాలెం పోలీస్ స్టేషన్లను సోమవారం జిల్లా ఎస్పీ శ్రీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది అంతా పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, వచ్చిన ఫిర్యాదులను రిసెప్షన్ లో నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఆయా స్టేషన్లో పరిధిలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రెండు స్టేషన్ల పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసుల రికార్డులను పరిశీలించారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, **Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వేసవిలో రీహైడ్రేట్ అవ్వాలంటే..



వేసవిలో బయటికి వెళ్లాలంటేనే భయమేస్తుంది. చిన్ని పిల్లల్ని, పెద్దవాళ్లని కంటికి రెప్పలా కాపాడుకోవాలి. బయటికెళ్లొచ్చిన వెంటనే రీహైడ్రేట్ అవ్వాలంటే కొన్ని చిట్కాలను పాటిస్తే సరి అవేంటంటే...

**నీళ్లు ...** శరీరాన్ని హైడ్రేట్ చేసే నీటితో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**కాఫీ, టీ..** మితమైన మోతాదులో కాఫీ, టీలతో శరీరానికి శక్తి వస్తుంది. అలాగే బాదంపాలు, టీలో దాల్చినచెక్క, లెమన్‌గ్రాస్, జాజికాయ వంటివి చేర్చడం ద్వారా హైడ్రేట్ అవొచ్చు.

**లోఫ్యాట్ మిల్క్...** పాలల్లో అధిక ఎలక్ట్రోలైట్ ఉంటాయి. ఇవి శరీరంలోని నీటి నిల్వలను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి.

**పండ్లు కూరగాయలు..** కొన్ని పండ్లు, కూరగాయల్లో 80-90 శాతం నీరు ఉంటుంది. డీహైడ్రేట్ అయ్యేటప్పుడు పండ్ల రసాలవల్ల ఉపశమనం పొందొచ్చు. విటమిన్ సి ఉన్న పండ్లు కూరగాయలకు ప్రాధాన్యతనిస్తే సత్వర ఫలితాన్ని పొందుచ్చు.

**ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్...** సమస్య ఎక్కువై వాంతులు విరేచనాలు వంటివి వస్తే.. ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ వినియోగించాలి. ఇందులో ఎక్కువ శాతం సోడియం, క్లోరైడ్, ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల అలసట, నీరసం తగ్గుతాయి. ❑

# రోబోటిక్స్‌తో ప్రయోగాత్మక పాఠాలు

చెవులతో విన్న దాని కంటే కళ్లతో చూసిందే మనకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. పిల్లలూ చిన్నతనం నుంచే ఇలాంటి ప్రయోగాత్మక పద్ధతుల్లో పాఠాలు వింటే ఆ కాన్సెప్ట్‌ను ఇక వారు మర్చి పోయే ప్రసక్తే ఉండదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయోగాత్మకంగా పిల్లలకు పాఠాలు చెబుతున్నారు చెన్నైకి చెందిన ఇద్దరు అక్క చెల్లెళ్లు అదితి, దీప్తి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమ్మాయిల ప్రాతినిధ్యం పెంచడానికి. పాఠశాల దశ నుంచే బాలికల్లో ఈ దిశగా ఆసక్తి రేకెత్తించేందుకు ఏకంగా ఓ సంస్థనే నెలకొల్పారు. ఈ వేదికగా అక్కడి స్కూళ్లలో విభిన్న బోధనా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది బాలికల ఉన్నత భవిత కోసం పాటు పడుతున్నారీ సోదరీమణులు. ఇంటా, బయటా టెక్నాలజీని వేదికగా చేసుకుంటే అమ్మాయిలు తమ సమస్యల్ని పరిష్కరించుకోవడం సులభమవు తుందంటోన్న ఈ టెకీ సిస్టర్స్ గురించి తెలుసుకుందాం.

పైకి విసిరిన బంతి తిరిగి కిందే ఎందుకు పడుతుంది? నీళ్లు పల్లానికే ఎందుకు ప్రవహిస్తాయి? విమానం ఆకాశంలో ఎలా ఎగరగలుగు తుంది? మనలో చాలామందికి చిన్న వయసులో ఇలాంటి ప్రశ్నలు తలెత్తే ఉంటాయి. వీటికి వివరణాత్మక సాధానం తప్ప ప్రయోగాత్మక సమాధానం దొరికింది మనలో చాల తక్కువ మందికే అని చెప్పచ్చు. కానీ తన తండ్రి పోత్సాహంతో అదితి దీప్తి మాత్రం ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు ప్రయోగాత్మకంగా సమాధానం తెలుసు కోగలిగారు. తద్వారా విషయమ పరిజ్ఞానమే కాదు. శాస్త్ర సాంకేతికత పైనా పట్టు పెంచుకోగలిగారు.

**ఆ చర్చలే బీజం వేశాయి!** ఎంచుకున్న కెరీర్‌లో రాణించాలంటే పాఠశాల దశలోనే దానికి సంబంధించిన బీజం పడాలంటు న్నారు అదితి, దీప్తి. చిన్న వయసులో ఏ సందేహమొచ్చినా నాన్న మాకు ప్రయోగాత్మకంగా వివరించేవారు. ఇక వారాంతాలో పత్రికల్లో వచ్చిన వార్తల గురించి మరింత లోతుగా చర్చించే వాళ్లం దీనివల్ల చుట్టూ ఉన్న ప్రపంచం గురించి సమగ్ర అవగాహన ఏర్పడింది. ఈ ఆసక్తితోనే ప్రతి అంశం గురించి లోతు పరిశోధించి తెలుసుకునే వాళ్లం. అంటున్నారీ అక్కచెల్లెళ్లు. ఇలా తండ్రి ప్రోత్సాహంతో తమకు నచ్చిన రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించారీ ఇద్దరు సోదరీ మణులు. ఈ క్రమలో నార్త్ కరోలినా చాపెల్ హిల్ యూనివర్సిటీ' నుంచి న్యూరో సెన్స్ విభాగంలో పిహెచ్‌డి పూర్తిచేసిన దీప్తి ఆపై కొన్నాళ్ల పాటు న్యూరోసైన్స్ టెక్నాలజీకి సంబంధించిన పలు స్టార్టప్స్‌లో పని చేసింది. ఇక సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ విభాగంలో మాస్టర్స్ పూర్తిచేసిన అదితి.. కొన్నేళ్ల పాటు లీగల్ ఇంటర్న్‌గిగా, రీసెర్చ్ ఫెలోగా కొనసాగింది.



**బాలికల బంగారు భవితకు...** విదేశాల్లో చదువు పూర్తిచేసి, ఉద్యోగాలు చేసే క్రమంలో అక్కడి విద్యా విధానాలకు మన దేశంలోని విద్యా విధానానికి ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకున్నారు అదితి, దీప్తి, దీనికి తోడు మన దేశంలో శాస్త్రసాంకేతిక రంగాల్లో అమ్మాయిలు బాగా వెనకబడి ఉన్నట్లు గుర్తించారు. అందుకే ఎలాగైనా ఈ గ్యాప్‌ని తగ్గించాలనుకున్నా. ఈ క్రమంలోనే తాము చిన్నతనం నుంచి నేర్చుకున్న ప్రయోగాత్మక పద్ధతుల్ని ఈ తరం పిల్లలపై అప్లై చేయాలనుకున్నారీ అక్కచెల్లెళ్లు. నిరక్షరాస్యత, ఆర్థిక పరిస్థితులు సహకరించక.. ఇలా పలు కారణాల రీత్యా మన దేశంలో చాలామంది బాలికలు ఉన్న చదువులకు నోచుకోలేకపోతున్నారు. దీనికి తోడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమ్మాయిల సంఖ్యను వేళ్ల మీద లెక్కపెట్టచ్చు. కానీ భవిష్యత్తంతా ఈ రంగాలదే? కాబట్టి వారిలో సృజనాత్మక, విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంచడం చాలా ముఖ్యం తద్వారా వారిలో విషయ పరిజ్ఞానం పెరగడమే కాదు. కెరీర్‌లోనూ ఉన్నత అవకాశాలు అందుకోగలుగుతారు. ఈ ఆలోచనతోనే రోబోటిక్స్ లెర్నింగ్ సొల్యూషన్స్ పేరుతో ఓ విద్యా సంస్థను ప్రారంభించాం. అంటూ చెప్పుకొచ్చారీ సోదరీమణులు.

**విద్యా బోధన అలా !....** తమ సంస్థ వేదికగా అక్కడ స్కూళ్లు, అనాథాశ్రమాల్లో బాలికల కోసం కోడింగ్, రోబోటిక్స్‌కు సంబంధించిన ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు అదితి, దీప్తి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద పిల్లలకు విద్య, ఉద్యోగాల అవసరం ఎంతో ఉంటుంది. కానీ అక్కడ వాళ్లు చదువుకోవడానికి తగిన వనరులు , సదుపాయాలు లేకపోవడం మనం చూస్తుంటాం. అందుకే అలాంటి ప్రాంతాల పైనే దృష్టి సాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం నిర్వహించే తరగతుల్లో భాగంగా కోడింగ్, రోబోటిక్స్, వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలపై బాలికల్లో సమగ్ర అవగాహన తీసుకొస్తున్నాం. బొమ్మలు, డ్రోన్స్, బ్లాక్స్, వంటి పరికరాల్ని/వస్తువుల్ని ఉపయోగించి విద్యా బోధన చేస్తున్నాం. ఇలాంటి వస్తువులు పరికరాలు పిల్లల్ని ఇట్టే ఆకట్టుకోవడంతో పాటు వారిలో ఏకాగ్రతనూ పెంచుతాయి. అలాగే ఈ తరగతుల వల్ల చిన్నరుల్లో సృజనాత్మక , విశ్లేషణాత్మక, కమ్యూనికేషన్ నైపుణ్యాలూ మెరుగవుతాయి. ఇలా ఈ 13 ఏళ్లలో సుమారు 30 వేల మందికి పైగా పిల్లలు ఆయా అంశాల్లో పూర్తి నైపుణ్యాలు సంపాదించుకోగలిగారు. అలాగే మరికొంతమంది ఈ రంగాల్లో ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. భవిష్యత్తులో అమ్మాయిలకు ఈ రంగాల్లో ఇంటర్‌షిప్స్ ఉద్యోగావకాశాలు అందించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. తద్వారా శాస్త్రసాంకేతిక రంగాల్లో అమ్మాయిల ప్రాతినిధ్యం పెంచడమే మా లక్ష్యం అంటున్నారీ అక్క చెల్లెళ్లు. ❑



# తల కింద ఎత్తు సరిగా ఉందా..



మెడనొప్పా? వంటగదిలో అదే పనిగా విరామం లేకుండా పనిచేయటం, కంప్యూటర్ ముందు ఎక్కువ సమయం కూర్చోవటం, పడుకున్నప్పుడు తలకింద ఎత్తు సరిగా లేకపోవటం ఇలా దీనికి బోలెడు కారణాలు. తగ్గించుకోవాలంటే..

- మెడ నొప్పి ఉంటే దానితో పాటు తలనొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ. నొప్పి ఉన్న ప్రాంతంలో వేడి లేదా చల్లటి నీళ్లతో కాపడం పెట్టొచ్చు. అలా చేస్తే కొంత ఉపశమనం పొందొచ్చు.
- రోజూ తేలికపాటి వ్యాయామాలు చేస్తూ ఉంటే క్రమంగా నొప్పి తగ్గుతుంది. ఫిజియోథెరపీ చేయించుకున్నా మంచిదే.
- మెడనొప్పి ఎక్కువగా అనిపిస్తే పనికి కొంత విరామం ఇవ్వండి. కంప్యూటర్‌ని తదేకంగా చూస్తూ ఉండక మధ్యమధ్యలో నాలుగడుగులు వేయండి. ఒత్తిడి ఎక్కువగా ఉన్నా తలతో పాటు మెడ కూడా నొప్పి వస్తుంది. ఒత్తిడిని తగ్గించేందుకు పాటలు వినడం, ధ్యానం వంటివి చేయాలి.
- స్మార్ట్ ఫోను చూసే సమయాన్ని తగ్గించుకోవాలి. ఆఫీసులో మీ కుర్చీ ఎత్తు మీ ఎత్తుకు తగినట్లుగా ఉందా లేదా అనే విషయాన్ని గమనించుకోవాలి. అలాగే పని చేసేటప్పుడు అవసతతరమైతే మెడకు బెల్టు ధరించండి.
- నిద్రించే సమయంలో తలకింద ఎత్తుని సరిచూసుకోండి నొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు ఇంట్లో వారితో మసాజ్ చేయించుకోండి. సమస్య తీవ్రంగా బాధిస్తుంటే మాత్రం వైద్యులను సంప్రదించాలి. ❑

# స్నేహహస్తం సరైనదేనా?



కొంచెం అందమైన ఫొటో ఉంచినా.. సృజనాత్మక చూపించినా.. సామాజిక మాధ్యమాల్లో అమ్మాయిల ఖాతాలకు ఫ్రెండ్ రిక్వెస్టులు, అనుసరించేవారి సంఖ్య పెరుగుతుంటాయి. వారిలో కొందరి ప్రవర్తన నచ్చి మాటా కలుపుతుంటారు. మరి ఆ స్నేహహస్తం. సరైనదేనా గమనించుకోండి..

నిజాయతీతో కూడిన వాళ్లే స్నేహితులవుతారని ఊహించలేం. కాబట్టి, భవిష్యత్ ప్రమాదాల నుంచి తప్పించుకోవాలంటే కొంత జాగ్రత్తతో ఉండటం మంచిదే. రిక్వెస్ట్/మెసేజ్ పంపిన వారిని వెంటనే జోడించుకుంటూ వెళ్లకండి. వాళ్ల ప్రొఫైల్‌ని గమనించండి. కేవలం పేరు, ఫొటోలే ఉన్నాయా.. సంబంధిత వివరాలేమైనా ఉన్నాయా పరిశీలించండి. సొంత ఖాతాని ఎవరైనా.. అందంగా ఆకర్షణీయంగా ఉండేలా చూసుకుంటారు. అలా కాకుండా అతి తక్కువ వివరాలున్నాయంటే అనుమానించాల్సిందే. అలాగే ఎన్ని రోజులుగా వాడుతున్నారు, అనుసరిస్తున్నవారి సంఖ్య, స్నేహితుల వివరాలనూ గమనించుకోవాలి. సామాజిక మాధ్యమాలన్నాక ఫొటోలను షేర్ చేయడం మామూలే. ఖాతాకి ఉన్న ఫొటో మినహా వేరేవేవీ లేకపోయినా నకలుగా భావించండి. సరే.. చాలామందికి వ్యక్తిగత ఫొటోలుంచడం నచ్చదు. కానీ వేరే అంశాలపైనా ఆసక్తి లేకుండా ఉండదు కదా! అలా లేకపోతే అసలు ఖాతానే అనవసరం. కాబట్టి, దీన్నీ పరిగణనలోకి తీసుకోండి. తమ గురించి తాము గొప్పలు చెప్పుకోవడం.. సంభాషణలన్నీ హోదా చుట్టూ, ఖరీదైన విషయాల చుట్టూనే తిరుగుతన్నా.. వాళ్లేదో దాయాలని చూస్తున్నట్లే, నిజమైన స్నేహం కావాలని చాలామందికి ఉంటుంది. కానీ తగినవాళ్లని ఎంచుకోవడమే ముఖ్యం. ఆన్‌లైన స్నేహాలు అనుకున్నంత ఆరోగ్యకరం కాకపోవచ్చు. కాబట్టి, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు వంటివి పంచుకోకండి ముఖ్యంగా మనసు అందిస్తున్న సంకేతాలను గమనించుకోండి. ❑

# అరటితో చర్మ సౌందర్యం

చర్మ సౌం దర్యానికి అరటి! అరటిపండులో పోష కాలు పుష్కలం. అంతే కాదు అరటిపండు చర్మ సౌందర్యానికి కూడా పనికొస్తుంది.బనానా ఫేస్‌మాస్క్‌లతో చర్మ సౌందర్యం రెట్టింపవుతుంది.



**మొటిమల నివారణకు :** రెండు టేబుల్ స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా, అరటేబుల్ స్పూన తాజానిమ్మరసం మూడింటిని గిన్నెలో వేసి మెత్తగా పేస్టులా చేయాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని పది నిమి షాల తర్వాత చల్లని నీటితో కడుక్కో వాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే సమస్య తలెత్తదు.

**ముడతలు పోవాలంటే :** రెండు టేబుల్‌స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్‌స్పూను పెరుగు, అరటేబుల్‌స్పూను తాజా నిమ్మరసం కలిపి ఆ పేస్టును ముఖానికి రాసుకోవాలి. అరగంట తరువాత చల్లటి నీళ్లతో కడుక్కోవాలి. ఇలా వారానికి మూడు నాలుగుసార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**నిగారింపుకోసం..** రెండు టేబుల్‌స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్ స్పూను తేనె రెండూ కలిపి పేస్టులా చేసి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత నీళ్లతో కడుక్కోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖం కాంతివంతంగా ఉంటుంది. ❑

## చెలి చిట్కా



వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపోతుంది.



## పనసపండు కూల్ షేక్

**కావలసినవి :** పనసపండు ముక్కలు- ఒక కప్పు, పాలు-ఒక కప్పు, పంచదార-తగినంత, యాలకులు । రెండు.

**తయారు :** ముందుడీ పనసపండు ముక్కల్లో విత్తనాలు తీసేయాలి. తరువాత ఆ ముక్కలను మిక్సీలో వేసి పాలుపోసి, యాలకులు వేసి, తగినంత పంచదార వేసి పట్టుకోవాలి. అవసరమైతే కొన్ని నీళ్లు పోసుకోవాలి. ఐస్‌క్యూబ్‌లు వేసి చల్లటి డ్రింక్‌ను సర్వ్ చేసుకోవాలి. ❑

# చదువు నిర్ణయం తీసుకునే ముందు..

హాజరైన ఎంట్రన్స్ పరీక్షలన్నింటిలోనూ మంచి మార్కులొచ్చాయి. ఇప్పుడు ఏ రంగాన్ని కెరియర్‌గా ఎంచుకోవాలో అని ఆందోళన చెందుతోంది. మెడిసిన్ చదవాలని ఉంది. మరోవైపు సివిల్స్ తీసుకుని ప్రజాసేవ చేయాలని ఉంది. ఇటువంట ప్పుడు మాత్రమే కాదు, కెరియర్‌కు సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కొన్ని సూచనలు ఇస్తున్నారు నిపుణులు. అవేంటో చూద్దాం.



- ఒత్తిడి తగ్గే వరకు ఏ నిర్ణయాన్నీ తీసుకోకూడదు. లేదంటే మంచి ఫలితాలు దక్కవు. భవిష్యత్తులో ఈ రంగంలో ఎందుకు అడుగుపెట్టానా అని అనిపించకూడదు. మనసుకు నచ్చినదే కాదు, దానికి భవిష్యత్తు ఉందో లేదో కూడా ఆలోచించగలగాలి. సరైన అవకాశాలు దక్కుతాయో లేదో విశ్లేషించుకోవాలి. ఇవన్నీ ఆలోచించాలంటే కాస్త ప్రశాంతంగా ఉండాలి.
- కెరీర్‌పై పూర్తి అవగాహన ఉన్నా కొన్ని సందర్భాల్లో ఆ రంగంలో మీరనుకున్న ప్రత్యేకతలు లేకపోవచ్చు. ముందుగా తెలిసిన, అనుభవజ్ఞు ల వద్ద సమాచారాన్ని సేకరించాలి. ప్రస్తుత పరిస్థితిని మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఆ కెరీర్ మీరనుకున్న ఫలితాలను ఇస్తుందా లేదా అని అంచనా వేయగలగాలి, ఆ తర్వాత నిర్ణయం తీసుకోవడానికి సిద్ధపడాలి.
- లక్ష్యంవైపు వెళ్లానుకోవడం సరైనదే. అయితే ఎంతవరకు సాధ్యపడుతుందో కూడా ఆలోచించాలి. మీరనుకున్న మార్గం గురించి ఇతరులు చెప్పేదాన్ని పూర్తిగా వినాలి. కష్టనష్టాలు తెలుసుకోవాలి. ఎందుకంటే అటువైపు అడుగు లేయాలను కుం టున్న మీకు ఆ మార్గం గురించి పూర్తిగా అవగాహన ఉంటే మంచిదే కదా.
- మీ ఆలోచనలను ఎప్పటికప్పుడు ఓ డైరీలో పొందుపరచడం మరవకూడదు. ఇలా చేస్తే ఒత్తిడి కూడా దూరమవుతుంది. కొంత సమయం తర్వాత మీరు రాసిన వాటిని చదివితే దాంట్లోంచి కొత్త ఆలోచన పుట్టడానికి అవకాశం ఉంటుంది. నిర్ణయం తీసుకునే ముందు దానిపై ఇతరుల అభిప్రాయాన్ని వినడమే కాకుండా, మీరెందుకు ఆ దిశగా వెళ్లానుకుంటున్నారో వారికి అవగాహన కలిగించడానికి ప్రయత్నించొచ్చు. చర్చల ద్వారా కూడా మంచి నిర్ణయం వస్తుంది. ❑

# బ్రహ్మాజ్ఞానం



కార్తికేయుడు, సుబ్రహ్మణ్యుడు, స్కందుడు, వరవణభవుడు, షాణ్మాత్రుడు, ఆర్ముగం, మురుగన్, దండాయుధపాణి. ఈపేర్లతో పిలిచే కుమారస్వామి తారకాసుర సం హారం నిమిత్తం జన్మించిన శివపుత్రుడు. పై పేర్లన్నీ ఆయన శక్తిని, మహిమను, అవతార రహస్యాన్ని తెలియజెప్పేవే. ఆయనే బ్రహ్మజ్ఞాన స్వరూపంగా మారాడు. కుమారస్వామి పసివాడుగా తల్లి ఒడిలో ఉన్న సమయంలో శివుడు పార్వతికి ప్రణవ మంత్ర అర్థాన్ని వివరించాడు. ఆమెతో పాటు కుమారుడూ ఆ మంత్రాన్ని పూర్తిగా ఆకళింపు చేసు కున్నాడు. దీంతో అహంకారం పెరిగింది అతనికి. దానికతోడు దేవ సేనకు నాయకత్వం రావడంతో కుమారుడి గర్వం మరింత పెరిగింది. అది ఎంత వరకు వెళ్లిం దంటే.. బ్రహ్మదేవునితో వాదనకు దిగి,ఆయన్నే పరీక్షించే సాహసం చేశాడు. వాదోప వాదాల అనం తరం బ్రహ్మను బంధించాడు. విషయం తెలుసుకున్న శివుడు కుమారుణ్ణి పిలిచి.. బ్రహ్మ విష్ణు మహే శ్వరులు ముగ్గురూ వేరు వేరు రూపాల వారైనా అందరి శక్తులు సమాహారం సృష్టికి అత్యవసరమని వారితత్వాన్ని చెప్పాడు. దీంతో తాను చేసిన తప్పు తెలుసుకున్న కుమారస్వామి ప్రాయశ్చిత్తం కోసం యోగ సాధన చేశాడు. ఆ సాధనలో తన శరీరంలో నిద్రాణమై ఉన్న కుండలినీ శక్తి మేల్కొంది. అది క్రమంగా మణిపూరక, స్వాధిష్ఠాన, అనాహత, విశుద్ధి చక్రాలు దాటి సహస్రారం వరకు వ్యాపిం చింది. అదే బ్రహ్మ జ్ఞానం అంటే మంచి, బ్రాహ్మ ణ్యం అంటే వికాసం అని అర్థం. అందుకే బ్రహ్మజ్ఞా నాన్నే సుబ్రహ్మణ్య తత్త్వం అని కూడా అంటారు. మనిషిలో అంతర్లీనంగా ఉండే కుండలినీ శక్తి షట్చక్రా లను దాటి సహస్రారం చేరేవరకు సర్పరూపంలో మెలి కలు తిరుగుతూ వ్యాపించి ఉం టుంది. అందువల్లనే సుబ్రహ్మ ణ్యునికి ప్రీతికరమైన మార్గశిర శుద్ధ షష్ఠిరోజు ఆలయాల్లో కార్తికేయుణ్ణి సర్పరూపునిగా కొలుస్తారు. సుబ్రహ్మణ్యేశ్వరుడి వాహనం నెమలి. ఇది పురి విప్పితే ఓంకారానికి ప్రతీక. ఆయుధం శూలం ఇది సునిశితమైన మేధా శక్తికి ప్రతీక. వల్లీ, దేవ సేనలు దేవేరులు. వీరు ఇచ్ఛాజ్ఞా న శక్తులకు ప్రతీకలు. దేశంలో ప్రసిద్ధ సుబ్రహ్మణ్య క్షేత్రాలూరు. ఇవన్నీ తమిళనాడులోనే ఉన్నాయి. అవి. తిరుత్తని, పళని, స్వామిమలై, తిరుచ్చందూర్, తిరుప్పర కుండ్రం, పదముదిర్ చోలై. తెలుగు రాష్ట్రాల్లో బిక్కవోలు, రామకుప్పం, మోపిదేవి, నాగుమడక, ఎంతో ప్రసిద్ధి పొందాయి. ❑

ఆధ్యాత్మికం



న్యూ ఫొటో లుక్: అషూరెడ్డి

# బాలకృష్ణ సినిమాతోనే మోక్షజ్ఞ అరంగేట్రం



'నందమూరి' నట వారసుడు మోక్షజ్ఞ. ఎంట్రీ కోసం అభిమానులలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే విదేశాల్లో నటన పై కోర్సులు చేస్తున్నారట ఆయన.. కాగా మోక్షజ్ఞ తొలి చిత్రానికి ముహూర్తం కుదిరిందని టాక్.. ఈచిత్రానికి బోయపాటి శ్రీను దర్శకుడు అంటున్నారు.. ఈచిత్రంలో మోక్షజ్ఞ మెయిర్ లీడ్ కాద.. త్వరలో బాలయ్య తో బోయపాటి శ్రీను చేయబోయే సినిమా నవంబర్ నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.. అఖండ2గా రాబోతున్న ఈచిత్రంలో మోక్షజ్ఞకు కూడ స్పెషల్ రోల్ రాశారని తెలిసింది. బోయపాటితో అయితేనే మోక్షజ్ఞ ఎంట్రీ ఓ రేంజ్‌లో ఉంటుందని బాలకృష్ణ భావిస్తున్నారని తెలిసింది.. అదే జరిగితే ఫ్యాన్స్‌కు పండగే ఇది.. మరో వైపు బాలయ్య సినిమాతోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఉంటే బాగుంటుందని నందమూరి ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తంచేస్తూ ఆనందంలోఉన్నారు.

# 'భోళాశంకర్' వింటేజ్ మాస్ లుక్

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్, అనిల్ సుంకర మెగా మాసివ్ మూవీ భోళాశంకర్. నుంచి చిరంజీవి వింటేజ్ లుక్ పోస్టర్లను తాజాగా విడుదల చేశారు... మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో హై అక్టేస్ ఇంటర్వెల్ ఎపిసోడ్‌ను పూర్తిచేశారు. దీంతో 80శాతం షూటింగ్ పూర్తయింది... మేడే సందర్భంగా చిరంజీవి వింటేజ్ మాస్ లుక్‌లో కన్పించే మూడు కొత్త పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మెగాస్టార్ గ్రే కలర్ యూనిఫాంలో టాక్సీడ్రైవర్‌గా కన్పిస్తున్నారు.. ఓ పోస్టర్‌లో టీ




టైమ్‌ని ఆస్వాదిస్తూ కన్పించారు. చార్మింగ్ స్టైల్‌తో యంగ్ అండ్ డైనమిక్‌గా కన్పిస్తున్నారు మెగాస్టార్.. చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్, వెన్నెల కిశోర్ ఇతరులతో కూడిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించనున్న ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ కోల్‌కతాలో ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత చిరంజీవి తమన్నాపై ఓ పాటను చిత్రీకరించేందుకు యూరప్ వెళ్లనున్నారు.. మహతి స్వరసాగతర్ రాకింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. యూరప్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కొంత టాకీ పార్ట్ క్లైమాక్స్ షూట్, భారీ సెట్ సాంగ్ చిత్రీకరిస్తారు. దీంతో జూన్ నెలాఖరుకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు యాక్షన్ సముపాళ్లలో ఉండనున్నాయి..తమన్నా హీరోయిన్‌గా, కీర్తిసురేష్ చిరంజీవికి సోదరిగా నటిస్తున్నారు.. సుశాంత్ ఈసినిమాలో లవర్‌బాయ్ పాత్రలో కన్పించనున్నారు. భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'మోసగాళ్లకు మోసగాడు' రీరిలీజ్

సూపర్‌స్టార్ కృష్ణ జయంతి పురస్కరించుకుని మే 31న అభిమానుల కోరిక మేరకు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని మళ్లీ విడుదల చేస్తున్నామని ప్రముఖనిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు తెలిపారు.. పద్మాలయ సంస్థకు పునాది మోసగాళ్లకు మోసగాడు.. చిత్రం... ఎన్నో విజయవంతమైన చిత్రాలు తీసినప్పటికీ మాకుఎప్పటికీ గుర్తుండిపోయేలా చిత్రం అన్నారు. అభిమానుల కోరిక మేకరకు కృష్ణగారి జయంతిని పురస్కరించుకుని మే 31న ఈచిత్రాన్ని అన్ని హంగులతో 4కేలో మళ్లీ విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈమేరకు సోమ వారం మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ఆ రోజుల్లో ఈసినిమాను తీయటానికి మాకు స్ఫూర్తి ఎన్టీఆర్‌గారే అన్నారు. అయన ఎన్‌ఎటి ద్వారా ఎన్నో విజయవంతంమై చిత్రాలు తీశారన్నారు. మనం కూడ సంస్థను




స్థాపించి చిత్రాలు తీయాలనే కోరికతో స్థాపించబడ్డ సంస్థ పద్మాలయ అన్నారు. మోసగాళ్లకు మోసగాడు తర్వాత పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, అల్లూరి సీతారామరాజు, పాడిపంటలు, చిత్రాలు జూబ్లీలు ఆడాయన్నారు. కృష్ణగారి జయంతి సందర్భంగా మే31న మోసగాళ్లకు మోసగాడు చిత్రాన్ని ఎంచుకోవటానికి కారణం కృష్ణగారి అభిమానులు అన్నారు. మళ్లీ థియేటర్‌లో విడుదల చేయమని కోరారని తెలిపారు.. అభిమానుల కోరిక మేరకు కృష్ణగారికి ఘనమైన నివాళిగా ఈచిత్రాన్ని మళ్లీ విడుదల చేయనున్నామని తెలిపారు.. అదే విధంగా కృష్ణగారు నటించిన అల్లూరి సీతారామరాజు విడుదలై నేటికి 49 ఏళ్లు పూర్తయిందన్నారు. వచ్చే ఏడాది 50 ఏళ్లు పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

# 'రామబాణం' గ్యారెంటీ హిట్: గోపీచంద్

లక్ష్యం, లౌక్యం వంటి హిట్ సినిమాల తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌లో రూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. గోపీచంద్ మాట్లాడుతూ, ఇంత మంచి కథను అందించిన భూపతిరాజాగారికి ధన్యవాదాలు అన్నారు. కమర్షియల్ ఫార్మాట్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషన్ ఉంటే ఎంత బాగుంటుందో ఈ కథ అంత బాగుంటుందన్నారు. ఈ కథను వాసు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. మా గత చిత్ర లక్ష్యం, లౌక్యం మాదిరిగానే ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఉంటాయన్నారు. డింపుల్ హయతి బాగా చేసిందని, ఆమెకు మంచి




భవిష్యత్ ఉంటుందన్నారు. ఖుష్బుగారితో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా మే5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. అందరినీ కచ్చితంగా అలరిస్తుందని అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, ఈసంస్థ నిర్మాతలు, హీరో ఎపుడూ పాజిటివ్‌గా ఉంటారని అన్నారు. భూపతిరాజాగారు మంచి కథను అందించారన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి మరో మంచి విజయం దక్కాలని కోరుకుం టున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ డింపుల్ హయతి, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల, రచయిత, నిర్మాత కోన వెంకట్, దర్శకుడు మారుతి, దర్శకుడు సంపత్‌నంది, నటుడు ఆలీ, సప్తగిరి, భూపతిరాజా, స్క్రీన్ ప్లే రచయిత అబ్బూరి రవి, రచయిత మధు, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి, గీత రచయిత భాస్కరభట్ల మాట్లాడారు.

# 'బలగం' సంగీత దర్శకుడికి ఫాల్కే పురస్కారం



సూపర్‌డూపర్ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సినిమా బలగం.. బంధాలు, బంధుత్వాల గురించి మనసులను తాకి మరీ చెప్పిన చిత్రమిది.. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు.. హర్షిత్‌రెడ్డి, హన్షిత ఫ్యాషన్‌తో నిర్మించారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈసినిమాను సమర్పిం చారు. కుటుంబ కథాచిత్రంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.. తెలంగాణ ఆత్మ, తెలంగాణ సంస్కృతి, తెలంగాణలో బంధాలు, బంధుత్వాలు, విలువలు మట్టివాసనను చెప్పిన బలగం చిత్రాన్ని ఎన్నో అవార్డులు వచ్చాయి.. తాజాగా 13వ దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ సినిమా పేరు మార్మోగుతోంది.. బలగం సంగీత దర్శకుడు భీమ్స్‌సిసిరోలియోకు ఉత్తమ సంగీత దర్శకుడిగా ఈవేదిక మీద అవార్డు దక్కింది. టీమ్‌తోపాటు నిర్మాత హర్షిత్‌రెడ్డి కూడ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. దాదాపు 780పైగా సినిమాలు ఈపోటీలో పాల్గొన్నాయి. 81 దేశాల నుంచి సంగీత దర్శఉకలు పోటీపడ్డారు.బలగం సంగీత దర్శకుడు భీమ్స్‌ను వరించింది.. ప్రియదర్శి పులికొండ హీరోగా నటించారు.. కావ్య కల్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది..

# 'విమానం'లో అనసూయ లుక్

విలక్షణ నటుడు దర్శక, రచయిత సముద్రఖని ప్రధాన పాత్రలో వస్తున్న చిత్రం 'విమానం'.. అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా భార్య లేకపోయినా కొడుకుని అల్లారు ముద్దుగా పెంచే తండ్రి వీరయ్య పాత్రలో సముద్రఖని నటిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య అనుబంధం ఆ కుమారుడి విమానం ఎక్కాలన్న కోరిక చుట్టూ సినిమా సాగుతుంది.. ఈచిత్రంలో అనసూయ భరధ్వాజ్ పాత్ర ప్రత్యేకంగా ఉండబోతున్నట్టు తెలిసింది. తాజాగా విమానం చిత్రం మేకర్స్ మేడే సందర్భంగా అనసూయ భరద్వాజ్ లుక్‌తోకూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో అనసూయ చీర ధరించి కన్పించింది.. ఈ లుక్‌న చూస్తుంటే ఆమెపాత్ర ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది.. ఈచిత్రం జూనన 9న విడుదల కాబోతోందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



# రాజ్‌తరుణ్ 'పురుషోత్తముడు'

రాజ్‌తరుణ్ హీరోగా శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణ సంస్థ 'పురుషోత్తముడు' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మేడే రోజున ఘనంగా ప్రారంభించారు.. రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభించారు. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి రామ్ భీమన దర్శకత్వం వహిస్తున్నారు. ముంబైకు చెందిన హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. పూజా కార్యక్రమాల అనంతరం తొలిసన్నివేశానికి ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ క్లాప్ ఇచ్చారు. దర్శకుడు వీరశంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, స్వామినాయుడు, రాజా రవీంద్ర, సూర్యకిరణ్, చేతన్ చీను, దాసరి కిరణ్‌కమార్, మధు మాదాసు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దర్శకుడు రామ్ బీమన మాట్లాడుతూ, కోవిడ్ తర్వాత సమయం తీసుకుని మంచి స్పాన్ ఉన్న




కథను రాసుకున్నానని తెలిపారు. ఆకతాయి చిత్రం తర్వాత చేస్తున్న సినిమా మంచి కథ కుదిరిందన్నారు. ముంబైలో సెటిల్ అయిన తెలుగువారైన నిర్మాత రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నేను చెప్పిన కథను విని మన మూలాలను మర్చిపోకుండా కథను అంగీకరించా రన్నారు.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్, రాజమండ్రి, కేరళలో ఓ పాటను విదేశాల్లో తీయబోతున్నామని తెలిపారు జూన్ 1 నుంచి రెగ్యులర్ సూటింగ్ జరుగుతుందని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, దర్శకుడు కథ చెప్పగానే కొత్తగా అన్పించిందన్నారు. చక్కటి ఫ్యామిలీ డ్రామా, అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు గోపీసుందర్, నిర్మాత రమేష్ తేజావత్, మరో నిర్మాత ప్రకాష్ తేజావత్, హీరోయిన్ హాసిని, సినిమాటోగ్రాఫర్ పిజి విందా మాట్లాడారు.

# 'మామా మశ్చీంద్ర' ఫస్ట్ సింగిల్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మామా మశ్చీంద్ర. లో త్రిపాత్రాభినయంలో కన్పించనున్నారు. యాక్టర్ ఫిల్మ్ మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన టీజర్ కు మంచి స్పందన వచ్చింది.. తాజా గా మొదటి సింగిల్ 'గాలుల్లోన...' లిరికల్ వీడియోను మే 4న విడుదల చేయను న్నారు. చైతన్ భరద్వాజ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తు న్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సుధీర్‌బాబు, దుర్గా, డిజే గెటప్స్‌లో కన్పించారు.. మిర్నాలిని రవి డీజే వైపుచూస్తూ ఉండగా, ఈషారెబ్బా చేతిలో బర్గర్ పట్టుకున్న దుర్గాతో సెల్ఫీ తీసుకుంటుంది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ , సృష్టి సమర్పిస్తున్నారు.



# శరవేగంగా 'ఉస్తాద్ భగత్‌సింగ్' పనులు



గబ్బర్‌సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ మరో మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం చేతులు కలిపారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఈ చిత్ర నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైంది.. పది రోజులపాటు జరిగిన మొదటి షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు మొదటి షెడ్యూల్‌కు సంబంధించిన ఎడిటింగ్ పనులు కూడ ఇప్పటికే మొదలయ్యాయి. తాజాగా మ్యూజిక్ సిట్టింగ్స్ కూడ మొదలవ్వటం విశేషం..పవన్, హరీశ్‌శంకర్ కలయిలో గబ్బర్‌సింగ్ ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే.. కాగా ఉస్తాద్ భగత్‌సింగ్ మ్యూజిక్ సిట్టింగ్స్ మొదలయ్యాయని తెలుపుతూ మేకర్స్ తాజాగా ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో దేవిశ్రీ, హరీశ్‌శంకర్ ఎంతో హుషారుగా కన్పించారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామి మేకర్స్ తెలిపారు.

# 'సెల్ఫిష్' కోసం కొత్తగా ప్రయత్నిస్తున్నాం: దిల్‌రాజు

యంగ్ హీరో ఆశిష్, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్‌తో రాబోతున్నారు. పోస్టర్‌లో ఆశిష్ మాస్ క్యారెక్టర్, నిర్లక్ష్య ధోరణి వైఖరిని మనం ఇప్పటికే చూశాం.. సోమవారం ఫస్ట్‌సింగిల్‌ను లాంచ్ చేశారు. ఇది హీరో పాత్ర తాలూకా మరోకోణం చూపుతుంది.. ఇది సెల్ఫిష్ దిల్ కా ఫస్ట్ బీట్ ,..దిల్ ఖుష్ అనే పాటలో హీరోయిన్ పాత్ర పోషించిన ఇవానాని ఆరాధించే హీరో ఆనం దాన్ని



ప్రజెంట్ చేస్తుంది. పాటను తెలుగు, హిందీ పదాల అందమైన అల్లికతో రామజోగయ్య శాస్త్రి రాశారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందించారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరూ కష్టపడి మంచి సాంగ్ చేశారన్నారు.కొత్తదనంతో తీసిన చిత్రాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయన్నారు.కొత్తదనం లేకపోతే చూడటానికి ప్రేక్షకులు రెడీగా లేరన్నారు..ఆశిష్, విశాల్ కాశీ, రామజోగయ్యశాస్త్రి మాట్లాడారు. హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రానికి అశోక్ బండ్రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

# లవ్, సైకలాజికల్ థ్రిల్లర్ 'అన్వేషి'

ఓ యువకుడు డిటెక్టివ్ అవ్వాలనుకుంటాడు. అదే సమయంలో ప్రేమలో పడతాడు.. నచ్చిన అమ్మా యితో సంతోషంగా ఉంటాడు. అయితే అనుకోకుండా అతని జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది..మా కథకు ఉన్న సంబంధం ఏంటినేది తెలియాలంటే అన్వేషి సినిమా చూడాల్సిందే అంటున్నారు నిర్మాత టి.గణపతిరెడ్డి.. విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరో యిన్లుగా రూపొందుతున్న లవ్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్ అన్వేషి... రుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. టీజర్ సోమవారంప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు.



# తిరుపతి-కడప మధ్య 12 విద్యుత్ ఎసి బస్సులు

## - జెండా ఊపి ప్రారంభించిన ఆర్టీసి చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 1 ప్రభాతవార్త:** తిరుపతి-కడప మధ్య 12 విద్యుత్ ఏసి బస్సులు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి.ఈ మేరకు ఏపిఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి ఈ బస్సులకు స్థానిక సెంట్రల్ బస్ స్టేషన్ నందు ఆయన చేతుల మీదుగా పూజలు చేసి,అనంతరం పచ్చ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్రంలో మొట్టమొదటగా తిరుపతి అలిపిరి డిపోకు 100 విద్యుత్ ఏసి బస్సులను కేటాయించిన విషయం విధితమేనన్నారు.ఇందులో తిరుపతి-తిరుమల మధ్య 50 బస్సులు,తిరుమల-రేణిగుంట ఎయిర్ పోర్ట్ మధ్య 14,తిరుపతి-మదనపల్లి 12,తిరుపతి-నెల్లూరు 12,తిరుపతి-కడప మధ్య 12 బస్సులు కేటాయించామన్నారు.ప్రస్తుతం తిరుపతి-తిరుమల,తిరుమల-రేణిగుంట విమానాశ్రయంకు బస్సులు నడుస్తుండగా,నేడు తిరుపతి-కడప మధ్య ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ బస్సులను ప్రవేశపెట్టడానికి ముఖ్య కారణం..కాలుష్య నివారణ,ప్రయాణీకులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించడానికి,అలాగే ఇంధనం ఖర్చు తగ్గించుకోవడానికి అన్నారు.ఈ విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టిన తరువాత ప్రయాణీకుల నుండి విశేష స్పందన రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.తిరుపతి-కడప మధ్య మంగళవారం నుండి 12 బస్సులతో 36 ట్రిప్పులు తిప్పుతామన్నారు.టికెట్ ధర పెద్దలకు 340,పిల్లలకు 260 రూ॥లుగా నిర్ణయించామన్నారు.ఈ బస్సులు తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్ నుండి ఉదయం4-30,5-30,6-30, 7-00, 7-30, 8-30,9-30,10-30,11-30,మద్యాహ్నం12-30,1-30,2-30,3-30,సాయంత్రం 4-00,5-00,5-30,6-30,చివరి ట్రిప్పు రాత్రి 7-30 గంటలకు అందుబాటులో ఉంటుదందన్నారు.ఇదే విధంగా కడప నుండి తిరుపతికి ఇవే సమాయాలలో బస్సులు అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కడప జోన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కె.గోపినాథరెడ్డి, తిరుపతి,కడప జిల్లా ప్రజా రవాణా అధికారులు టి.చెంగల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,డిప్యూటీ సిటిఎం ఎం.భాస్కర్,ఇతర అధికారులు, జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయ పిఆర్‌ఓ బి.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తాం

## - రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేస్తుంటే స్పందించరా - వైఎస్సార్సీపి, టిడిపి, జనసేన పార్టీలు ఎటువైపో తేల్చు కోవాలి

## - బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఎవి.నాగేశ్వరరావు



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు

**అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో** కార్మికులు, కర్షకులు, శ్రామికులు హక్కులు పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం రాబోవు రోజుల్లో ఐక్యంగా ఉద్యమిస్తామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేవశ్వరరావు అన్నారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరాలు, గ్రామాల్లో వాడవాడల సిఐటియు జెండాలు ఎగురవేశారు. అనంతపురం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా కృష్ణకళా మందిరం వరకు నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. సిఐటియు నగర కార్యదర్శిలు వెంకటనారాయణ, ముర్తుజా అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి.నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం మేడే జరుపుకుంటున్నారని, దేశంలో 100 సంవత్సరాలుగా మేడే జరుపుకుంటున్నామని తెలిపారు. 1923లో మొదటి సారిగా మద్రాస్‌లో ఎం.సింగరవేలు మేడే నిర్వహించారని గుర్తు చేశారు. 8 గంటల పని దినం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలు, స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని దీక్ష బూనే రోజు మేడే అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక సంరక్షణ చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడని పరిస్థితి, ప్రధాన ప్రతిపక్షాలు టిడిపి, జనసేన పార్టీలు కూడా మిన్నకుండి పోవడం నష్టమే అన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతోందన్నారు. కరోనా సమయంలో ముందస్తు చర్యలు చేపట్టకుండా లాక్‌డౌన్ విధించిందన్నారు. బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏజి రాజమోహన్, జిల్లా కోశాధికారి గోపాల్, మెడికల్ రెప్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఏటిఎం నాగరాజు, శ్రీనివాసులు, తిరుమలేష్, ఎర్రిస్వామి, గురురాజు, లక్ష్మినరసమ్మ, వరలక్ష్మి, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు విజయ, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి జమున, అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు, హమాలీ యూనియన్ నాయకులు బాబు, సుభహాన్, ఆటో యూనియన్ నాయకులు ఆది, నాగరాజు, అజాం, గూడ్స్ షెడ్ హమాలీ యూనియన్ నాయకులు మసూద్, సులేమాన్, సుధాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మన్నిల రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దులూరులో - రూ.13లక్షలు చోరీ

### చోరీ ప్రాంతాన్ని పరిశీలించిన డీఎస్పీ నాగరాజు, సిఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై ఆంజనేయులు, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్, సీసీఎస్ టీమ్



**సంతనూతలపాడు, మే1, ప్రభాతవార్త:** సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామంలోని కొత్తపేట వద్ద ఆదివారం అర్ధరాత్రి వేళల్లో గడ్డం వీరయ్య గృహంలో బీరువాలో, అరమారలో ఉంచిన రూ.13లక్షల నగదు చోరీ జరిగింది. కాగా దీనిపై వీరయ్య సతీమణి నాగవల్లి సంతనూతలపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గడ్డం వీరయ్య అదే గ్రామానికి చెందిన తన మిత్రుడు చెన్నారెడ్డి సింగారెడ్డితో కలిసి పొటేలు వ్యాపారం చేస్తూ అందు నిమిత్తం విక్రయించిన రూ.13లక్షలనువీరయ్య ఇంట్లో భద్రపరిచారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన భాస్కరరావుకు వీరు పది రోజుల క్రితం పొటేళ్లను విక్రయించిగా సదరు వ్యక్తి వీరికి రూ.13లక్షలు అందజేశారు. ఆదివారం రాత్రి భారీ వర్షం, పిడుగు, గాలి కారణంగా కరెంట్ పోవడంతో వీరయ్య సతీమణి నాగవల్లిలు తన భామర్ది అనుమోలు సురేష్ ఇంటికి వెళ్లారు. కాగా నాగవల్లి తన పుటింటిలో నిద్రించగా వీరయ్య నిద్ర పట్టలేదని ఆదివారం రాత్రి తన ఇంటి ముందు మంచం వేసుకుని పనుకున్నారు. కాగా ఇంటి తాళాలను దిండుకింద పెట్టుకుని నిద్రపోయాడు. కొంత సేపటికి మరలా వీరయ్య తన బామర్ది ఇంటికి వెళ్ళారు. ఈ క్రమంలో దిండు కింద ఉంచిన ఇంటి తాళాలను మరచిపోయారని పోలీసులకు తెలిపారు. సోమవారం వేకువజామున వీరయ్య భార్య నాగవల్లి ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపులు, బీరువా తలుపులు తెరచి ఉండి అందులో రూ.13లక్షలు పోయినట్లు ఈ మేరకు గుర్తించుకుని సదరు సంఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ట్రైనీ ఐపీఎస్ అంకిత స్వర్ణ మహావీర్, ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు రూరల్ సిఐ వి.శ్రీనివాసరెడ్డి, సంతనూతలపాడు ఎస్సై వి.ఆంజనేయులు, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్, టీసీఎస్ బృందం చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అంతే కాకుండా చోరీపై వారు వీరయ్య సతీమణి నాగవల్లి వీరయ్య మిత్రుడు సింగారెడ్డిని స్తానిక గ్రామస్తులు క్షుణ్ణంగా విచారించారు. దీనిపై ఎస్సై వి.ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే చోరీపై పోలీసు బృందం ముమ్మరంగా ఎంక్వైరీ చేపట్టారు.

చోరీకి గురైన నగదు బాధితుల గృహంలోనే లభ్యం:
ఇదిలా ఉండగా గడ్డం వీరయ్య గృహంలో చోరీకి గురైన రూ.13లక్షల సొమ్ము సదరు అతని ఇంటిలోనే లభ్యమైనట్లు తెలుస్తుంది. ముఖ్యంగా వీరయ్య మిత్రుడు సింగారెడ్డికి పొటేళ్ల అమ్మకంలో సగం డబ్బు రూ.6.50లక్షలు ఎగగొట్టేందుకు గాను బాధితుడు ఈ నాటకం ఆడినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# అరటి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - గొందిరెడ్డిపల్లిలో దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో:** అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తిప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు మండల పరిధిలోని గొందిరెడ్డి పల్లి గ్రామంలో అరటితోట దెబ్బతిన్న రైతు ఎర్రగుంట నాగిరెడ్డి వ్యవసాయ అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పరిశీలించారు. పంట నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే ఎకరాకు 10,000 చొప్పున 7.5 ఎకరాలకు ఎమ్మెల్యే సొంతగా తక్షణ సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే కార్మికులకు న్యాయం

## - సంక్షేమ పథకాలు ఎత్తేసి.. ఉపాధి లేకుండా చేశారు

## మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

**అనంతపురం, మే 1 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీతోనే కార్మిక లోకానికి న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మే డే సందర్భంగా కార్మిక లోకానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో పరిటాల రవీంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వారి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్మికులకు ఏ కష్టం ఉన్నా స్పందించే వారన్నారు. గతంలో మేడే వచ్చిందంటే ఎంతో సందడి చేసుకునే వారని, కానీ ఈ ప్రభుత్వంలో కార్మికుల కళ్లల్లో ఆనందం కనిపించడం లేదన్నారు. ఉపాధి అవకాశాలు తగ్గిపోయి ప్రభుత్వం నుంచి సంక్షేమం అందక వారి కుటుంబాలలో దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇసుక కొరత వలన భవన నిర్మాణ రంగంతోపాటు అనుబంధ రంగాల కార్మికులు ఉపాధికోల్పోయారన్నారు. మరోవైపు గతంలోకార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే బీమా అందేదని, అలాగే వారి కుటుంబాల్లో వివాహాలు జరిగితే ఆర్థిక సాయం కూడా ఇచ్చేవారన్నారు. కానీ ఇప్పుడు అలాంటి పథకాలేవి లేవన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్‌కు 140 సీట్లు ఖాయం

## ఎపిలో జగన్ పాలన హింసాత్మకం - పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు



బాలాజీ నివాసంలో పిసిసి అధ్యక్షున్ని కలిసిన నాయకులు

**హిందూపురం, మే 1 ప్రభాతవార్త** ప్రస్తుతం జరుగుతున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 140 సీట్లు గెలుచుకుని అధికారం కైవశం చేసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జోస్యం చెప్పారు. ఆయన కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వెళుతూ మార్గమధ్యంలో సోమవారం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంకు వచ్చారు. ఆ పార్టీ స్థానిక సీనియర్‌నేత బాలాజీమనోహర్ నివాసంలో అల్పాహారవిందు స్వీకరించారు. తదుపరి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు ఆనుకుని వున్న 12 జిల్లాల్లో తెలుగువారి ప్రాబల్యం ఎక్కువగా వుందని ఇక్కడ ఏపి నుండి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని చెప్పారు. తాను కూడా సీనియర్ నాయకులు రఘువీరారెడ్డితో కలిసి ఈ నెల 8వతేదీ వరకు ప్రచారంలో పాల్గొంటానన్నారు. అదేవిధంగా హిందూపురం నాయకులు కూడా వివిధ చోట్ల ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన హింసాత్మకంగా సాగుతోందని విమర్శించారు. అప్రజాస్వామికం, శాంతియుతంగా పోరాటాలు చేస్తే వారిపై దాడులు చేయడం, ప్రతిపక్షాలను అణిచివేయాలనుకోవడం దారుణమన్నారు. ఏపిలో కాంట్రాక్టర్లకు బిల్లులు రావాలంటే ప్రభుత్వానికి 40 శాతం పర్సంటేజీలు ఇవ్వకపోతే బిల్లులుకాని దుస్థితి నెలకొందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో అన్ని ఎమ్మెల్యే, ఎంపి స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల విజయవాడలో కాంగ్రెస్ అధ్యర్యంలో జరిగిన బహిరంగసభకు ప్రజల నుండి అనూహ్యమద్దతు వచ్చిందన్నారు. ప్రజల్లో నిశ్శబ్ద విప్లవం వస్తోందన్నారు. 2024 తరువాత 2029 ఎన్నికలలోపు ఏపిలో వైసిపి, టిడిపి, జనసేనలో ఏదో ఒక పార్టీ మాత్రమే వుంటుందని మిగిలినవి వుండవన్నారు. ఆ మూడు పార్టీలకు రానున్న ఎన్నికల్లో ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనన్నారు. కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం రానుందని గతంలో కాంగ్రెస్ హామి ఇచ్చిన విధంగా ఏపికి ప్రత్యేకహోదా, వెనుకబడిన జిల్లాలకు ప్యాకేజీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు అన్ని పార్టీలు అనుకూలమేనని లేఖలు ఇచ్చినప్పటికి తాము ఆనాడు అధికారంలో వున్నందున విభజనకు కాంగ్రెసే కారణమన్న నిందను ప్రజలు మోపారని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు కోటా సత్యం, కెటి శ్రీధర్, ఆదిమూర్తి, రవూఫ్, అమానుల్లా, యూనుస్, జమీల్, రామాంజినేయులు, పెనుకొండ నరసింహులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

# వర్సిటీలో మినీ మేనేజ్‌మెంట్ మీట్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే1, ప్రభాతవార్త:** ఈనెల 4,5,6 తేదీలలో మినీ మేనేజ్‌మెంట్ మీట్‌ను నిర్వహిస్తున్నట్లు కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య ఆర్ .శివరాం ప్రసాద్ తెలిపారు. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ అధ్యాపకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేనేజ్‌మెంట్ మీట్‌కు సంబందించిన పోస్టర్‌ను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఈ మీట్‌లో వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో ఉన్న ఎంబిఏ, ఎంకాం, ఎంహెచ్ఆర్ఎం, ఎంబిఏ (ఐబి), ఎంబిఏ (హెచ్ఎ)లతో పాటు అనుబంధ కళాశాలలకు చెందిన మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూపరాణి, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, తులసీదాసు, టూరిజం విభాగాధిపతి పూర్ణచంద్రరావు, అధ్యాపకులు డాక్టర్ రత్నకిషోర్, డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ కనకదుర్గ, అతిధి అధ్యాపకులు డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అశేష జనవాహిని మధ్య బ్రహ్మంగారి రథోత్సవం



**బ్రహ్మంగారి మఠం, మే 01 ప్రభాతవార్త :** భూత, భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞానం రచించి జనులను జాగృతపరిచిన మహా యోగి శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ సంవత్సరం ఆరాధన గురుపూజ మహోత్సవాలను ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మహోత్సవాల సందర్భంగా ఐదవ రోజు సోమవారం అశేష భక్త జనం మధ్య బ్రహ్మంగారి రథోత్సవం కన్నుల పండువగా శోభాయమానంగా ముందుకు కదిలింది. ముందుగా బ్రహ్మ రథానికి పూర్వపు మఠాధిపతి కుమారులైన వెంకటాద్రి స్వామి, వీరంభట్లయ్య, వీరభద్రయ్య, దత్తాత్రేయ, గోవిందుస్వామి, ఈశ్వరీదేవి మఠం పీఠాధిపతి శివకుమార స్వామి మరియు ఆర్డీవో వెంకట రమణ, శాసన సభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి పూజలు నిర్వహించి బ్రహ్మ రథాన్ని ముందుకు కదిలించారు. బ్రహ్మరథం కదిలినప్పటి నుండి జై వీరబ్రహ్మం జై గోవిందమాంబ జై అంటూ నినాదాలతో మఠం పుర వీధుల గుండా భక్తులకు దర్శనమిస్తూ సాగిన బ్రహ్మరథం గుడి దగ్గరికి చేరుకోవడంతో భక్తులు పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహోత్సవాలకు డిఎస్పీ మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో సీఐ నరేంద్ర రెడ్డి, ఎస్ఐ విద్యా సాగర్ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం అందించిన సేవలు అభినందనీయం అని వారికి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరయ్యా చారి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ ఉత్సవాలలో ఎస్ఐ విద్యా సాగర్ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. బ్రహ్మ రథం కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపి వీరనారాయణ రెడ్డి, తహసీల్దారు ఈశ్వరయ్య, ఎంపీడీవో వెంగమునిరెడ్డి, పంచాయతీ సెక్రటరి సురేష్ బాబు తదితర శాఖల అధికారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి విశ్వవ్యాప్తం - అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకల్లో ఎపి ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారుడు ఎం.జ్ఞానేంద్రరెడ్డి

**సచివాలయం. మే 1. ప్రభాతవార్త.** సింగపూర్ తెలుగు సమాజం అధ్వర్యంలో 01-05-2023న సింగపూర్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారులు ఎం.జ్ఞానేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానేంద్రరెడ్డి మాట్లాడుతూ సింగపూర్ తెలుగు సమాజం చేస్తున్న అనేక విశిష్ట సేవలను ఆయన గుర్తు చేశారు. తెలుగు సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయడంలో సింగపూర్ తెలుగు సమాజం ఒక వారధిలా పనిచేస్తు అందరి ప్రశంసలు అందుకుంటుందన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదని, శ్రమ దోపిడిని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే మేడే అన్నారు. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం ఫలితంగా అమెరికా, యూరప్ దేశాలల్లో అనేక భారీ పరిశ్రమలులు స్థాపించారని, ఆ పరిశ్రమల్లో గాలి, వెలుతురు, కనీస సౌకర్యాలు లేకుండా రోజుకు 16 నుండి 18 గంటల పాటు కార్మికులతో పని చేయించుకునేవారని, దీనిని నిరసిస్తూ 1886 మేలో చికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు బీజం వేసిందన్నారు. క్రమంగా జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరిందన్నారు.

వెట్టిచాకిరి మేం చేయలేం అంటూ ఎదురించి పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదించి కార్మికులంతా ఐక్యంగా పోరాటాలు చేయడం వలనే ఈ రోజు ప్రతి కార్మికుడు 8 గంటలు పనిచేసి, మిగితా సమయం విశ్రాంతి పొందుతున్నారని, ఇది కార్మికులు సాధించిన విజయం అన్నారు. దీనిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కార్మికులు చేసిన త్యాగాలను స్మరించుకొంటూ మే 1వ తేదిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకొంటున్నామని తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కార్మికులకు అందచేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి మరియు రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి సింగపూర్లో ఉన్న తెలుగు ప్రజలకు, పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా గాయకులు మరియు శాసనమండలి సభ్యులు జి.వెంకన్న, సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మరెడ్డి మరియు మాజీ అధ్యక్షులు కోటిరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 'కర్ణాటక సరిహద్దు జిల్లాల్లో 45 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం'

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్ రెడ్డి

**సచివాలయం, మే1, ప్రభాతవార్త:** మే 10వ తేదీన కర్నాటక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్రమ మద్యం, డబ్బు వంటివి అక్రమ రవాణా చేయకుండా నియంత్రించేందుకు మొత్తం 45 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్ రెడ్డి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. సోమవారం ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ సహచర కమీషనర్లు గోయల్, పాండేలతో కలిసి కర్నాటక రాష్ట్రంతో సరిహద్దు కలిగిన కర్నాటక సహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, గోవా, కేరళ, తమిళనాడు రాష్ట్రాల ఛీఫ్ సెక్రటరీ, డీజీపీ, సీఈవో ఇతర సీనియర్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంతో సరిహద్దు కలిగిన జిల్లాల్లో పోలీస్, ఎక్సైజ్, వాణిజ్య, పన్నులు, రెవెన్యూ తదితర విభాగాల అధికారులు సిబ్బందితో కూడిన 45 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకూ 3వేల 8 లీటర్ల అక్రమ ఐఎంఎఫ్ఎల్ లిక్కర్‌ను, ఒక్కొక్కటి 90 మిల్లీ లీటర్లు కలిగిన 444 టెట్రా ప్యాక్‌లను, రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆయా చెక్ పోస్టులలో నిరంతరం నిఘా పెట్టామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరిష్ కుమార్ గుప్తా, గ్రేహౌండ్స్ అదనపు డిజిపి ఆర్కే మీనా, ఎస్ఈబి డైరెక్టర్ రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికే ఆదర్శం.. సచివాలయ వ్యవస్థ - రూ.4కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి

**పులివెందుల రూరల్, మే 1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. సోమవారం వేముల మండలంలోని మీదిపెంట్ల పంచాయతీ పరిధిలోని భూమయ్యగారిపల్లెలో రూ.4కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, వేముల మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు కోగటం వెంకట బయపురెడ్డి, పీసీబీ రాష్ట్ర డైరెక్టరు శివక్రిష్ణారెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవితో కలిసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నాటి ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఏదైతే మాట ఇచ్చారో దానికి కట్టుబడి బాధ్యతలు చేపట్టిన వెంటనే వందశాతం హామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. సచివాలయ ఉద్యోగుల ఎంపికలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా రాష్ట్రంలో 36వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. దాదాపు రూ.కోటి వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.3కోట్లతో నిర్మించిన సాయిబాబా కల్యాణ మండపాన్ని వారు ప్రారంభించారు. అంతకుముందు జడ్పీటీసీ సభ్యుడు కోగటం వెంకట బయపురెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా, అంకాలమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ అవినాష్‌రెడ్డిని, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, భూమయ్యగారిపల్లె, మీదిపెంట్ల గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ రాజారెడ్డి, మండల పరిశీలకులు రామలింగారెడ్డి, వైకాపా నాయకుడు చల్లా వెంకట నారాయణ, యువ నాయకులు నాగేళ్ల పవన్ విశ్వేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రవీంద్ర, వంశీ, మాజీ ఎంపీటీసీ శ్రీరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మరకా మల్లారెడ్డి యాదవ్, సర్పంచి వేమయ్య, మాజీ సర్పంచి నాగిరెడ్డి యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, డీఈ రవీంద్ర, ఏఈలు అబ్దుల్లా, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ - ఎ ++ గుర్తింపు

**గండేపల్లి, మే 01, (ప్రభాతవార్త ):** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య క్యాంపస్ వద్ద గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అటానమస్‌కు నాక్ -ఎ++ గుర్తింపు లభించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ కళాశాలలో గల ల్యాబ్, లైబ్రరీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించిన త్రిసభ్య బృందం సిఫారసు మేరకు తమ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు 3.60 స్కోర్‌తో నాక్ ఎ++ గుర్తింపు లభించినట్లు సతీష్‌రెడ్డి తెలిపారు. భారతదేశంలోని విద్యా సంస్థల, యూనివర్సిటీల యొక్క క్వాలిటీ స్టేటస్, కరిక్యులం, టీచింగ్, లెర్నింగ్, ప్రాసెస్, ఫ్యాకల్టీ, రీసర్చ్ కళాశాల మౌలిక వసతుల ఆర్థిక వనరుల తదితర అంశాలకు ప్రాధాన్యత క్రమంలో ప్రమాణాలుగా తీసుకుని ఈ గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, డీన్‌లు డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ జి.సురేష్, డాక్టర్ కెవిఎస్ రామచంద్ర మూర్తి, డాక్టర్ టి.నరేంద్రుడు, ప్రో.జె. పవన్, ప్రో.జె.డి.వెంకటేష్ విభాగాధిపతులు పాల్గొన్నారు.




# గుంటూరు తూర్పులో టిడిపి నిరసన

## పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట

## అక్రమాలకు అడ్డాగా వైఎస్సార్సీ పాలన: నసీర్ ధ్వజం

**గుంటూరు, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అక్రమాలకు అడ్డాగా జగన్ ప్రభుత్వపాలన సాగుతోందని గుంటూరు' తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ విమర్శించారు.. తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పిలుపు మేరకు సోమవారం గుంటూరు' తూర్పు' నియోజకవర్గంలో స్థానిక బస్టాండ్ వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా' జగనాసుర అవినీతి సిఎం' పేరిట గడ్డిబొమ్మను దహనం చేసే యత్నంలో పోలీసులకు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది.. ఈ ఘటనలో కార్యకర్తలకు స్వల్పగాయాలయ్యాయి. నసీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో రాక్షస పాలనకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. సిఎం జగన్ పాలనలో అవినీతి అక్రమాలు, దోపిడీలు, మాదకద్రవ్యాలు, ఇసుక మాఫియా, భూ కబ్జాలు, ఇలా అనేక అరాచక శక్తులను వైకాపా ప్రభుత్వం పోషిస్తోందని దుయ్యబట్టారు.. సైకో పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు.. ప్రజలకు ఈ రాక్షస పాలన నుంచి విముక్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తెదేపా గుంటూరు సిటీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సౌపాటి రత్నం, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, మహంకాళి నరసింహారావు, బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు పటాన్ జమీర్, ఎంఇ హుస్సేన్, ఆఫీజ్, అఫ్రోజ్, గుడిమెట్ల దయారత్నం, గుడిపల్లి వాణి,విజయలక్ష్మి, మల్లికా, వంగర ఏడుకొండు, మాదాసు మురళి, కొండెపు శేఖర్, ఎర్రగుంట్ల ఆనంద్, గుడిపల్లి నవీన్, తాడివాక సుబ్బారావు, రాచకొండ లక్ష్మయ్య, రహమాన్, మాజీ కార్పొరేటర్ బాషి తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్ సగం పూర్తయినా రాణింపులేని క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభం అయి సగం రోజులు గడిచి ముగింపుదశకు వచ్చేస్తున్నా ఇప్పటికీ జూలు విదల్చని క్రికెటర్లు ఉన్నారు. వీరిని కోట్లు ఖర్చుచేసి ఫ్రాంఛైజీలు కొనుగోలుచేసినా ఆస్థాయిలో వీరు రాణించకపోవడం గమనార్హం. కెకెఆర్ క్రికెటర్ ఆండ్రూ రస్సెల్ ఈసీజన్‌లో దారుణమైన ఆటతీరుతో ఉన్నాడు. ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో కేవలం 142 పరుగులుచేసాడు. విజేతగా నిలిపే ఇన్నింగ్‌స ఒక్కటీ లేదు. బౌలింగ్‌లోకూడా రాణించలేదు. పృథ్వీషా టీమ్ ఇండియాలోకి ఆతడిని ఎందుకు తీసుకోడంలేదు అనే ప్రశ్నకు ధీటుగా ఈసీజన్‌లో ఆరుమ్యాచ్‌లు ఆడిన పృథ్వీ కేవలం 47 పరుగులే చేసాడు. పేలవమైన ఫామ్ వల్లనే టీమిండియాలోకి రాలేకపోతున్నట్లు ఫ్యాన్స్ చెపుతున్నాడు. పృథ్వీ కేవలం ఎనిమిది బౌండరీలు చేసాడు. స్ట్రైకిరేట్ కూడా గొప్పగాలేదు. ఇక సెకండ్‌డౌన్‌లో బ్యాటింగ్‌కువచ్చే మొయిన్ ఆలీ ఆటతీరు కూడా అంతంతమాత్రంగానే ఉంది. సిఎస్కేలో ఓపెనర్లు రుతురాజ్ దేవన్‌కాన్వేతోపాటు దూబె ఆడుతుండటంతో మొయిన్ ఆలీ రాణించకపోయినా నడుస్తోంది.

ఇక సిస్కే మరో ఆటగాడు అంబటిరాయుడకి ఈ సీజన్ డిజాస్టర్ అనే చెప్పాలి. ఇంపాక్ట్‌ప్లేయర్ జట్టులోకి వచ్చినా తన ప్రభావం లేదు. తొమ్మిది మ్యాచ్‌ల్లో ఏడు ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌చేసి 83 పరుగులే చేసాడు. గతసీజన్‌లో సూపర్‌ఫినిషర్ అయిన దినేశ్‌కార్తీక్ పేలవమైన ఫామ్‌తో ఉన్నాడు. ఆర్సీబీ నమ్మకం ఉంచినా నిలబెట్టుకోలేక పోతున్నాడు. మ్యాచ్‌లు ముగించాల్సిన సమయంలో ఔట్ అయి నిరాశకు గురిచేస్తున్నాడు.

కోల్‌కత్తా జట్టులో సునీల్‌నరైన్ బ్యాటింగ్ బౌలింగ్ విభాగాల్లోకూడా ఫెయిల్ అవుతున్నాడు. ఇప్పటివరకూ కేవలం 13 పరుగులేచేసాడు.

అలాగే రాజస్థాన్ జట్టులో రియాన్‌పరాగ్ కూడా ఘోరంగా ఉన్నాడు. కేవలం 54 పరుగులేచేసాడు. వింతచేష్టలతో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యే ఈ క్రికెటర్ ఈ ఐపిఎల్‌లో ఘోరంగా విఫలం అవుతున్నాడు. 13.25 కోట్లను వెచ్చించి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సెంచరీ సాధించాడు. మిగిలినవాటిలో దారుణంగా ఫెయిల్ అయ్యాడు. ఏడు మ్యాచ్‌ల్లో 63 పరుగులుమాత్రమేచేసాడు. ఒక్క మ్యాచ్‌లోమాత్రమే సెంచరీ సాధించాడు.

ఇక రాహుల్‌త్రిపాఠి, మయాంక్ అగర్వాల్, ఐడెన్ మార్‌క్రమ్ నుంచి కూడా మంచి ప్రదర్శనను ఆశించలేకపోయారు ఫ్యాన్స్. వృద్ధిమాన సాహా గత ఏడాది ఓపెనర్‌గా వీర విహారంచేసాడు. ఈసారి ఆజోరుకు కళ్లెంవేసినట్లుగా ఆడుతున్నాడు.

శుభమన్‌గిల్ దూకుడుగా ఆడుతుంటే సాహా వెనుకబడి పోయాడు. వీరంతా విశేష కృషిచేయకపోతే వీరి ఫ్రాంఛైజీలకు ట్రోఫీపై ఆశలు చచ్చి పోతాయనడంలో సందేహంలేదు.



## గుజరాత్ టైటాన్స్‌తో ఢిల్లీ కేపిటల్స్ ఢీ

### నేడు అహ్మదాబాద్ స్టేడియంలో 44వ ఐపిఎల్ మ్యాచ్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వరుసవిజయాలతో జోరుమీదున్న గుజరాత్ టైటాన్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. మంగళవారం అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియంలో ఢిల్లీకేపిటల్స్‌తో తలపడుతోంది. ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరుమ్యాచ్‌లు గెలిచి ప్లేఆఫ్స్‌కు అడుగుదూరంలో గుజరాత్ టైటాన్స్ నిలవగా ఎనిమిది మ్యాచ్‌ల్లో రెండుమాత్రమే గెలిచిన ఢిల్లీకేపిటల్స్ పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో ఉంది. టేబుల్‌టాపర్, లాస్ట్‌ప్లేస్‌టీమ్ మధ్య జరుగుతున్న ఈమ్యాచ్‌పై ఆసక్తి పెరుగుతోంది. గుజరాత్ టైటాన్స్‌ప్రస్తుతంపైచేయిలో ఉంది. ఢిల్లీ కేపిటల్స్ జీటీతో ఏమేరకు పోరాడుతుందన్నది ఆసక్తిగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్‌లో పటిష్టంగా ఉన్న గుజరాత్ టైటాన్స్ సమిష్టిగా రాణిస్తూ విజయాలందుకుంటున్నది. ఏ ఒక్కరిపైనా ఆధారపడకుండా మ్యాచ్‌కు ఒకరు విన్నర్‌గా నిలుస్తుండటంతో ఆజట్టుకు తిరుగులేదు. మోహిత్‌శర్మ గాయపడటంతో ఆతడు ఫిట్‌గా లేకుంటేనే శివమ్ మావిని బరిలోకి దించుతుంది. ఓపెనర్లు వృద్ధిమాన్ సాహా, శుభ్‌మన్‌గిల్ అదిరిపోయే బోణీచేస్తారు. హార్దిక్ పాండ్యా, విజయ్‌శంకర్ మిడిలార్డరులో సత్తాచాటుతున్నారు. ఫినిషర్లుగా డేవిడ్‌మిల్లర్, రాహుల్ తెవాటియాకు తిరుగులేదు. స్పిన్నర్ రషీద్‌ఖాన్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోనూ జట్టుకు అండగా ఉన్నాడు. మహ్మద్‌షమీ, మోహిత్‌శర్మ, జోష్ లిటిల్‌పేస్ బాధ్యతలుమోస్తున్నారు. నూర్ అహ్మద్ స్పెషలిస్టు స్పిన్నర్‌గా సత్తా చూపిస్తాడని అంచనా. శ్రీలంక ప్లేయర్ దసన్ షనక, వెస్టిండీస్ ప్లేయర్ అల్జారీ జోసెఫ్ ఈమ్యాచ్‌కు బెంచ్‌కే పరిమితం అవుతారని చెపుతున్నారు. ఢిల్లీకేపిటల్స్‌తో ఆడే గుజరాత్ టైటాన్స్ తుదిజట్టులో వృద్ధిమాన్‌సాహా, శుభమన్‌గిల్, హార్దిక్ పాండ్యా, విజయ్‌శంకర్, డేవిడ్ మిల్లర్, రాహుల్ తేవాటియా, రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్, మహ్మద్ షమీ,మోహిత్‌వర్మ, శివమ్‌మావి, జోషువా లిటిల్ వంటివాళ్లు రెడీ అవుతున్నారు.


## ధోనీకి రిటైర్మెంట్ ఆలోచన లేదు!

### సిఎస్కే హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసులో ఉంది. కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోనీ నాయకత్వంలో సిఎస్కేముందుకు సాగుతోంది. ఈక్రమంలో ప్రతి ఒక్కరికీ తలెత్తే అనుమానం వచ్చే సీజన్‌లో ధోనీ ఆడతాడాలేడా అన్నదే ఇపుడు ఉత్కంఠగా ఉంది. ప్రస్తుత సీజన్‌లో మోకాలి నొప్పితో బాధపడుతూనే జట్టునునడిపిస్తున్నాడు. ఎలాగైనా టైటిల్‌నెగ్గి ముంబయితో సమంగా ఐదుసార్లు ఛాంపియన్‌గా సిఎస్కేను నిలపాలన్న తాపత్రయంలో ఉన్నాడు. సిఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ధోనీ నిష్క్రమణంపై స్పందించాడు. పంజాబ్‌చేతిలో చివరి బంతికి ఓటమి పాలయిన అనంతరం ఫ్లెమింగ్‌మాట్లాడుతూ ధోనీ ఎప్పుడూ రిటైర్మెంట్‌పై ప్రత్యేకించి చెప్పలేద న్నాడు. ఇదే చివరి సీజన్ అని ధోనీ ఎప్పుడూ చెప్పలేదు. ఆ ఆలోచనకూడా ప్రస్తుతానికి లేదు. ఈసీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడంపైనే దృష్టిపెట్టామని స్టీఫెన్ ఫ్లెమింగ్ చెప్పాడు. అయితే కోల్‌కత్తా మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ తన ఐపిఎల్ కెరీర్ చివరిదశలో ఉందని, ఇక్కడకు వచ్చినవారంతా వీడ్కోలు పలికేందుకు వచ్చినట్లుగా ఉందని చెప్పాడు. గత సీజన్‌లోకూడా ధోనీ ఇలాగే వ్యాఖ్యలుచేయడంపై సందేహాలు వచ్చినా ఈసీజన్‌లో సీఎస్కేను నడిపించాడు. ఈక్రమంలో తన హోంగ్రౌండ్‌లోనే ఐపిఎల్‌కు వీడ్కోలుపలుకుతానని గతంలో చెప్పిన ధోనీ ఇపుడు తన అంతరంగాన్ని బయటపెట్టడంలేదు.

## అనుష్కకు కోహ్లీ పుట్టినరోజు ట్వీట్ వైరల్!



**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ విరాట్‌కోహ్లీ సతీమణి బాలివుడ్‌నటి అనుష్కశర్మ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంది. ఇప్పటివరకూ ఎవ్వరికీ తెలియని ఫోటోలను కోహ్లీ తన సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. వీటితోపాటు తన ప్రియమైన భార్యకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పాడు. ప్రస్తుతం ఈఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అనుష్క 35వ ఏట అడుగు పెట్టింది. అన్ని కష్టాలు,సుఖాలు అన్నింటిలో నిన్ను ప్రేమిస్తూనే ఉంటా. నా అన్నీ అయిన నీకు హ్యాపీ బర్త్‌డే అని పోస్టుపెట్టాడు. ఇద్దరూ 2017 డిసెంబరులో పెళ్లిచేసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. కోహ్లీ ఫామ్ కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నపుడు అనుష్క ఆతని వెన్నంటి నిలిచింది. కోహ్లీ పలు సందర్భాల్లోకూడా బయటపెట్టాడు. టెస్టు కెప్టెన్సీకి వీడ్కోలు పలికినపుడు అనుష్క ఎమోషనల్ పోస్టు పెట్టింది.

కోహ్లీ మళ్లీ ఫామ్ అందుకున్న తర్వాత తను బాదిన సెంచరీలను సెలబ్రేట్ చేసుకునే సమయంలో తన పెళ్లి ఉంగరాన్ని ముద్దాడిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ఐపిఎల్ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లకు కోహ్లీతోపాటు అనుష్క కూడా హాజరవుతోంది. ఆర్సీబీకి మద్దతు తెలుపుతోంది. గ్రీన్‌డ్రెస్‌లో ఆర్సీబీ మ్యాచ్ గెలిచిన తర్వాత కోహ్లీ ఆమెకు గాల్లో ముద్దులుపంపించిన ఫోటోలు తెగవైరల్ అయ్యాయి.

## పంత్ నేర్చుకున్న క్రికెట్‌క్లబ్‌కు ఎవిక్షన్ నోటీసులు

**డెహ్రాడూన్:** టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్‌కు క్రికెట్ పాఠాలు నేర్పిన క్లబ్‌కు తొలగింపు నోటీసులు అందాయి. ఈ వార్త విన్న రిషబ్‌పంత్ ఎంతో బాధపడ్డాడు. న్యూఢిల్లీలోని వెంకటేశ్వర కళాశాలలో సోనెట్‌క్లబ్ ఉంది. ద్రోణాచార్య అవార్డుగ్రహీత అయిన తారక్ సిన్హా ఈక్లబ్‌లో యువతకు క్రికెట్‌పాఠాలు నేర్పేవారు. ఇప్పటి వరకూ ఈ క్లబ్‌లో 12 మంది భారత క్రికెటర్లు ఓనామాలు నేర్చుకున్నారు. వీరిలో పంత్‌కూడాఒకడు. ఈ క్రమంలోనే తొలగింపుల వార్తపై పంత్ స్పందించాడు. ఎంతోమంది అంతర్జాతీయ క్రికెటర్లను తయారుచేసిన చేస్తున్న నా క్లబ్‌కు ఎవిక్షన్ నోటీసు అందినట్లు తెలిసి ఎంతో బాధపడినట్లు చెప్పాడు. నా క్రికెట్ కెరీర్‌కు ఈక్లబ్ ఎంతో కీలకపాత్రపోషించిందని, నావంటివారు ఎందరికో ఈ క్లబ్ ఎంతోచేసిందని, మా అందరికీ ఇది ఇల్లువంటి క్లబ్ అని పేర్కొన్నారు. 1969లో ఈక్లబ్‌ను తారక్‌సిన్హా ప్రారంభించారని, కాలేజికన్నా ముందు ఈ క్లబ్, బిర్లాస్కూల్, అజ్మల్ ఖాన్ పార్కు, డిసిఎం గ్రౌండ్, పిజిడిఎవి కాలేజి, రాజధాని కాలేజ్ పిక్నిక్ హబ్‌వంటి ప్రాంతాల్లో నడిచింది. ప్రస్తుతం కాలేజిమేనేజ్‌మెంట్ చేతులుమారడంతో కొత్తగా వచ్చిన మేనేజ్‌మెంట్ 22 ఏళ్లుగా కాలేజిలో ఉన్న క్లబ్‌ను తమ క్యాంపస్‌నుంచి తీసేయాలని ఎవిక్షన్ నోటీసులు పంపించింది. ఈనిర్ణయాన్ని మరోసారి పునరాలోచన చేయాలని రిషబ్‌పంత్ యాజమాన్యాన్ని కోరాడు.

## నాకు ఆ క్రికెటర్ అంటే వల్లమాలిన పిచ్చి

### తన ఫేవరెట్ క్రికెటర్ పేరుచెప్పిన రష్మిక



**న్యూఢిల్లీ:** సౌతిండియా స్టార్ హీరోయిన్ పాన్‌ఇండియా బ్యూటీ రష్మిక మందన్న తన ఫేవరెట్ క్రికెటర్‌పై మనసు పారేసుకుంది. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అంటే తనకు పిచ్చి అని వెల్లడించింది. స్టార్ స్పోర్ట్స్‌తో చిట్‌చాట్‌చేసిన రష్మిక కోహ్లీ దూకుడు, బ్యాటింగ్‌శైలి తనకు చాలా నచ్చుతాయన్నది. బెంగళూరు అమ్మాయిగా ఆర్సీబీజట్టునే అభిమానిస్తానని వెల్లడించింది. నేను బెంగళూరు వాసిని. కర్ణాటక అమ్మాయిని, మాకు ఈసాకప్ నమ్దేస్లోగన్ ఉంది దీనిగురించి ప్రత్యేకించి చెప్పాల్సింది లేదు. ఈసారి ఆర్సీబీఫైనల్‌కు వెళుతుందని భావిస్తున్నానని తెలిపింది. కోహ్లీ బ్యాటింగ్, దూకుడు నచ్చుతాయని రష్మిక తెలిపింది. పుష్ప మూవీతో దేశవ్యాప్తంగా గుర్తింపుసాధించిన రష్మిక పుష్ప2లోకూడా నటిస్తోంది.

# జెపి మోర్గాన్ అధీనంలోకి ఫస్ట్ రిపబ్లిక్




**కాలిఫోర్నియా, మే 1:** అమెరికాలోని ఫస్ట్‌రిపబ్లిక్ బ్యాంకును జెపిమోర్గాన్ బ్యాంకు తన అధీనంలోకి తెచ్చుకుంది. అమెరికాలో వరుసగామూడో బ్యాంకు కుప్పకూలిన తర్వాత అమెరికా రెగ్యులేటర్ ఈ బ్యాంకులను తమ అధీనంలోకి తెచ్చుకుంది. ఆ తర్వాత జెపిమోర్గాన్ ఛేజ్‌బ్యాంకు మొత్తం డిపాజిట్లన్నింటినీ తన అధీనంలోకి తీసుకుంది. బ్యాంకు మొత్తం ఆస్తులన్నింటినీ తమ పరిధిలోకి తీసుకున్నట్లు బ్యాంకు ప్రకటించింది. బీమా రహిత డిపాజిట్లను కూడా తాము హస్తగతంచేసుకున్నట్లుప్రకటించింది. ఫెడరల్ డిపాజిట్ బీమా సంస్థ బ్యాంకుకు రిసీవర్‌ను కూడాప్రకటించింది. కాలిఫోర్నియా ఆర్థికపరిరక్షణ సంస్థ సైతం బ్యాంకుపై అన్ని లావాదేవీలను జెపిమోర్గాన్‌కు అందించినట్లు ప్రకటించింది. జెపిమోర్గాన్ బ్యాంకు ఆస్తులను మొత్తం కొనుగోలుచేసేందుకు ఎఫ్‌డిఐసి కూడా అనుమతినిచ్చింది. ఎఫ్‌డిఐసి కూడా బ్యాంకు మొత్తం ఆస్తులన్న జెపిమోర్గాన్‌కు వెళతాయని వెల్లడించింది. ఈ ఏడాదిలోనే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకుషేర్లు 97శాతం వరకూ క్షీణించాయి. దీనితో డిపాజిట్లలో కూడా తగ్గుదల భారీగా నమోదయింది. బ్యాంకు ఫెడరల్ రిజర్వునుంచి భారీ మొత్తం రుణం తీసుకుని కార్యకలాపాలను నిర్వహించడం కూడా బ్యాంకు నిర్వహణ వ్యయం పెరిగింది. తక్కువ మార్జిన్లకారణంగా బ్యాంకు పూర్తిగా నష్టాల్లో కూరుకుని పోయింది. బ్యాంకు షేర్లుపడిపోవడంతో బ్యాంకు సిఇఒ మిచేల్ రాఫ్లర్ కంపెనీ స్టాక్ భారీ స్థాయిలో దిగజారిందని కూడా ఈనెల 24వ తేదీ ప్రకటించారు. అలాగే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు సలహాదారులు కూడా అమెరికాలోని దిగ్గజ బ్యాంకుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బ్యాంకు యాజమాన్యానికి ఒక ప్రతిపాదనను కూడా అందించారు. ముందు మార్కెట్‌రేట్‌కంటే ఎక్కువకు ఫస్ట్ రిపబ్లిక్ బాండ్లను జారీచేయాలని, ఆ తర్వాత బ్యాంకు ప్రత్యామ్నాయ వనరులనుంచి నిధులు సమీకరించుకోవాలని సూచించారు. బ్యాంకు 30 బిలియన్ డాలర్ల డిపాజిట్ కూర్పును పక్కనపెడితే నిధుల సమీకరణపట్ల ఏకాభిప్రనాయానికి రాలేదు. దీనితో బ్యాంకుల క్రమబద్ధీకరణ సంస్థ చర్యలు తీసుకుంది. దీనివల్లనే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు 38ఏళ్ల అనుభవానికి గండిపడింది.

## వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గింపు

**వాణిజ్యం**

**న్యూఢిల్లీ, మే 1 :** వాణిజ్య వంటగ్యాస్‌ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. నగరాల్లో భౌగోళిక స్వరూపం ఆధారంగా సిలిండర్‌ధరలు 19 కిలోల సిలిండర్‌కు 171.50 రూపాయలుచొప్పున తగ్గాయి. వంటగ్యాస్ గృహావసరాలకోటాకు మాత్రం ఎలాంటి మార్పులు లేవు. కోల్‌కత్తాలో ఈ సిలిండర్‌ధర 1960.50 రూపాయలుకాగా ముంబయిలో 1808 రూపాయలుగా ఉంది. చెన్నైలో ఇపుడు 2021 రూపాయలుగా 19 కిలోల సిలిండర్‌ను పంపిణీ చేస్తారు. గడచిన రెండు నెలలుగా ముడిచమురు ధరలు గణనీయంగా తగ్గుతున్నాయి. దీనితో దేశీయ ఎల్‌పిజి సిలిండర్‌ధరలు కూడా తగ్గాయి. నిత్యావసరాల ధరలు పెరుగుతుండటంతో కొంతమేర గృహావసరాల బడ్జెట్ పెరుగుతూ వస్తోంది. అయితే దేశీయంగా కొన్ని ఆహార ఉత్పత్తులధరలు తగ్గడంతో కొంతమేరకస్టమర్లకు ఉపశమనం కలుగుతోంది. గత మార్చినెలలో వాణిజ్య సిలిండర్‌ధరలను 350.50చొప్పున పెంచాయి. గృహావసరాల సిలిండర్‌ను రూ.50 చొప్పున పెంచిన సంగతి తెలిసిందే.



## ఎల్ఐసి ఛైర్మన్‌గా సిద్ధార్ధ మొహంతి




**ముంబయి, మే 1:** కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగంలోని జీవితభీమా సంస్థకు ఛైర్మన్‌గా సిద్ధార్ధ మొహంతిని నియమించింది. 2024 జూన్ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఆ తర్వాత ఆయన కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా 2025 జూన్ ఏడవ తేదీ వరకూ కానీ లేదా 62 ఏళ్లు వచ్చేంత వరకూ కాని కొనసాగుతారు. లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ ఆయనే పదవిలో ఉంటారు. 2025 జూన్ నాటికి మొహంతి సూపరా న్యుయేషన్ కాలానికి చేరుకుంటారు. ఆర్థికసేవల సంస్థల బ్యూరో గత మార్చిలోనే ఎంపికచేసిన అభ్యర్థుల్లో సిద్ధార్ధ మొహంతిని జాబితా చేసింది. నిబంధనలప్రకారం ఛైర్మన్‌ను కంపెనీ నలుగురు మేనేజింగ్ డైరెక్టర్లందరూ కలిసి ఎంపికచేయాలి. ప్రభుత్వం ఇందుకు సంబంధించి తుదినిర్ణయం తీసుకుంటుంది. అగదికూడా ఎఫ్ఎస్ఐబి సిఫారసులకు లోబడే ఉంటుంది.




## కోటక్ బ్యాంకు నికర లాభం 10,939 కోట్లు


**ముంబయి, మే 1:** ప్రైవేటు రంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంకు పనితీరు పటిష్టంగా ఉంది. నాలుగోత్రైమాసికంలో బ్యాంకు అంచనాలను తిరగరాసింది. బ్యాంకు పన్నుల చెల్లింపుల అనంతరం నికరలాభం 10,939 కోట్లకు చేరింది. అంతకుముందు త్రైమాసికంలో 8573 కోట్లవరకే ఉన్న బ్యాంకు లాభాలు 28శాతం వార్షికపద్ధతిన పెరిగాయి. అలాగే నికరలాభాలుపెరగడంతో బ్యాంకు వాటాదారులకు డివిడెండ్‌ను కూడాప్రకటించింది. బ్యాంకు డైరెక్టర్లబోర్డు డివిడెండ్ పంపిణీకి ఆమోదం తెలిపింది. ప్రతి వాటాకు 1.50 రూపాయలుచొప్పున డివిడెండ్ పంపిణీచేయాలని నిర్ణయించారు. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం 21,552 కోట్లుగా ఉంది. కంపెనీ వడ్డీ మార్జిన్ కూడా 5.33శాతంనుంచి 5.75శాతానికి పెరిగింది. నిర్వహణ లాభాలు కూడా 12,051 కోట్లనుంచి 14,848 కోట్లకుపెరిగాయి. వార్షిక పద్ధతిలో 23శాతం వృద్ధిని నమోదుచేసాయి. కస్టమర్ ఖాతాలపరంగా కోటక్‌బ్యాంకుకు ప్రస్తుతం 2.2 మిలియన్ల కొత్తకస్టమర్లుచేరినట్లు వెల్లడించింది. దీనితో బ్యాంకుపరిధిలో మొత్తం 41.2 మిలియన్ల మంది ఖాతాదారులున్నట్లు వెల్లడించింది. గత ఏడాది 32.7 మిలియన్లతోపోలిస్తే భారీ వృద్ధిననమోదుచేసింది. బ్యాంకు నికర ఆస్తులు మొత్తంగాచూస్తే 3,52,652 కోట్లుగా ఉన్నాయి. నికర అడ్వాన్సులు 18శాతంపెరిగి 3,19,861కోట్లువరకూ ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. కాసా నిష్పత్తి 52.8శాతంగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.78శాతంగా ఉన్నాయి. నికర నిరర్థక ఆస్తులు 0.37శాతంగా ఉన్నట్లు వెల్లడి అయింది.బ్యాంకు మూలధన సమన్వయ నిష్పత్తిని చూస్తే ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి 21.8శాతంగా ఉంది. కోటక్ బ్యాంకుషేర్లుప్రస్తుతం 1937.70 రూపాయలుగా కొనసాగుతున్నాయి.1.48శాతం వృద్ధిననమోదుచేసింది. 52వారాల గరిష్టంలో 1997కి చేరిన షేరు 52 వారాల కనిష్టంలో 1630చొప్పున ట్రేడ్ అయింది. గడచిన ఏడాదికాలంగా షేర్‌లు 8.31శాతం వృద్ధిని నమోదుచేసాయి. మూడేళ్లలో 42.8శాతం వృద్ధిసాధించినట్లు బ్యాంకు సిఇఒ ఎండి వెల్లడించారు.

## ఐడిఎఫ్‌సి బ్యాంకు నికరలాభం రూ.803 కోట్లు




**ముంబయి, మే 1:** ఐడిఎఫ్‌సి బ్యాంకు మార్చిత్రైమాసికంలో నికరలాభాలు గణనీయంగాపెరిగాయి. 803 కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. గత ఏడాది ఇదేకాలంలో 343 కోట్లు మాత్రమే సాధించిన బ్యాంకు లాభాలు గణనీయంగాపెరిగాయి. 32.7శాతం వృద్ధిని నమోదుచేసింది. బ్యాంకు నికర వడ్డీ ఆదాయాలుకూడా గణనీయంగా 35శాతంపెరిగాయి. 3597 కోట్లకు చేరింది. గత ఏడాది నాలుగోత్రైమాసికంలో 2669 కోట్లనుంచి 35శాతం వృద్ధినమోదుచేసింది. అదనంగా బ్యాంకు కీలక నిర్వహణ లాభాలు చెప్పుకోదగిన స్థాయిలోపెరిగాయి. 1342 కోట్లు నమోదుచేసింది. దాదాపు 61శాతం వరకూ పెరిగినట్లు తేలింది. అలాగే నిరర్థక ఆస్తులుకూడా తగ్గాయని, 2.51శాతానికి చేరినట్లు తేలింది. అంతకుముందుత్రైమాసికంలో 2.96శాతం ఉన్న ఎన్‌పిఎలు ఇపుడు 2.51శాతానికి వచ్చాయి. అదే గత ఏడాది నాలుగోత్రైమాసికంలో 3.70శాతంవరకూ ఉన్నట్లు తేలింది. బ్యాంకు నికర నిరర్థక ఆస్తులు 0.86శాతంగా ఉనానయి. గతంలో 1.03శాతంగా ఉంటే ఇపుడు భారీ తగ్గుదల నమోదుచేయడంతో బ్యాంకు ఆర్థిక పరిపుష్టిపెరిగింది. బ్యాంకు కేటాయింపులు పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను 46శాతానికి చేరి 1665కోట్లుగా వెల్లడించింది. రుణవ్యయం కూడా 1.16శాతంగా ఉంది. ఆర్బీఐ మార్గదర్శకాలు 1.5శాతానికంటే తక్కువగా ఉంది.

## కళ తప్పిన విదేశీ కరెన్సీ ఖజానా



**న్యూఢిల్లీ, మే 1:** భారత విదేశీ కరెన్సీ నిల్వలు 2.17 బిలియన్ డాలర్లు క్షీణించి 584.25 బిలియన్ డాలర్లకు చేరాయి. గడతనెల 21వ తేదీతో ముగిసిన వారానికిగాను ఆర్బీఐ కరోఎన్సీ వివరాలను వెల్లడించింది. రెండువారాలపాటు పెరిగిన కరెన్సీ నిల్వలు తదనంతరం క్షీణించాయి. మొత్తంగాచూస్తే విదేశీ కరెన్సీ ఆస్తులు, బంగారం నిల్వలు వంటి వాటితోపోలిస్తే 1.657 బిలియన్ డాలర్లు ఈ వారంలో కొంతమేర పెరిగాయి. తొమ్మిదినెలల గరిష్టానికి గత వారంలో 586.412 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలరేతర కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటి వాటి మారకం విలువల తేడాలు కూడా విదేశీ కరెన్సీ ఆస్తులుగా పరిగణిస్తారు. విదేశీ కరెన్సీ ఆస్తులు 2.146 బిలియన్ డాలర్లు క్షీణించి 514.489 బిలియన్ డాలర్లకు చేరా యి. అదనంగా భారత పసిడినిల్వలు కూడా 24 మిలియన్ డాలర్ల విలువలు క్షీణించి మొత్తం 46.151 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్)లు 19 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద భారత రిజర్వు స్థాయి 14 మిలియన్ డాలర్లు క్షీణించి 5.176 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రపంచ స్థాయిలో ఎదురయిన ఆర్థిక పరిస్థితులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనిశ్చితి వంటివే విదేశీ కరెన్సీ క్షీణతకు కారణమని ఆర్బీఐ అభిప్రాయపడింది. దీనికి తోడు వినియోగ దారుని ధరలసూచీ రిటైల్ ద్రవ్యోల్బణంకూడా నాలుగో త్రైమాసికంలో 5.2 శాతంగా ఉంది. ఒకదశలో 7.8శాతానికి చేరిన ఈ ద్రవ్యోల్బణం ప్రస్తుతం 5.2శాతంగా ఉంది. అమెరికా డాలర్లకు విదేశీ మార్కెట్లలో పటిష్టమైన డిమాండ్ రావడం కూడా రూపాయి క్షీణతకు కారణం అవుతోంది. ప్రస్తుతం డాలరుతో రూపాయి చెలామణి 81.82 రూపాయలుగా ఉంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలోను, నగదు మార్కెట్లలోను నెలకొన్న అనిశ్చితి పరిస్థితులే రూపాయి క్షీణతకు కారణమని కరెన్సీ ట్రేడర్లు చెపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.